ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం 31 డిసెంబరు 2017 | పేజీలు 16



తవ్వకాలకు ముందు సిమెంట్ రోడ్డుపై కానరాని మార్కింగ్

పంచుతున్నాం
ఎదురు చెప్పేదెవరు!

రూ.కోట్లతో నగరంలో డ్రైనేజీ, రోడ్ల పనులు

ఉప గుత్తేదారుల ఇష్టారాజ్యం

ప్రజారోగ్యశాఖ పర్యవేక్షణ లోపం

నెల్లూరు(ఇరిగేషన్), న్యూస్‌టుడే

రూ.525కోట్లు. సుమారు 438 కిలోమీటర్లు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఓ ప్రైవేటు సంస్థ చేపట్టింది. ప్రస్తుతం పనులు అడ్డగోలుగా .2లో

మళ్లీ యుద్ధం!

మంత్రి కుటుంబానికి విదేశాల్లో ఆస్తులున్నాయి: కాకాణి

నకిలీ పత్రాలతో ప్రతిష్ట దెబ్బతీసే యత్నం: సోమిరెడ్డి

కోర్టులో రూ.5 కోట్లకు ఎమ్మెల్యేపై పరువునష్టం దావా

రాజకీయంగా సంచలనం





ఈనాడు, నెల్లూరు

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆయన భార్య జ్యోతమ్మ, కుమారుడు రాజగోపాల్‌రెడ్డి పేరిట మలేషియాలో 68 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కౌలాలంపూర్‌లో ఖాళీ స్థలం, నిలాయ్ ప్రాంతంలో రెండు భవనాలు, మలేషియాలోని సాబంగ్‌లో భవనం ఉంది. విదేశాల్లో సోమిరెడ్డికి సంబంధించిన ఆస్తుల చిట్టా ఇది. పెరియస్వామి రామన్‌సింగ్‌తో పలు మార్లు బినామీ ఆర్థిక లావాదేవీలు నిర్వహించినట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి.. ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు అంటూ పత్రాలను అందించారు. బ్యాంకాక్‌లో .2లో



జిల్లా తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు పోలంరెడ్డి, కురుగొండ్ల, ఎమ్మెల్సీ బీద, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి తదితరులు .. 16లో

క్రమశిక్షణ తప్పిన ప్రధానోపాధ్యాయుడు

13

టోల్ ప్లాజావద్ద భాజపా నాయకుల దూకుడు

16







పంచుతున్నాం.. ఎదురు చెప్పేదెవరు!

డ్రైనేజీ పనుల కోసం నగదు అందిరికీ ఇచ్చాం. పనులు మా ఇష్టం ప్రకారం చేస్తాం. దీనిపై ఎవరూ మాట్లాడరు. అందుకే నగదు ఎంత చెబితే అంత ఇస్తున్నాం. ఏ విధంగా తవ్వకాలు చేసినా రోడ్లు తిరిగి మేమే వేయాలి. అందుకే త్వరగా పూర్తి చేసేందుకు అందరికీ నగదు ఇస్తున్నాం.

- మాగుంట లేఅవుట్‌లో డ్రైనేజీ పనులు చేస్తున్న నిర్వాహకుడు బహిరంగంగా అన్న వ్యాఖ్యలు.

ఎక్కడైనా నిబంధనల మేరకు పనులు చేస్తున్నాం. ఉల్లంఘిస్తే తక్షణం చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం నగరంలో జరుగుతున్న మాగుంలేవుట్ సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- దేవిక, ప్రజారోగ్యశాఖ డీఈ

(మొదటిపేజీ తరువాయి) జరుగుతున్నాయి. రోడ్ల తవ్వకాల నుంచి మార్కింగ్ వరకు సాంకేతిక సిబ్బంది పర్యవేక్షణ లేకుండానే పనులను ప్రధాన సంస్థ నుంచి తీసుకున్న ఉప గుత్తేదారులు నిర్వహిస్తున్నారు. పేరుకు ప్రధాన సంస్థ ఇంజినీర్లు పర్యవేక్షణకు ఉంటున్నారు. పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన ప్రజా రోగ్యశాఖ ఇంజినీర్లు పనులను గుత్తేదారులకే పూర్తిగా వదిలి వేయడంతో ప్రస్తుతం అడ్డగోలుగా జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే నగరంలోని ప్రతి కాలనీ నుంచి అనేక ఫిర్యాదులు పర్యవేక్షణ అధికారులకు చేరాయి. నియంత్రణ లేకపోవడంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పనులు చేసిన కాలనీల్లో రాకపోకలు సాగించలేని పరిస్థితులు నెలకొన్నాయి. వారం రోజుల నుంచి మాగుంటలేవుట్‌లో రూ.రెండు కోట్లతో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులు స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మూడు నెలల క్రితం మూడు అడుగుల వెడల్పుతో ప్రధాన రహదారిపై తవ్వకాలు చేపట్టారు. వారం క్రితం పనులు మొదలు పెట్టారు. ఇందులో భాగంగా ఇటీవలి కాలంలో తాగునీటి పైపు, టెలిఫోను లైన్లు తెగిపోయాయి. డ్రైనేజీ పనులు చేసేటప్పుడు వచ్చే మట్టితో కాలువలు పూడిపోతున్నాయి. వారం రోజులుగా స్థానికులే ఈ కాలువలను శుభ్రం చేసుకుంటున్నారు. డ్రైనేజీ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ముందుగా సమీపంలోని తాగునీరు సరఫరా చేసే కార్పొరేషన్ ఇంజినీర్లకు, ఫిటర్‌లకు సమాచారం ఇవ్వాలి. ఇందుకు భిన్నంగా పనులు నిర్వహిస్తున్నారు. తవ్వకాల్లో తాగునీటి పైపులు తెగిపోతే బాగుచేయకుండా వదిలేసి పోతున్నారు. పర్యవేక్షణ లోపంతో రూ.కోట్ల విలువైన సిమెంట్ రోడ్లను మార్కింగ్ లేకుండా అడ్డదిడ్డంగా కటింగ్ చేస్తున్నారు.



మాగుంట లే అవుట్‌లో అడ్డదిడ్డంగా చేసిన సిమెంట్ రోడ్డు పనులు

మళ్లీ యుద్ధం!

(మొదటిపేజీ తరువాయి) సాగర్ పవర్ ప్రై లిమిటెడ్ కంపెనీని సోమిరెడ్డి నిర్వహిస్తున్నట్లు పత్రాలు చూపారు. మలేషియాకు పలుమార్లు రాకపోకగలు సాగించినట్లు పాస్ పోర్టు ఇమ్మిగ్రేషన్ స్టాంప్‌లు కూడా చూపించారు. మొత్తం విషయాలను 23 డిసెంబరు, 2016న ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోవర్ధన్‌రెడ్డి ధ్రువీకరణ పత్రాలను విలేకరులకు అందించారు. తర్వాత 26 డిసెంబరు, 29 డిసెంబరున కూడా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి ఆరోపణలు చేశారు. అప్పట్లో ఇది సంచలనమైంది.

● కాకాణి ఆరోపణలపై మంత్రి సోమిరెడ్డి కొంత ఘాటుగా స్పందించారు. విదేశాల్లో ఎక్కడా ఆస్తులు లేవని బహిరంగంగా ప్రకటించారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని.. లేకుంటే పోలీసు కేసు నమోదు చేస్తానని హెచ్చరించారు. నిర్దేశిత గడువులో నిరూపించకపోవటంతో నెల్లూరు గ్రామీణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మొత్తం వ్యవహారంపై పోలీసులు విచారించారు. సోమిరెడ్డి, కుటుంబ సభ్యుల పేరిట విడుదల చేసిన పత్రాలు బోగస్‌వని పోలీసుల దర్యాప్తులో తేల్చారు. దీనికి సంబంధించి కొందరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఇదే కేసులో కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కూడా నిందితునిగా చేర్చారు. ఆయన 36 రోజుల పాటు గ్రామీణ పోలీసు స్టేషన్‌కు వెళ్లి సీఐ సమక్షంలో విచారణకు హాజరుకావాల్సి వచ్చింది. కేసుకు సంబంధించి కొద్ది నెలల కిందట పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు.

మంత్రి సోమిరెడ్డి, ఎమ్మెల్యే గోవర్ధన్‌రెడ్డి మధ్య ఉన్న వివాదం కొత్త మలుపు తిరిగింది. ఇప్పటి వరకు విదేశాల్లో ఆస్తులు ఉన్నాయని గోవర్ధన్‌రెడ్డి.. నిరూపించాలని మంత్రి సోమిరెడ్డి ఇద్దరూ పరస్పరం ఆరోపణలు చేసుకోవటం.. కేసులు నమోదు చేసుకోవటంతో సుమారు ఏడాది గడచిపోయింది. ఇటీవల ఎక్కడా విదేశాల్లోని ఆస్తుల వ్యవహారం గురించి వినిపించటం లేదు. ఒక్కసారిగా శనివారం సాయంత్రం మంత్రి సోమిరెడ్డి, వైకాపా ఎమ్మెల్యే కాకాణి మధ్య వ్యవహారం కీలక మలుపు తిరిగింది. తనపై నిరాధార ఆరోపణలు చేసి.. ఫోర్జరీ పత్రాలతో తన , కుటుంబ సభ్యుల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేసిన కాకాణిపై పరువు నష్టం కేసును సోమిరెడ్డి దాఖలు చేశారు. తన ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో తప్పుడు ఆరోపణలు చేసిన ఆయన రూ.5 కోట్ల మొత్తం చెల్లించాలని జిల్లా కోర్టుకు దాఖలు చేసిన పిటిషన్‌లో కోరారు. దీంతో ఇప్పటికే ఫోర్జరీ పత్రాల వ్యవహారంలో విచారణ ఎదుర్కొంటున్న కాకాణికి మరో తలనొప్పి మొదలైంది.

పిటిషన్‌లో ప్రస్తావించిన అంశం ఇదీ

నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి మేనల్లుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన సోమిరెడ్డి తెదేపాలో కీలక నేతగా ఎదిగారు. పెద్ద చెరుకూరు పీఏసీఎస్ ఛైర్మన్‌గా.. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షునిగా పనిచేశారు. 1991లో తేదేపా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. నెల్లూరు కేంద్రంగా మొదలైన సారా వ్యతిరేక ఉద్యమంలో పాదయాత్ర చేసి కీలకంగా వ్యవహరించారు. 1994, 1999లో సర్వేపల్లి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1996 నుంచి 1999 వరకు రాష్ట్ర మంత్రిగా, 2001-2004 వరకు రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా పనిచేశారు. 2016లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికై.. ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఇంతటి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఉన్న తనపై తప్పుడు ఆరోపణల కారణంగా ప్రతిష్ట దెబ్బతిందని సోమిరెడ్డి కోర్టుకు దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రస్తావించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కాకాణి నుంచి రూ.5 కోట్ల మొత్తం పరిహారాన్ని ఇప్పించాలని పిటిషన్‌లో కోరారు.

ఒకవైపు కేసు విచారణ..

మొత్తం వ్యవహారంలో నెల్లూరు గ్రామీణ పోలీసు స్టేషన్‌లో సోమిరెడ్డి నమోదు చేసిన కేసు విచారణ జరుగుతుంది. దీనికి సంబంధించి కొద్ది నెలల కిందట పోలీసులు ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. ఇలా మొత్తం వ్యహారం కాకాణి మెడకు చుట్టుకుంది. ఇదే కేసుకు సంబంధించి ఫోర్జరీ పత్రాలను సృష్టించిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. సోమిరెడ్డి విదేశాలకు వెళ్లినట్టు కాకాణి ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలు నకిలీవని ఫోరెన్సిక్ లేబొరేటరి నిపుణులు తేల్చారు. గతంలో నమోదు చేసిన కేసు విచారణ జరుగుతున్న సమయంలో.. కొత్తగా పరువు నష్టం దావాను సోమిరెడ్డి దాఖలు చేయటం గమనార్హం.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర: రూ. 2820
సవర ధర: రూ. 22,560
వెండి కిలో: రూ. 42,000
వెండి గ్రాము: రూ. 42.00

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు

సన్నవి	రూ॥	600
పెద్దవి	రూ॥	1,200

పొదలకూరు

సన్నవి	రూ॥	400
పెద్దవి	రూ॥	700

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	89
రిటైల్	104
లేయర్	54
బ్రాయిలర్స్	146
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	172
లేయర్ మాంసం	92

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్	98
లేయర్	56
బ్రాయిలర్స్	160
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	188
లేయర్ మాంసం	95

APPOITMENTS

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అవివాహితులైన అన్నికులాల యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీనిద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తిగల యువతీ, యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ దిగువ చిరునామాను సంప్రదించవచ్చు.

చిరునామా: నెల్లూరు: పీఎస్ఆర్ ఎన్‌క్లేవ్, 2వ ఫ్లోర్, మాగుంట సుబ్బరామిరెడ్డి ఇంటి దగ్గర, అండర్‌బ్రిడ్జికి ముందు, మాగుంట లేవుట్, నెల్లూరు. ఫోన్‌నెం: 9704671294. వరుడు, వధువులకు సంబంధించిన కార్డుసైజు ఫొటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరేవారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

నోట్ : ఆధార్‌కార్డు గానీ, పాస్‌పోర్టు, ఓటరు కార్డు లేక డ్రైవింగ్ లైసెన్స్ ఏదైనా తీసుకొని రావాలి.



విజయం దోబూచులాట!

రసవత్తరంగా స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017 పోటీలు

న్యూస్‌టుడే, నెల్లూరు (క్రీడా విభాగం)



చంద్రారెడ్డి డిగ్రీ కళాశాల, ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్

గెలుస్తుందన్న జట్టు అనూహ్యంగా ఓడిపోతుంది.. ఓడిపోతుందనుకున్న జట్టు విజయం సాధిస్తోంది.. చివరి వరకు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించడం లేదు.. కేవలం ఒక ఓవరు.. ఒక పరుగు.. విజయాలను తారుమారు చేస్తున్నాయి. ఇలా ప్రతి క్షణం ఉత్కంఠగా సాగుతున్నాయి స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017 పోటీలు. జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన జట్లు పోటాపోటీగా తలపడుతున్నాయి. నారాయణ విద్యా సంస్థల సహకారంతో స్థానిక ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ పోటీల్లో ప్రతి మ్యాచ్ రసవత్తరంగా సాగుతోంది. శనివారం సీనియర్స్ విభాగంలో మూడు మ్యాచులు జరిగాయి. జట్టులోని క్రీడాకారులు జోష్‌తో ఆడుతున్నారు. అలసటను పట్టించుకోకుండా తమ జట్టు విజయంపైనే దృష్టి పెట్టారు. బంతి బంతికి ఉత్కంఠ. వన్డే మ్యాచులను తలపించాయి. అంపైర్లుగా చిట్టిబాబు, అబూబకర్‌లు వ్యవహరించారు.

క్వార్టర్ ఫైనల్స్‌లోకి సీనియర్ జట్లు

'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017 పోటీల్లో ఆరు సీనియర్ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి. అందులో కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల, జంగాల కండ్రిగలోని చవాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్, విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల, గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని వివేకానంద డిగ్రీ కళాశాల, సూళ్లూరుపేటలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల జట్లు ఉన్నాయి.

వివేకానంద డిగ్రీ కళాశాల విజయం

తొలిమ్యాచ్ స్టోన్‌హౌస్‌పేటలోని వివేకానంద డిగ్రీ కళాశాల, విద్యానగర్ ఎన్‌బీకేఆర్ డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న ఎన్‌బీకేఆర్ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో కేవలం 3 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేయగలిగింది. తరువాత బ్యాటింగ్‌కు దిగిన వివేకానంద డిగ్రీ కళాశాల జట్టు 9.2 ఓవర్లలో నిర్దేశిత లక్ష్యాన్ని ఛేదించింది. వినయ్ 32, కార్తీక్ 24 పరుగులు చేశారు. దీంతో వివేకంద డిగ్రీ కళాశాల జట్టు ఎన్‌బీకేఆర్ జట్టుపై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.



ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల విజయ కేతనం

సూళ్లూరుపేటలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరు చంద్రారెడ్డి డిగ్రీ కళాశాల జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలుచుకున్న ప్రియదర్శిని కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 71 పరుగులు చేయగలిగింది. వెంకట్‌రెడ్డి 33, మస్తాన్ 13 పరుగులు చేశారు. తరువాత మైదానంలోకి దిగిన చంద్రారెడ్డి డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేయగలిగింది. కేవలం ఒక్క పరుగుతో ఓటమి పాలైంది. దీంతో ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల జట్టు ఒక వికెటు తేడాతో విజయం సాధించింది. ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన క్రీడాకారుడు వెంకట్ రెడ్డి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. బ్యాటింగ్‌లో 33 పరుగులు చేసి అజేయంగా నిలవగా, బౌలింగ్‌లో 4 వికెట్లు తీసి మ్యాచ్ గెలుపునకు కారణమయ్యాడు.



అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వెంకట్ రెడ్డి



(తేది : 31-12-2017 ఆదివారం) నేటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం

1. ఆదిశంకర పాలిటెక్నిక్ కాలేజ్, గూడూరు Vs వివేకానంద జూనియర్ కాలేజ్, స్టోన్‌హౌస్‌పేట — ఉ॥ 8.00
2. జవహర్‌భారతి జూనియర్ కాలేజ్, కావలి Vs శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కాలేజ్, నార్తురాజుపాళెం — ఉ॥ 10.00
3. గీతాంజలి పాలిటెక్నిక్ కాలేజ్, గంగవరం Vs గోకులకృష్ణ పాలిటెక్నిక్ కాలేజ్, సూళ్లూరుపేట — మ॥ 12.00

(తేది : 01-01-2018 సోమవారం) రేపటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం

1. ప్రభుత్వ జూనియర్ కాలేజ్, మనుబోలు Vs శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ కాలేజ్, నార్తురాజుపాళెం జవహర్‌భారతి జూనియర్ కాలేజ్, కావలి (జట్ల మధ్య విజేత) — ఉ॥ 8.00
2. ఎస్‌కేఆర్ జూనియర్ కాలేజ్, ఇందుకూరుపేట Vs ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కొండాపురం — ఉ॥ 10.00
3. కేవీసీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నెల్లూరు Vs గీతాంజలి పాలిటెక్నిక్ కాలేజ్, గంగవరం గోకులకృష్ణ పాలిటెక్నిక్ కాలేజ్, సూళ్లూరుపేట (జట్ల మధ్య విజేత) — మ॥ 12.00

సీనియర్స్ విభాగం

1. రావూస్ డిగ్రీ కాలేజ్, నెల్లూరు Vs క్యూబా ఇంజినీరింగ్ కాలేజ్, వెంకటాచలం — ఉ॥ 8.00
2. బాలాజీ ఇంజినీరింగ్ కాలేజ్, రామన్నపాళెం Vs గోకులకృష్ణ ఫార్మసీ కాలేజ్, సూళ్లూరుపేట — ఉ॥ 10.00
3. ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, విద్యానగర్ Vs ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజ్, సూళ్లూరుపేట — మ॥ 12.00



గోకులకృష్ణ ఫార్మసీ కళాశాల గెలుపు

బుచ్చిరెడ్డిపాళెంలోని సెయింట్ మేరీస్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఫార్మసీ కళాశాల జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలుచుకున్న గోకులకృష్ణ ఫార్మసీ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 79 పరుగులు చేయగలిగింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సెయింట్ మేరీస్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసింది. దీంతో గోకులకృష్ణ ఫార్మసీ కళాశాల జట్టు 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.

కొత్తగా బ్యాంకు శాఖల ఏర్పాటుకు కృషి : అరిగెల



సంచికను విడుదల చేస్తున్న అర్బన్ బ్యాంకు అధ్యక్షులు నాగేంద్రసాయి, తదితరులు

వ్యవసాయం, న్యూస్‌టుడే: నగరంలోని కో-ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకులు అభివృద్ధి బాటలో దూసుకుపోతున్నాయని ఆ బ్యాంకు అధ్యక్షులు అరిగెల నాగేంద్రసాయి పేర్కొన్నారు. నెల్లూరు నగరం పొగతోటలోని ఆబ్యాంకు కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆబ్యాంకు ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రూపొందించిన శతవసంతాల సంచికను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో బ్యాంకు ఎన్‌పీఏను 10 శాతానికి తగ్గించి రిజర్వుబ్యాంకు అనుమతితో నగరంలో మరో రెండు కొత్తశాఖలు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. అందుకు బ్యాంకు అధికారులు, సిబ్బంది, బ్యాంకు డైరెక్టర్లు పాటుపడుతున్నారని పేర్కొన్నారు. బ్యాంకు ఎల్లవేళలా ఖాతాదారులకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలందిస్తూ వారి పురోభివృద్ధికి తోడ్పాటునందిస్తోందన్నారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లు రూ.4 కోట్లు, వ్యాపార లావాదేవీలు రూ.7 కోట్ల మేర సాగుతున్నాయన్నారు. 2018లో బ్యాంకు మరింత పురోభివృద్ధిసాధించేలా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఆబ్యాంకు ఉపాధ్యక్షులు షేక్ మునీర్, బ్యాంకు డైరెక్టర్లు వినోదిని, ప్రభాకర్‌రెడ్డి, ఆబ్యాంకు కార్యదర్శి ఎం.అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న జేడీ చంద్రనాయక్

వ్యవసాయం, న్యూస్‌టుడే: నెల్లూరు నగరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ సర్వోదయకళాశాల ఆవరణలో శనివారం రాష్ట్ర రాజధాని అమరావతికి వెళ్తున్న రైతుల బస్సులను జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు బి.చంద్రనాయక్ జెండాఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో ఆదివారం నుంచి 2018 జనవరి 8వరకు సుభాష్‌పాలేకర్ ఆధ్వర్యంలో జరిగే పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతుల్లో ఈ రైతులు పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 10 బస్సుల్లో 600 మంది రైతులు ఈశిక్షణ తరగతులకు బయలుదేరి వెళ్లారని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రవిచంద్రప్రసాద్, ఏవో సోమసుందరం తదితరులు పాల్గొన్నారు.

కావలి

జనవరి 2 నుంచి జన్మభూమి- మాఊరు కార్యక్రమం

కావలి గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జనవరి రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ కుటుంబ వికాసం, సమాజ వికాసం, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, గ్రామ అవసరాలపై ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చిచ్చరపిడుగులు



విద్యార్థులు సాధించిన బహుమతులు

వారు ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు.. చిన్ననాడే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలని నిర్ణయించుకున్నారు. దీంతో తమకు ఇష్టమైన అంశాల్లో శిక్షణ తీసుకున్నారు. అనతికాలంలోనే నైపుణ్యం సంపాదించారు. పోటీలకు వెళ్లి పతకాలు కొల్లగొడుతున్నారు. తల్లిదండ్రులు, పాఠశాలకు గుర్తింపు తెస్తున్నారు. వీరంతా జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవాలని తపనపడుతున్నారు. ఇదీ పట్టణానికి చెందిన పలు విద్యార్థుల ప్రతిభ.


- **నృత్యం, చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో రాణింపు**
- **ప్రశంసలు అందుకుంటున్న పాతూరు పుర ఉన్నత పాఠశాల విద్యార్థులు**

కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే

చిన్నారులు చదువుల్లోనే కాదు ఆటపాటలు, ప్రతిభాపాటవాల్లోనూ చిచ్చరపిడుగులమని నిరూపిస్తున్నారు. ఆ బాల బాలికల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రోత్సాహాన్ని అందించడంతో అభిరుచి ఉన్న రంగంలో రాణిస్తున్నారు. ఒకరు వ్యాసరచనలో ప్రతిభ చూపుతుంటే మరొకరు వక్తృత్వంలో ఇంకొకరు చిత్రలేఖనంలో.. మరొకరు నృత్యంలో ప్రతిభ చూపిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. వారు ఎంచుకున్న విభాగంలో పోటీల్లో పాల్గొని బహుమతులు సాధిస్తున్నారు. పట్టణంలోని పాతవూరు పుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటుతున్నారు.

వీరు చదువు, ఆటపాటల్లో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా నిలుస్తున్నారు. పట్టణ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి బహుమతులు గెలుచుకున్నారు. గతంలో పుర పాఠశాలల విద్యార్థులంటే చిన్నచూపు చూసేవారు. కానీ నేడు చదువు, ప్రతిభ, క్రీడలు, ఎన్‌సీసీ తదితర రంగాల్లో ముందంజలో ఉంటూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఇక్కడి విద్యార్థులను విభిన్న అంశాల్లోనూ ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారు. అందుకే ఈ పాఠశాలలో పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 500 మందికిపైగా విద్యార్థులున్నారు. వీరిలో ఎ.శ్రావ్య, అభినయకీర్తి, పి.వి.ప్రదీప్, ఆర్.శ్రీజ, షేక్ మొహసీన వివిధ విభాగాల్లో రాణిస్తున్నారు. బహుమతులు సాధిస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొస్తున్నారు.

నృత్యబాల శ్రావ్య



పాతవూరు పుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న అన్నంగి శ్రావ్య నృత్యంలో చిన్ననాటి నుంచే శిక్షణ తీసుకుంది. అనతికాలంలోనే ఇందులో ప్రావీణ్యం సంపాదించింది. రాణిస్తూ పోటీలకు వెళ్లి బహుమతులు సాధిస్తోంది. నవంబరులో నిర్వహించిన పట్టణ స్థాయి నృత్య పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. పట్టణంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించి ఔరా అనిపిస్తోంది. నృత్యంలో బాగా మెలకులు నేర్చుకుని నృత్య టీచరుగా కావాలని ఉందని శ్రావ్య తన లక్ష్యాన్ని తెలుపుతోంది.

అభినయకీర్తి బొమ్మను గీస్తే



పదో తరగతి చదువుతున్న టి.అభినయకీర్తి చిత్రలేఖనంలో రాణిస్తోంది. ఇటీవల పట్టణ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని మొక్కల రక్షణతోనే మానవాళి అభివృద్ధి అని తెలియజేసే అశంపై నిర్వహించిన పోటీలో ప్రథమస్థానం సాధించి బహుమతిని కైవసం చేసుకుంది. ఎప్పటికైనా ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించి విద్యను అభ్యసించాలని, చిత్రలేఖనంలోనూ బాగా పట్టుసాధించి ఎన్నో మంచి బొమ్మలు గీస్తానని తెలియజేస్తోంది.

ఐఏఎస్‌ను అవుతా



తొమ్మిదో తరగతి చదువుతున్న శ్రీజ వ్యాసరచనలో రాణిస్తోంది. బహుమతులను కైవసం చేసుకుంటోంది. ఏఅంశం ఇచ్చినా అవలీలగా రాస్తోంది. ఇటీవల నెల్లూరు జిల్లా గురించి జరిగిన వ్యాసరచన పోటీల్లో పాల్గొని ద్వితీయ బహుమతి సొంతం చేసుకుంది. ఎప్పటికైనా ఐఏఎస్ కావాలని లక్ష్యంగా పెట్టుకున్నానని ఈ బాలిక తెలుపుతోంది.

మాటల్లో దిట్ట షేక్ మోహసీన



తొమ్మిదో తరగతి చదువుతున్న షేక్ మోహసీన వక్తృత్వంలో రాణిస్తోంది. జాతీయ నాయకులైనా, ఏదైనా అంశంపైనా మాట్లాడమంటే అలవోకగా ఉపన్యసిస్తోంది. బెరుకు, భయం లేకుండా మాట్లాడేయడంలో దిట్టగా మారింది. పట్టణంలో జరిగిన వక్తృత్వ పోటీల్లోనూ సత్తా చాటుతూ బహుమతులు సాధిస్తోంది. ఇటీవల గుంటూరులో జరిగిన పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బహుమతి సాధించింది. ఎప్పటికైనా ఉపాధ్యాయినిని కావాలనేది తన లక్ష్యమని ఈ బాలిక చెబుతోంది.

విద్యార్థుల అభిరుచిని గమనించి ప్రోత్సహిస్తున్నాం

– పద్మతులసి, ప్రధానోపాధ్యాయిని



విద్యార్థులకు కేవలం చదువులే కాకుండా ఇతర అంశాల్లోనూ ప్రోత్సహిస్తున్నాం. ప్రతిఒక్కరికీ ఒక అభిరుచి ఉంటుంది. మా పాఠశాలలో చాలా మంది విద్యార్థులతో మాట్లాడగా తమ అభిరుచులు తెలియజేశారు. ఆ దిశగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం. ఎక్కడ పోటీలు జరిగినా హాజరయ్యేలా చూస్తున్నాం. ఇందుకు సంబంధించిన తర్ఫీదును ప్రత్యేకంగా ఇస్తున్నాం. పురపాలక సంఘం కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు మాకెంతో తోడ్పాటు అందిస్తున్నారు.

చిన్నారి ప్రదీప్.. చిత్రలేఖనంలో అదరహో!



ఏడో తరగతి చదువుతున్న పి.వి.ప్రదీప్ చిత్రలేఖనంలో ఔరా అనిపిస్తున్నాడు. ఈ చిన్నారి బాలుడు గీసిన చిత్రాలు ఎందరినో మెప్పిస్తున్నాయి. పట్టణ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని స్వచ్ఛ విద్యాలయం, పరిసరాలు పరిశుభ్రం అనే చిత్రాల వేసి మొదటి బహుమతి అందుకున్నాడు. గుంటూరులో నిర్వహించిన పోటీల్లో పాల్గొని బహుమతిని కైవసం చేసుకున్నాడు. ఎప్పటికైనా చిత్రలేఖనంలో అంతర్జాతీయ స్థాయిలో పేరు సంపాదించాలని ప్రదీప్ లక్ష్యంగా పెట్టుకున్నాడు.

పేద కుటుంబాల అభివృద్ధికి ప్రాధాన్యం

కడనూతల(బిట్రగుంట), న్యూస్‌టుడే: పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడ్జెట్‌లో అగ్రస్థానం కల్పించారని రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. శనివారం కడనూతల చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, పశు ఉద్యాన వనాల రంగాలతో పాటు మత్స్య పరిశ్రమని ప్రాథమిక రంగాల్లో చేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనన్నారు. రాష్ట్రం విడిపోక ముందు రూ.30 కోట్ల బడ్జెట్ ఉండేదని నేడు రూ.280 కోట్లకు పెంచారని పేర్కొన్నారు. దేశంలో ఆరు లక్షల మెట్రిక్ టన్నుల మత్స్య సంపద విదేశాలకు వెళుతుంటే అందులో 13 జిల్లాల నుంచి 70 శాతం ఉందని చెప్పారు. చేపలు పట్టి విక్రయించే పేద కుటుంబాల అభ్యున్నతికి అనేక ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కావలి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, కావలి ఎఫ్‌డీవో ప్రసాద్, తహశీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషయ్య, కావలి మున్సిపల్ ఛైర్మన్ అలేఖ్య, జిల్లా, మండల తెదేపా నేతలు ఎం.నాగేశ్వరరావు, పి.రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిని గ్రహించకపోవడం దారుణం



కడనూతల చెరువులో చేప పిల్లలను వదులుతున్న బీద మస్తాన్‌రావు

ప్రతిపక్ష పాత్ర పోషించేవారు ప్రగతిని స్వాగతించాలే కాని నష్టం జరిగేలా వ్యవహరించకూడదని బీద మస్తాన్‌రావు ఆక్షేపించారు. శనివారం కడనూతల చెరువులో చేప పిల్లలు వదిలాక ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రొటోకాల్‌లో మస్తాన్‌రావుకు ప్రాధాన్యం ఇస్తున్నారని అధికారులపై ప్రతిపక్ష పార్టీ నాయకులు ధ్వజమెత్తడం సరైంది కాదన్నారు. తనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రొటోకాల్ కల్పిస్తూ జీవో కూడా ఇచ్చిందని, ఈ విషయం ఎమ్మెల్యేకి తెలియంది కాదన్నారు. ప్రతి విషయానికి అధికారులపై ధ్వజమెత్తితే పనులు ఎలా సాగుతాయో గుర్తించాలన్నారు. సాగునీరు దగ్గర నుంచి ప్రభుత్వ పథకాలు పొందే వారిలో ఒక్క తెలుగుదేశం పార్టీ వారేనా? మిగతా పార్టీల వారు ఉన్నారో లేరో చెప్పాలన్నారు. డీఎం కాలువ ఆధునికీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జైకా నిధులు రూ.33 కోట్లు చాలవని మరో రూ.22 కోట్లు నిధులు ఇచ్చేందుకు అంగీకరించారన్నారు. కావలి కాలువ నుంచి చెరువులకు కూడా సాగునీరివ్వడం అసాధ్యమని స్పష్టమయ్యాక అత్యవసరంగా డీఎం కాలువ పనులు చేపట్టామన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టేందుకు నామినేషన్ పద్ధతిని పాటిస్తే తప్పేమిటన్నారు. రైతులకు మేలు చేస్తుంటే అడ్డు పడేలా వ్యవహరించడం మంచిది కాదని సూచించారు. 30కెవిఎల్3: విద్యార్థులకు ఎల్ఎల్ఆర్‌లు అందచేస్తున్న ఆర్టీవో మురళీమోహన్

డ్రైవింగ్ లైసెన్సులు తప్పనిసరి


కావలి పట్టణం, న్యూస్‌టుడే: వాహనాలను నడిపే వారంతా లైసెన్సులు తప్పక తీసుకోవాలని కావలి మోటారు వాహనాల తనిఖీ అధికారి మురళీమోహన్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. నియమనిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమానికి 85 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 50 మందికి ఎల్ఎల్ఆర్‌లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీదేవి, ప్రిన్సిపల్ ఉమ, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

మన్నంగిదిన్నె(కావలి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని మన్నంగిదిన్నె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆంగ్ల సంవత్సరాది వేడుకలను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందస్తుగా విద్యార్థులకు ఆంగ్ల సంవత్సరాది వేడుకలు విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో స్నేహ భావం పెంపొందించాలని, అందరితో సంతోషంగా ఉండి చదువులో చక్కగా రాణించాలని కోరారు. విద్యార్థుల్లో మంచి భావాలను కలిగించేందుకు ఈ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కావలి

వెంకటేశ్వర : హలో

లత : ఎంసీఏ

స్రవంతి : 2కంట్రీస్

వర్షంతో పనులకు ఆటంకం

అల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని శనివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో ఉప్పు కొటారు భూముల్లో పనులకు ఆటంకం కలిగింది. కొటారు ప్రాంతంలో ఉప్పు తయారీకి రైతులు పనులు ఇటీవల ప్రారంభించారు. మండలంలో కొటారు ప్రాంతంలో మాత్రమే వర్షం కురవడం విశేషం. మండల కేంద్రం అల్లూరులో స్వల్పంగా కురిసింది. నార్తుమోపూరు గ్రామంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఇస్కపల్లి ప్రాంతంలోని కొటారులో ఓ మోస్తరుగా పడింది. అకాల వర్షం కావడంతో రైతులకు ఉపయోగం లేకపోగా ఉప్పు కొటారు రైతులకు కొంత మేరకు నష్టం కలిగింది. అల్లూరు డెల్టాలో ఈ ఏడాది వర్షం చాలా తక్కువగా కురిసింది.

కావలి

నూతన సంవత్సర వేడుకలకు భారీ బందోబస్తు

బిట్రగుంట, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బోగోలు, విశ్వనాథరావుపేటలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు బిట్రగుంట ఎస్సై నాగభూషణం తెలిపారు. సంబరాల పేరుతో ఇతరులకు అసౌకర్యం కలిగిస్తే తమకు సమాచారం ఇస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పటిష్టంగా అమలుచేస్తామన్నారు. క్రీడామైదానాల్లో మద్యం సేవించే కార్యక్రమాలు ఉంటే స్వస్తి పలకాలని లేని పక్షంలో కఠినంగా వ్యవహరిస్తామని కూడా వెల్లడించారు.

నేడు ముగ్గుల పోటీలు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని తితిదే కల్యాణమండపంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కావలి చిన్మయా మిషన్ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు, కావలి చిన్మయా మిషన్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. పాల్గొనాలనుకునే వారు ఉదయం తొమ్మిది గంటలకు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. 10.30 గంటల నుంచి పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే వారికి ముగ్గు పిండి, రంగులను ఉచితంగా అందిస్తామన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే

వాట్సప్ నెంబర్లు

బోగోలు	: 9494295858
కావలి(పురపాలకం)	: 8500756423
కావలి(గ్రామీణం)	: 8008574974
దగదర్తి	: 9866132252
అల్లూరు	: 8008051666




సమస్య: మండలంలోని మనుబోలుపాడులో రహదారుల పక్కనే పేడ దిబ్బలు వేయడంతో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారవుతోంది. గతంలో కూడా పారిశుద్ధ్య పరిస్థితులు సరిగా లేక వ్యాధులు విస్తరించాయి. ఈ కారణంగా దోమలు ఎక్కువై ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగుపరచాలి.
– అశోక్, మనుబోలుపాడు

సమాధానం: గ్రామంలో పారిశుద్ధ్యం చక్కదిద్దేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం.
–పరంధామయ్య, ఎంపీడీఓ

సమస్య: మండలంలోని లింగాలపాడులో ట్రాన్స్‌ఫార్మర్లకు పిచ్చిమొక్కలు అల్లుకున్నాయి. ఈ విషయమై డిస్కం సిబ్బందికి తెలిపినా ఎలాంటి స్పందన లేదు. ఈ కారణంగా విద్యుత్తు తీగలు మండి ప్రమాదాలు జరుగుతున్నాయి.
–సుబ్బయ్య, లింగాలపాడు

సమాధానం: ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.
– కార్యాలయం సిబ్బంది





సమస్య: మండల కేంద్రమైన దగదర్తిలోని కాలనీ సమీపంలో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగాయి. పాములు తిరుగుతున్నాయి. రాత్రిళ్లు బయటకు రావాలంటేనే భయంగా ఉంది.
– మహేష్, దగదర్తి

సమాధానం: పిచ్చి మొక్కలను తొలగించి ఇబ్బందులు లేకుండా చేస్తాం.
– రవీంద్ర, పంచాయతీ సెక్రటరీ

సమస్య: మండలంలోని దుండిగంలో పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో సిబ్బంది విధులు నిర్వహించేందుకు భయపడుతున్నారు. పంచాయతీకి కొత్త భవనాన్ని మంజూరు చేయించి ఇబ్బందులు తొలగించాలి. –మధు, దుండిగం.

సమాధానం: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి భవనాన్ని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటాం.–పరంధామయ్య, ఎంపీడీఓ



దగదర్తి, న్యూస్‌టుడే

డీబీఎస్ కళాశాల డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న డీజీపీ సాంబశివరావు తదితరులు

కావలి, న్యూస్‌టుడే: పట్టణానికి వచ్చిన డీజీపీ ఎన్. సాంబశివరావు డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాల 2018 డైరీని ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీజీపీ ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, ఎస్పీ రామకృష్ణ, రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు, కళాశాల ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు, దామిశెట్టి సుధీర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

దగదర్తి,న్యూస్‌టుడే: విద్యార్థులు ఆటలతోపాటు చదువుల్లోనూ రాణించాలని కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రమణ్యం అన్నారు. దగదర్తి ఉన్నత పాఠశాలలో జరిగిన గ్రిగ్ పోటీల్లో విజేతలకు శనివారం బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు డైరక్టర్ రవీంద్రనాయుడు, విద్యాకమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా పోటీలు : దగదర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న 96వ గ్రిగ్ మెమోరియల్ పోటీలు శనివారం రాత్రికి అసంపూర్తిగా ముగిశాయి. ముందు అనుకొన్న ప్రకారం గెలుపొందిన జట్లకు బహుమతి ప్రదానం చేశారు. నిలిచిన పోటీలను తదుపరి నిర్వహిస్తామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

విజేతలు : బాల్ బాడ్మింటన్ పోటీల్లో సీనియర్ బాలుర విభాగంలో విన్నర్స్‌గా ఆర్‌సీ పాళెం, రన్నర్స్‌గా పాతబిట్రగుంట, ఫుట్‌బాల్‌లో విన్నర్స్‌గా బోగోలు బిట్రగుంట, రన్నర్స్‌గా దగదర్తి, హాకీలో విన్నర్స్‌గా పాత బిట్రగుంట, రన్నర్స్‌గా బోగోలు బిట్రగుంట, బాస్కెట్‌బాల్‌లో విన్నర్స్‌గా వీబీహెచ్ఎస్ కావలి, రన్నర్స్‌గా కొత్తపల్లి, హ్యాండ్‌బాల్‌లో విన్నర్స్‌గా వీబీహెచ్ఎస్ కావలి, రన్నర్స్‌గా బోగోలు బిట్రగుంట, వాలీబాల్‌లో విన్నర్స్‌గా ఇస్కపల్లి, రన్నర్స్‌గా కావలి, త్రోబాల్‌లో విన్నర్స్‌గా కొత్తపల్లి , రన్నర్స్‌గా ముసునూరు, ఖోఖో బాలుర విభాగంలో కొత్తపల్లి విన్నర్స్‌గా, కట్టుబడిపాళెం రన్నర్స్‌గా, టెన్నీకాయిట్‌లో కొత్తపల్లి విన్నర్స్‌గా , ఆర్‌సీ పాళెం రన్నర్స్‌గా నిలిచాయి. జూనియర్ బాలికల విభాగంలో ఖోఖోలో విన్నర్స్‌గా ఇస్కపల్లి, రన్నర్స్‌గా కావలి జట్లు విజయం సాధించాయి. టెన్నికాయిట్‌లో విన్నర్స్‌గా తుమ్మలపెంట , రన్నర్స్‌గా బోగోలు బిట్రగుంట, కబడ్డీలో వీజీబీఎస్ కావలి, ఆర్‌కేజేసీ అల్లూరు జట్లు వరుస స్థానాల్లో నిలిచాయి.

ఐక్యత పరుగులో పాల్గొనాలి



ప్రసంగిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

బిట్రగుంట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన బోగోలులో జనవరి ఒకటో తేదీన జరిగే ఐక్యత పరుగులో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం బోగోలులోని పంచాయతీ కార్యాలయంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సమావేశమై ఐక్యత పరుగు కార్యక్రమంపై కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్, జయరాజ్, నూరుద్దీన్, మెతుకు రాజేశ్వరి, డాక్టర్ ఆనందసాగర్ మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీ ఉదయం ఎనిమిది గంటలకు అంబేడ్కర్ విగ్రహం నుంచి కప్పరాళ్లతిప్ప వరకు పరుగు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు, విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నీరందక ఎండిపోతున్న వరి

సాగునీరు ఇచ్చి ఆదుకోవాలంటున్న రైతులు



వరి వెన్ను దశలో బీటలు వారిన పొలం

కావలి గ్రామీణం. న్యూస్‌టుడే : సాగు చేసిన పైరు ఎప్పుడు పచ్చగా కళకళలాడుతూ ఉండాలని రైతులు కోరుకుంటారు. అందుకు అనుగుణంగా అప్పోసొప్పో చేసి సాగుచేస్తారు. జిల్లాలో ఈ ఏడాది తీవ్ర వర్షాభావం నెలకొంది. చెరువుల్లో సరిపడా నీరు లేదు. సాగు చేయాలా వద్దా అన్న సందిగ్ధంలో ఉన్న రైతులకు పాలకులు సోమశిల పాపిరెడ్డి కావలి కాలువ పరిధిలోని పొలాలకు సాగునీరు సరఫరా చేసి పంటలు పండిస్తామని భరోసా ఇచ్చారు. దీంతో అన్నదాతలు అష్టకష్టాలు పడి కాలువ కింద పంటలు సాగు చేశారు. అలా సాగు చేసి వరి నీరు అందక ఎండిపోతోంది. కావలి సోమశిల ప్రధాన కాలువ నుంచి జలదంకి మండలంలోని అప్పారావుతోట గిరిజన కాలనీ సమీపం నుంచి 13.5 కిలో మీటర్ల మేర గౌరవరం మేజర్ కాలువ ద్వారా సోమశిల నీరు నేరుగా పంట కాలువల ద్వారా ఏడు వేల ఎకరాలకుపైగా సరఫరా అవుతోంది. మేజర్ కాలువ ద్వారా జలదంకి మండలంలోని టెంకవారిపాలెం చెరువు, జలదంకి, గముళ్లపాలెం గ్రామాల ఆయకట్టుకు కావలి మండలంలోని బుడమగుంట, చౌదరిపాలెం, గౌరవరం గ్రామాల ఆయకట్టుకు నీరు వస్తోంది. అయితే ఈ కాలువకు అరకొరగా వస్తున్న నీరు ఎగువ ప్రాంతాల రైతులకే సరిపోతుండడంతో చివరి ఆయకట్టుకు అందడం లేదు. పొట్ట దశలో ఎండిపోతుందని బుడమగుంట, చౌదరిపాలెం గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

పంటలను కాపాడాలి: కంచెర్ల ప్రసన్నాంజనేయులు, చౌదరిపాలెం

గౌరవరం మేజర్ కాలువ కింద 12 ఎకరాలు వరి పంట సాగు చేశాను. పంటలకు దుక్కులు నాట్లు, ఎరువులు పురుగు మందులకు వేలాది రూపాయలు ఖర్చు చేశాను.ప్రస్తుతం నెల నుంచి సాగు నీరు లేక పంటలు ఎండుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పంటలను కాపాడాలి.

సాగునీరు సరఫరాకు కృషి: వెంకటేష్, ఏఈ. గౌరవరం మేజర్ కాలువ

మేజర్ కాలువ పరిధిలోని చివరి ఆయకట్టుకు సాగునీరు సరఫరాలో జాప్యం జరగడంతో పంటలు ఎండుముఖం పట్టాయి.ప్రస్తుతం కావలి కాలువ నుంచి సాగునీరు విడుదల చేస్తున్నాం. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తా.

పేదలకు దుప్పట్ల పంపిణీ

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని జనతాపేటలో కండ్లగుంట మధుబాబునాయుడు సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసంస్థ అధ్యక్షులు కండ్లగుంట మధుబాబునాయుడు వీటిని పేదలకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది పేదలు, వివిధ కారణాలతో బయట తిరుగుతున్న వారు రాత్రిళ్లు రోడ్లు, రైల్వేస్టేషన్, బస్ స్టాండ్ ప్లాట్‌ఫారాలపై నిద్రపోతూ నానా అవస్థలు పడుతున్నారన్నారు. వీరికి దుప్పట్లు అందించి తమవంతుగా సహకారం అందించాలని ఈకార్యక్రమం తలపెట్టామన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు గంగినేని వెంకటేశ్వర్లునాయుడు, దామా మాల్యాద్రి, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో యువత పాల్గొనాలి

కావలి పట్టణం, న్యూస్‌టుడే: సమాజసేవ చేసేందుకు యువత ముందుకు రావాలని రెడ్‌క్రాస్ వైద్యాధికారి రవికుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో శనివారం ట్రూహెల్పర్ సర్వీసెస్ సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రూహెల్పర్స్ సభ్యులు రెండేళ్లుగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ చురుకైన పాత్ర పోషిస్తున్నారన్నారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ రవిప్రకాష్ మాట్లాడుతూ ట్రూహెల్పర్ సభ్యుల భవిష్యత్తులో చేసే కార్యక్రమాలకు రెడ్‌క్రాస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా బాధ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, సంస్థ నిర్వాహకులు ప్రవీణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.


EENADU CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

BIRTHDAY GREETINGS









గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకో వలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



BUSINESS SERVICES

PACKERS & MOVERS

Sri Sai Thirumala Pakers & Movers All over india. Mini Lorry Supplier specialist in House Hold Articles Paking & Shifting 100% care. ✆ 95509 93612

BEAUTY / PERSONAL CARE

BEAUTY PARLOUR

మయూరి బ్యూటి పార్లర్ (స్త్రీలకు) టెక్కేమిట్ట, నెల్లూరు. స్థాపితం : 1982, 35వ వార్షికోత్సవం. బ్యూటీషియన్ కోర్సులు, వెయిట్ రిడెక్షన్ ట్రీట్‌మెంట్‌లు డిస్కౌంట్‌లో ✆ 92464 33317, 93473 34224.

బుజ్జీస్ బ్యూటీ పార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. ✆ 2347011

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టి, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్ ఇవ్వబడును. కోర్సు అనంతరం జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ ఫ్రీ. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

SPOKEN ENGLISH

Vivek Spoken English. 10th, Inter, Degree, MBA, MCA, abroad, employees, doctors, engineers and housewives. Classes at your convenient time. Attend the demo class on Sunday at 11 am. ✆ 96765 28982

HOME TUTIONS

శ్రీచరణ్ IIT అకాడమి. 1 to X, ఇంటర్, EAMCET, JEE, IIT, NEET & ఇంజినీరింగ్ subjectలకు మీ ఇంటి వద్ద/ మావద్ద సీనియర్లచే ర్యాంక్ గ్యారంటీ శిక్షణ. Cont: 99635 18004

PROFESSIONAL SERVICES

ASTROLOGY

అగస్త్య నాడీ జ్యోతిషాలయం. తాళపత్ర గ్రంథములు చూసి చదువు, ఉద్యోగం, వివాహం, వ్యాపారం, సంతానము మరియు అన్ని చెప్పబడును. కె.విజయరాఘవన్ ✆ 90003 61409

FURNITURE & FURNISHING



REAL ESTATE

RR రియల్ ఎస్టేట్ : నెల్లూరు సిటిలో ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు, అపార్ట్‌మెంట్స్ & పొలాలు కొనదలచిన మరియు అమ్మదలచిన సంప్రదించండి. ✆ 93939 92266.

FLAT FOR SALE

గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఆధునిక వసతులతో నిర్మింపబడిన శ్రీ మాధవి హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 98497 33711.

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

Flat for Sale



నెల్లూరు మద్రాసు బస్టాండు దగ్గర జూబ్లీ హాస్పిటల్ వెనుక (రెడ్‌క్రాస్ రోడ్డులో)
Pride Constructions వారి నిర్మాణంలో ఉన్న PRIDE GALAXY అపార్టుమెంట్ నందు 3 BHK, 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.
కొద్ది ఫ్లాట్లు మాత్రమే కలవు.
Cell: 94402 76429

HOUSE FOR SALE

శ్రీ సాయి హర్ష హోమ్స్ నెల్లూరు పడుగుపాడులో మిని అపార్ట్‌మెంట్ 2BHK 1086 Sq.ft. మరియు ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. (బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు) సంప్ర: 99481 35809, 94935 17497.

అల్లిపురం రామాలయం దగ్గర 25 అం॥ స్థలములో 20 అం॥ తూర్పు ఫేసింగ్ మంచి వాస్తు గల బిల్డింగ్ అన్నివసతులతో అమ్మకము. ✆ 70365 60524.

LAND FOR SALE

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నందు 91 ఎకరాల జామాయిల్ తోట కల్గి ఎటువంటి పండ్లతోటలైనా పెంచుకొనుటకు అనువుగా ఎర్రరేగడి నేల కల్గిన పొలం, కొంత వరికి వీలైన పొలం (చుట్టూ ఫెన్సింగ్ కలిగి) అమ్మబడును. కొనే డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించండి. ఎకరం పొలం 1,90,000/- స్పాట్ క్యాష్ వారికి ప్రాధాన్యత. ✆ 70976 49258

PLOT FOR SALE

నెల్లూరు రైల్వేస్టేషన్‌కి 7 km దూరంలో DTCP అప్రూవ్‌డ్ ప్లాట్స్ అమ్మబడును. అం॥ 35 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం కలదు. 91214 52347

చిల్డ్రన్స్ పార్క్‌కు దగ్గరలోగల చింతారెడ్డిపాళెంలోని ఐశ్వర్య గార్డెన్స్‌లో 42.5 అం॥ల తూర్పు ఫేసింగ్ DTCP అప్రూవ్డ్ ప్లాటు అమ్మబడును. ✆ 94405 38994

బంపర్ ఆఫర్: నెల్లూరు సిటి కార్పొరేషన్‌లో చిల్డ్రన్స్ పార్క్, సింహపురి హాస్పిటల్ వెనుక అం॥ 30 వేలకే ఇళ్ళ మధ్యలో 30 అం॥ ప్లాట్లు 8,49,000/-. త్వరపడండి. నో మీడియేషన్. ✆ 85006 09241

LEASE

మామిడితోట లీజుకు కావలెను. నెల్లూరు నుంచి 40 కి.మీ. లోపు లారీ ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటి కల్గి, 5 నుంచి 20 ఎకరాలు మామిడి తోటలు 4 బిట్లు లీజుకు కావలెను. మామిడి తోటలు లీజుకు ఇప్పించు మీడియేటర్స్ కూడా సంప్రదించవచ్చు. ✆ 95159 32671

TOLET

INDEPENDENT HOUSE / VILLA

హరనాథపురం శ్రీకృష్ణ అవెన్యూ హనుమాన్ బొమ్మ దగ్గర ప్లాట్ నెం. 93 ఇండిపెండెంట్ 2 BHK ఇల్లు మార్బుల్ ఫ్లోరింగ్ + కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. 94456 20572

JOBS

నెల్లూరునందు ప్రముఖ మెడికల్ షాపుకు డి.ఫార్మసి/ బి.ఫార్మసి సర్టిఫికేట్ కావలెను. మరియు మా షాపులో పని చేయుటకు సీనియర్ సేల్స్‌మెన్స్-2 కావలెను. ✆ 91105 33110, 94907 66155

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 80961 83999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు. "

మధురై వారి రాయల్ మసాల ప్రొడక్ట్స్‌కు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 8977133710, 9182377896.

APలోని అన్ని పట్టణాలలో సుమధుర ఫుడ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు రిప్రజెంటేటివ్స్ కావలెను. sumadhurafoods@yahoo.com ✆ 90596 80822.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పని చేయుటకు యువకులు కావలెను. టూ వీలర్ కల్గి ఉండవలెను. అర్హత: 10th జీతం 13000/- ✆ 76186 99170

FACULTY / TEACHERS

Wanted Talented Experienced Teachers to take Play to V all subjects. VI to X Hindi & Biology. Salary negotiable. Cont: Chaitanya Vidyalaya, Podalakur. ✆ 81212 34592

AGRIBUSINESS

AQUA

ఏరేటర్స్ అమ్మబడును. Futi Aerators మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న 50 ఏరేటర్స్ అమ్మబడును. ✆ 90329 01744, 79819 34447

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

Safari-Ex 2010 model, Single owner, white colour, less mileage, Comapny maintained. Cont: 98493 49324

Mahindra Xylo Car, Model: 2015-November, Color: White, Yellow Board for Sale. Cost : 6,000,00/- ✆ 80088 76531.

ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండిషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

TV11 న్యూస్ ఛానల్ డెవలప్‌మెంట్ కొరకు సీమాంధ్రలో ఫైనాన్షియల్ పార్టనర్ కావలెను. ఆసక్తి ఉన్నవారు మాత్రమే ✆ 9390888606/ 8142322214

BUSINESS OFFER

జిల్లా వ్యాప్తంగా GST సువిధ కేంద్రాలు ఏర్పాటు చేసి GST రిటన్స్ దాఖలు చేయుటకు దరఖాస్తులు/ఫ్రాంచైజ్‌లు కోరుచున్నాము. ✆ 94941 23514.

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

FURNITURE

ఫర్నిచర్ for sale. మావద్ద క్యాష్‌కౌంటర్, ఫ్యాన్సీకి, బ్యాకరీకి, రెడీమేడ్ షాపుకు అన్ని షోరూములకు పనికివచ్చు గ్లాస్ ఫర్నిచర్స్, ర్యాకులు కలవు. 99494 17035

EDUCATION

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

విశ్వశాంతి కాలేజి ఇంటర్, 10th, Degree, P.G, B.Ed, T.T.C అడ్మిషన్లకు సంప్రదించండి. B.బుజ్జిబాబు M.S.c, B.Ed. Cell: 81216 06889, 94915 37945.

FINANCIAL SERVICES

LOANS

LIC Housing Finance LTD వారు, గృహఋణము, మార్టిగేజ్‌లోను, అతి తక్కువ వడ్డీ రేటుతో అందించడమైనది. ✆ 94925 77735.

FURNITURE & FURNISHING

SKR రక్షిత ఫర్నిచర్స్ నెల్లూరు. ఆఫీస్ రివాల్వింగ్ ఛైర్స్ బ్యూటిపార్లర్ ఛైర్స్, సోఫాసెట్స్, డోర్‌సెట్ సర్వీసింగ్ కొరకు సంప్రదించండి సెల్ & వాట్సాప్: 99494 19577, 098407 54785

HEALTH CARE

విజయ లేబొరేటరి, ఒబేసిటి క్లినిక్. సుశృత ప్లాస్టిక్ సర్జరి & కాస్మటాలజి క్లినిక్. అందరికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు. రోగ నిర్ధరణ పరీక్షలకు, అధిక బరువు & లావు తగ్గింపునకు 20% డిస్కౌంట్ ఇవ్వబడును. డా॥ ఎం.పెంచలరెడ్డి, రోగ నిర్ధరణ శాస్త్రవేత్త, ఇందిరాభవన్ రోడ్, నెల్లూరు. ✆ 98665 34908

CHEST PHYSICIAN

డా॥ ఎస్.సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశవ్యాధుల నిపుణులు, వీడియోబ్రాంకోస్కోపి, Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2254208, Cell: 94414 86168.

YOGA & MEDITATION

రాబోయే నూతన సంవత్సరం సందర్భంగా 50% రాయితీతో బరువు పెరగడం దానితో కూడుకున్న ఆరోగ్య సమస్యలు, మోకాళ్ళ నొప్పి, నడుమునొప్పి, తలనొప్పి మొదలగు సమస్యలకు నిపుణులైన ప్రకృతి వైద్యులతో నారాయణ యోగా ప్రకృతి వైద్యం పొగతోటలోని మా హాస్పిటల్ నందు లభ్యమౌతాయి. వివరములకు చిరునామా సుబ్రమణ్యస్వామి గుడి వెనుక, ఇస్కాటవర్స్ 2nd ఫ్లోర్. ✆ 89856 97124, 0861-2337433.

PEOPLE CARE

OLD AGE HOME

వీర వృద్ధుల ఆశ్రమం, వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలిక వ్యాధులు, కోమ స్థితి, అంతిమదశ వారికి ఆశ్రమంలో మెడికల్, ఫిజియో థెరపి సేవలు, మిని బైపాస్, NLR. ✆ 0861-6521666, 95424 45666

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

REAL ESTATE

10C విలువగల 10 ఎకరములు గూడూరుకి 15 KM దూరంలో Net Fencing, Fully Water Facility, Shed కలిగిన నిమ్మతోట అమ్మబడును. ✆ 70136 82009.

హైదరాబాద్‌లో తూప్రాన్‌పేట్, గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, తుర్కయాంజాల్, మంగలపల్లిలలో ప్లాట్లు కొనబడును. ✆ 98496 88626

నెల్లూరు పట్టణము నందు 77 అంకణములు పైబడి స్వంత స్థలం కలిగిన ఎవరైనా డెవలప్‌మెంట్‌కు ఇవ్వడానికి ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి. 99088 25566

నెల్లూరులోని ఇస్కాన్ సిటీ నుండి మైపాడు రోడ్డు మధ్యలో ఉండే ఏరియాలోని (బిట్-2) స్థిరాస్థులు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు కొన/ అమ్మదలచిన వారు సంప్ర. 94946 47066

మాగుంట, చిల్డ్రన్స్ పార్క్, బి.వి.నగర్, వేదాయపాళెంలలో ఇళ్ళు, ప్లాట్లు కలవు. & మీ స్థలములు, ఇళ్ళు అమ్మదలచిన 15 రోజులలో అమ్మి ఇవ్వగలము. 72070 00444, 95422 18888

FLAT FOR SALE

సిరిగార్డెన్‌లో ANJANA Enclave లో Flat No: 203, 2 బెడ్‌రూమ్, Modern Kitchen, Total ఫర్నీచర్స్‌తో అమ్మబడును. ✆ 73304 24431.

ఆత్మకూరు బస్టాండ్‌కి దగ్గరగా సుమ రెసిడెన్సీ నందు 2nd Floor 1560 చ॥అ॥ గల ఫ్లాట్ నెం: 203 Full Wood Workతో అమ్మబడును/అద్దెకు ఇవ్వబడును. ✆ 94401 34615.

MSC Builders వారి సిరి గార్డెన్స్, పెద్దచెరుకూరు నందు, మిని అపార్ట్‌మెంట్ G+2 నందు 6 Flats అమ్మకమునకు. కార్ పార్కింగ్, లిఫ్ట్, అన్ని సౌకర్యాలతో కలవు. మర్రి శీనయ్య. 97019 04999

నెల్లూరు ఎ.సి.నగర్‌లోని అపార్ట్‌మెంట్ 3వ ఫ్లోర్‌లో ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. 800 sq.ft. 15 లక్షలు, 400 sq.ft. 10 లక్షలు. లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 93947 56450, 91827 00779

బాలాజీనగర్ లక్ష్మీనగర్‌లోని (near Old Telephone Office) హర్ష హోమ్స్ అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్‌లో G-1 1400 s.ft. 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ full furnishedతో అమ్మబడును. 94919 26097

HOUSE FOR SALE

నవాబుపేట నజీర్ తోటలో 20అం॥ స్థలములో 3రేకులు ఇల్లులు (5,500/- బాడుగవచ్చును) అమ్మబడును. ✆ Contact : 98850 06596.

టెక్కెమిట్ట నలంద అపార్టుమెంట్ వెనుక 17 అం॥ స్థలంలో 15 అం॥ కట్టుబడి గల ఇల్లు అమ్మబడును. సంప్రదించండి : 99857 42397.

రెండు (అంతస్థుల) డబుల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ కల ఇల్లు (new) అమ్మబడును. Cont: 98499 99280, 97009 21539

నెల్లూరు జిల్లా పొదలకూరు, సబ్ రిజిస్ట్రార్ వీధి నందు గల 35 1/2 అం॥ స్థలము అందులో గల ఇల్లు 9 1/2 అం॥ గ్రౌండ్ ఫ్లోరు, 10 1/2 అం॥ 1 వ ఫ్లోరు అమ్మబడును. ఇల్లు ఈస్ట్ ఫేసింగ్. రోడ్డు సౌత్ ఫేసింగ్. సంప్ర॥ 94405 69852, 93980 45320. (నో బ్రోకర్స్).

విజయవాడ అమరావతి దగ్గరలో 25 లక్షలకే 133 చ॥గ॥లలో 2 B/R ఇండివిడ్యువల్ హౌసెస్ & ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు. చ॥గ॥ 8,500/- లేఅవుట్‌తో. ✆ 98480 73387.

LAND FOR SALE

రాపూర్ నుంచి పెంచలకోన వెళ్ళే దారిలో ఎపూర్ నందు టోల్‌ప్లాజా దగ్గర NH Facing గల 22 ఎకరాల మామిడితోట అమ్మబడును. ఎకరం: 13 లక్షలు. 040 - 65553399.

More Classifieds on Page No. 7

EENADU THE WAY CLASSIFIEDS

REAL ESTATE

LAND FOR SALE

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

PLOT FOR SALE

3వ మైలు బైపాస్ రోడ్డుకు దగ్గరగా శ్రీ గురు రాఘవేంద్ర క్రషర్స్ ప్రక్కన 80 అం॥ స్థలము అమ్మబడును. Cont: 73304 24431.

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

పొదలకూరు రోడ్డు, పోలీసుకాలనీలో 14 అం॥లు, ఆటోనగర్ సమీపము, మనుమసిద్ధినగర్‌లో 33, 22, 44 అం॥లు ప్లాట్లు అమ్మబడును. సంప్రదించండి : 99591 33402.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

Hyd లోని హయత్‌నగర్ మం॥ అబ్దుల్లాపురం, బాటసింగారం ఇనాంగూడ, లష్కర్‌గూడ గుంతపల్లి, మజీద్‌పూర్, పిగ్లిపూర్ & గ్రీన్‌సిటీ బార్గవిలలో ప్లాట్లు కొనబడును. ✆ 9393726545

తడ మండలం పన్నంగాడు గ్రామం ఆంజనేయస్వామి దేవస్థానం ప్రక్కన నేషనల్ హైవే ఆనుకొని ఉన్న ఒక ఎకరం స్థలం అమ్మబడును. ✆ 94909 82990

నెల్లూరు విజయమహల్ గేట్ నుంచి YSRCP ఆఫీసుకు తూర్పు వీధిలో 33 అంకణముల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర. ✆ 92913 51954

SHOP FOR SALE

మాగుంట లేఅవుట్ సెలబ్రేషన్స్ రెస్టారెంట్ Opp లోగల మా ఈవెంట్స్ & బొటిక్ షాపుని sale/ leaseకి ఇవ్వబడును. ✆ 74841 64892

WANTED

ఇల్లు కావలెను. స్థలం కావలెను. కొనుగోలుకు నెల్లూరు టౌన్‌లో ఇల్లు లేదా స్థలం కావలెను. మంచి ఏరియాలో రీజనబుల్ రేటులో కావలెను. ✆ 94927 08070

TOLET

నెల్లూరు, శాంతినగర్, మెయిన్‌రోడ్డులో డీసెంట్ హౌస్ అన్ని వసతులతో ఫ్యామిలీస్‌కి (15,000/-) ఇవ్వబడును & ఆఫీసులకు కూడా ఇవ్వబడును. ✆ 91779 27162, 97000 13757.

నెల్లూరు అపోలో హాస్పిటల్ సెంటర్ LIC కాలనీలో 3 Bed room Flat అద్దెకు ఇవ్వబడును. Cont: 99088 25566

COMMERCIAL

1700 S.ft. 1st floor, Kay Kay Square (upstairs Kajaria Tiles Shop) Mini Bypass Road, Near Damro. Cell: 93471 00701, 83747 31616

వేదాయపాళెం, GNT రోడ్‌లో, జ్యోతినగర్ HDFC బ్యాంక్ ప్రక్కన, పడమర ఫేసింగ్ 54 అం॥ల ఖాళీ స్థలం, కమర్షియల్స్‌కు బాడుగకు. ✆ 95050 17469, 91000 49163.

నెల్లూరు సిటి అర్చన మరియు సిరి సినిమా హాల్స్ మధ్య ఎదురుగా గల 14-103 బిల్డింగ్‌లో IInd ఫ్లోర్‌నందు 1800 s.ft, 1200 s.ft, 600 s.ft. మరియు గ్రౌండ్‌ఫ్లోర్ నందు 560 s.ft. రూమ్స్ కమర్షియల్, ఆఫీసులకు, చిట్‌ఫండ్స్, ఏజెన్సీలు మరియు షాపులకు అద్దెకు కలవు. ✆ 93473 38779, 99499 39347

RTC మెయిన్ రోడ్డు, చిరంజీవి అపార్ట్‌మెంట్ వీధిలో ఆఫీసులకు, గోడౌన్స్‌కి బాడుగకు ఇవ్వబడును (or) రన్నింగ్‌లో ఉన్న లేడీస్ హాస్టల్ లీజుకు ఇవ్వబడును. ✆ 99662 56008, 92464 37795

SECONDS SALE

Second hand buying A to Z సెకండ్ హ్యాండ్ వస్తువులు కొనబడును. ✆ 80191 93030, 96183 10239

JOBS

Wanted Lady Secretary with Computer Skills (I.T Background) with Good Knowledge of English, Qul: M.C.A/B.Tech/B.C.A/M.Sc (Computers). Cont: Dr.Andal Bhasker, Near S2 Cinima Theatres, Pogathota, Nellore. ✆ 99088 54316, 0861-2328914.

Wanted Experienced Marketing Executives to work for a reputed Publishing Company and willing to Travel Nellore & Prakasam Districts. Interested candidates can apply online at http://www.smartkidsindia.com/careers

TITAN Wanted Sales Staff. Contact: World of Titan, Opp: Komala Vilas, Trunk Road, Nellore. Phone: 0861-2336005, 2359290

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రిసెప్షనిస్టులు, ఓపి అసిస్టెంట్ (స్త్రీలు మాత్రమే) పొగతోట, సండే మార్కెట్ దగ్గర ప్రముఖ హాస్పిటల్‌లో పని చేయుటకు కావలెను. ఉచిత వసతి సౌకర్యం కలదు. ✆ 98490 50345

నిరుద్యోగులకు గొప్ప అవకాశం : కంప్యూటర్ హార్డ్‌వేర్ మరియు కాట్రిడ్జ్ రీఫిల్లింగ్, ప్రింటర్స్ రిపేర్స్ నేర్పబడును, ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. ✆ 97037 50553, 89191 80164.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సం॥లు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

శ్రీజ మహిళ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెని. తిరుపతి, నెల్లూరు టౌన్‌లో పనిచేయుటకు అనుభవము గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ P/F కావలెను. అర్హత : 10th ఆపైన. ✆ 99487 45057, 80080 47049.

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు క్యాషియర్స్ మరియు క్లర్క్స్ కావలెను. Age: 26y లోపు (M/F), అర్జంట్‌గా కావలెను. ✆ 70323 96111

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. PROs, డైటీషియన్స్ (F), టెలీకాలర్స్ (F), హౌస్‌కీపింగ్ (Male), ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటీవ్స్, O.T.S.కలవు. ✆ 98497 33052

విశాలాక్షి వృద్ధుల ఆశ్రమంలో పనిచేయుటకు ఇద్దరు భార్యాభర్తలు భోజనం, వసతి కల్పించి లక్ష యాభై వేలు ఇవ్వబడును. ✆ 92464 30084

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986 @ gmail.com

ది అరవింద్ స్టోర్ నందు టైలరింగ్ వర్క్ చేయుటకు షర్ట్ మేకర్స్, ప్యాంట్ మేకర్స్ కావలెను. షర్ట్ -100/-, ప్యాంట్-170/- రామలింగాపురం, నెల్లూరు. ✆ 95029 54793, 0861-2343343.

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

MAX LIFE కంపెనీలో పనిచేయుటకు యువకులు, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ కావలెను. Age: 25 to 65 లోపు, Qly: 10th Pass / Any Degree. జీతం: 20,000/- Cell: 99854 16172

Wanted Instrumentation Technician for 1mW power Plant. Exp. 4 to 5 Years. Sri Satyanarayana Raw and Boiled Rice Mill Pvt Ltd. Bhimavaram. ✆ 81214 47844.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

నెల్లూరులో దత్తాత్రేయ ఏకవర్ణ మహాయాగం జరుగుచున్నది. దీనియందు పాలుపంచుకొనుటకు సేవకులు, స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సం॥ 77026 88995

స్కూలులో పనిచేయుటకు వాచ్‌మెన్‌లు-2, ఆయాలు-2, ఆఫీసు బాయ్-1, మరియు వ్యాన్ క్లీనర్-1 కావలెను. సంప్రదించండి. సాధన స్కూలు, ఆర్.టి.ఒ. ఆఫీసు రోడ్డు ఎదురు, బి.వి.నగర్, నెల్లూరు. ✆ 81430 00001

మా ఆఫీసులో పనిచేయుటకు 1) లేడి సిస్టమ్ ఆపరేటర్స్-3, జీతం12000/- (2) లేడి రిసెప్షనిస్ట్ -2, జీతం: 9000/-. Contact only what-sapp. 97804 02102

నెల్లూరు యురేకా ఫోర్బ్స్ నందు టెక్నీషియన్స్‌గా పనిచేయుటకు 2 వీలర్ కల్గిన (ఇంటర్/ITI) వారు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 99851 34766, 96033 59207.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

FACULTY / TEACHERS

Wanted Teachers to Teach I-Vth Classes for All Subjects & Tutors. Eligible for Degree / B.Tech Students. Cont: 94402 66743

Wanted Qualified Teachers to teach VI-Xth Classes. Sub: Telugu ★ Hindi. Salary Rs. 10,000 - 12,000/-. To teach I-Vth Classes Sub: Telugu ★ Hindi. Salary Rs. 6000-8000/-. Free Accomidation & Food. Cont: 94401 00729 ★ 94419 38149

DRIVERS

ఇన్నోవా కారు నడుపుటకు డ్రైవరు, మంచాన ఉన్న వృద్ధురాలికి సేవ చేయుటకు ఆయా కావలెను. 76720 00200, 76710 00100

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

తే: 20-01-18ది నెల్లూరు నుండి హైటెక్ బస్సు ప్రయాణం 5రో॥ వైజాగ్, అరకు, బుర్రా గుహలు, పాపికొండలు, డోకిపర్రు, మోపిదేవి, అన్నవరం, సింహాచలం మొ॥ ✆ 94942 85654, 94406 91243.

7-2-2018 కాశీయాత్ర. 6-4-2018 ఉజ్జయిని యాత్ర, 10-5-2018 చార్‌ధామ్ యాత్ర, 28-6-2018 అమర్‌నాథ్ యాత్ర. దివ్యసాయి యాత్ర స్పెషల్. ✆ 98498 71999

యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాద్, బద్రినాద్, హరిద్వార్, డిల్లి, మధుర, ఆగ్రా 12-05-18 తేది 16 రోజులు. టిక్కెట్ 1కి 20,999/(రైలు, బస్సు రూం-భో) K.వాసు, నెల్లూరు. ✆ 94913 40504.

ఉజ్జయిని, సోమనాథ్ వగైరా: 18-3-2018 10 రోజులు ★ జైపూర్, మౌంట్‌అబూ వగైరా 10-4-2018 10 రోజులు నామా బాలసుబ్రహ్మణ్యం ✆ 99856 66123

'పోర్టుకు అడ్డంకి తెదేపానే'

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : దుగరాజపట్నం పోర్టును తెదేపా నేతలే అడ్డుకుంటున్నారని తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ విమర్శించారు. గూడూరు పట్టణంలోని ర.భ. అతిథి గృహంలో శనివారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. తెదేపా ప్రభుత్వంలోనే పెద్దలు ఉద్దేశపూర్వకంగానే అడ్డుకోవడంతోనె ఇంకా ఆప్రాంతం వెనకబడి ఉందన్నారు.

కందుకూరులో నెల్లూరు యువకుడి బలవన్మరణం



వైద్యశాలలో మోహన్‌రెడ్డి మృతదేహం



మోహన్‌రెడ్డి (పాత చిత్రం)

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పురుగు మందు తాగి ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన ప్రకాశం జిల్లా కందుకూరు పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా పొదలకూరుకు చెందిన నెల్లూరి మాలిరెడ్డి, సుజాత దంపతుల కుమారుడు మోహన్‌రెడ్డి(26). అతని చిన్నతనంలోనే తండ్రి మాలిరెడ్డి మృతిచెందారు. తనను పెళ్లి చేసుకోవాలంటూ కందుకూరులో ఉంటున్న బంధువైన ఓ వివాహితను మోహన్‌రెడ్డి కొద్దికాలంగా వేధింపులకు తరచూ గురి చేస్తున్నాడు. ఆమె పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. వేధింపుల విషయమై సదరు మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు గతంలో అతనికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ క్రమంలోనే మోహన్‌రెడ్డికి సంవత్సరం క్రితం అదే గ్రామానికి చెందిన ఓ యువతితో వివాహమైంది. అయితే అతని ప్రవర్తన సక్రమంగా లేకపోవడంతో పెళ్లైన రెండు నెలలకే భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. అనంతరం అతను జీవనోపాధి నిమిత్తం కువైట్ వెళ్లి అక్కడ కార్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇరవై రోజుల క్రితం తిరిగి స్వగ్రామం వచ్చాడు. కందుకూరు పట్టణంలో ప్రైవేట్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న బంధువైన వివాహిత పాఠశాల వద్దకు శనివారం ఉదయం వచ్చాడు. తనతో రావాలంటూ ఆమెపై ఒత్తిడి తెచ్చాడు. ఇందుకు ఆమె తిరస్కరించడంతో అతను అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తర్వాత తిరిగి పాఠశాల వద్దకు వెళ్లి అక్కడ తనతోపాటు తెచ్చుకున్న పురుగుల మందును తాగి బలవన్మరణానికి ప్రయత్నించాడు. విషయాన్ని గమనించిన పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని అతన్ని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మోహన్‌రెడ్డి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తల్లి సుజాత కందుకూరు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. కుమారుడి మృతి వార్త విని గుండెలవిసేలా రోదించారు. తండ్రి చిన్నతనంలోనే మరణించటంతో మోహన్‌రెడ్డిని అల్లారుముద్దుగా పెంచానని.. తమకు ఆదరవుగా ఉంటాడనుకుంటే ఇలా మధ్యలోనే ఏకాకుల్ని చేసి వెళ్లిపోయాడంటూ ఆమె దీనంగా కన్నీరు మున్నీరయ్యారు. సుజాత రోదనను చూసిన పలువురు కంట నీరు పెట్టుకున్నారు.



మాట్లాడుతున్న పనబాక కృష్ణయ్య

రైతులను పాలకులు పట్టించుకోవాలి

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలోని మెట్టప్రాంతాల్లో రైతులు వేసి పంటలను గంటనీటిని ఇచ్చి ఆదుకోవాలని డీసీసీ అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య తెలిపారు. గూడూరు పట్టణంలోని ర.భ. అతిథి గృహంలో శనివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరవు కాటకాలతో గత రెండేళ్లుగా రైతులు తీవ్రంగా నష్టాల్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు మునిగిరీష్, జంహంగీర్,రవి, రవీంద్రరెడ్డి, జిలానీ, ప్రసాదురెడ్డి తదితరులు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల వలయము –నెల్లూరు.

షార్ట్ ఇ–ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

NIT No. 12/SE (R&B)NLR/To/2017-18 తేది: 30.12.2017

నెల్లూరు జిల్లా కనుపర్తిపాడు గ్రామంలో భారత ఉపరాష్ట్రపతి గౌ॥ ఎం.వెంకయ్యనాయుడు గారు నెల్లూరుకి విచ్చేయు సందర్భము శాశ్వత హెలిప్యాడ్లను నిర్మించుట (HMP) అంచనా విలువ రూ. 14.30 లక్షలు. సదరు పనికిగాను షార్టు ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరణ చివరి తేది 5.1.2018 మ॥ 3.00 గం॥ వరకు. టెండరుదార్లు షెడ్యూళ్లను మరియు ఇతర వివరాలకు "www.apeprocurement.gov.in" నుండి డౌన్‌లోన్ చేసుకొనవచ్చును.

సం/- **జి.వెంకటేశ్వరరావు,** పర్యవేక్షక ఇంజినీరు (ర.భ.) నెల్లూరు వలయము, నెల్లూరు (FAC)

- వాసికెక్కారు.. ఖ్యాతినార్జించారు
- ఆదర్శం.. ఆ పొదుపు నాయకురాళ్లు

అయిదుగురి ఆర్థిక విజయం

- నాడు రూ.వేలు.. నేడు రూ.లక్షలు
- ప్రగతి పథాన పయనిస్తున్న మహిళలు

వంద, వెయ్యి కాదు.. ఏకంగా 38,982 పొదుపు సంఘాలున్నాయి. వీటిలో 3,78,641 మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. వీరిలో ఘనత చాటాయి తొలి అయిదు సంఘాలు.. వాటిలోని 50 మంది సభ్యులు. ఏంటి వీరి ప్రత్యేకం.. ఏం సాధించారు.. ఎలా అడుగులు వేశారు.. అవకాశాలను ఎలా అందిపుచ్చుకున్నారు.. విజేతలుగా ఎలా రాణించారు.. అనేనా మీ సందేహం? మరి ఇంకెందుకండి ఆలస్యం.. రండి కథనంలోకి వెళదాం.

న్యూస్‌టుడే, నెల్లూరు (సంక్షేమం)

సమగ్ర నాయకత్వం, రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవడం, క్రమం తప్పకుండా బకాయిలు చెల్లించి వడ్డీ రాయితీ పొందడం, కొత్త రుణాలు తీసుకోవడం వంటి చర్యలతో జిల్లాలోని అయిదు పొదుపు సంఘాలు అగ్రస్థానంలో నిలిచాయి. వీటిలోని 50 మంది సభ్యులకు చక్కని దిశానిర్దేశం చేస్తూ విజయపథాన నడిపిస్తున్నారు ఆయా పొదుపు సంఘాల నాయకురాళ్లు. ఈ సంఘాలు రూ.5 వేల రుణం నుంచి రూ.7లక్షలు తీసుకునే స్థాయికి చేరారు. జిల్లాలో గ్రామీణ మండలాల్లో 38,982 సంఘాల్లో 3,78,641 స్వయం సహాయక మహిళా సభ్యులు ఉన్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో 12,170 సంఘాల్లో 1,24,317 సభ్యులు ఉన్నారు.

అందరి కోసం ఒక్కరు.. ఒక్కరి కోసం అందరూ : పొదుపు సంఘాలు అభివృద్ధి సాధించాలంటే ఆ సంఘంలోని ప్రతి సభ్యురాలు కృషి ఉంటేనే ఆ సంఘం ఆర్థిక స్వావలంబన సాధిస్తుంది. వీరిలో ఒక్క సభ్యురాలు నిర్లక్ష్యంగా వ్యవహరించినా, ఆ భారం సంఘం మొత్తంపై పడుతుంది. ఒక్కోసారి సంఘాలే విచ్ఛిన్నమవుతాయి. ఈ సభ్యులన్నింటినీ సమన్వయం చేసుకుని ప్రోత్సహించే బాధ్యత ఆ సంఘం నాయకురాలిపైనే ఉంటుంది. ఆమె తన స్వార్థం కోసం సంఘాలను ఉపయోగించుకుంటే అందులోని మహిళలు అభివృద్ధి దిశగా పయనించ లేరు. జిల్లాలో కొన్ని సంఘాల్లో నాయకురాళ్లకు, సభ్యులకు మధ్య సమన్వయం కొరవడి ప్రగతి కనిపించడం లేదు. అదే నాయకురాలు సంఘంలోని సభ్యులకు చక్కని దిశానిర్దేశం చేయగలిగితే.. ఆర్థికాభివృద్ధి దిశగా మహిళలు అడుగులు వేస్తారు. ఫలితంగా ఆ సంఘం కూడా అన్నింట్లో ముందుంటుంది. సరిగ్గా ఈ కోవలోకే వస్తాయి అయిదు సంఘాలు.

సమష్టి కృషే విజయ రహస్యం : హజరతమ్మ, లీడరు, శ్రీమహలక్ష్మీ గ్రూపు, కిసాన్‌నగర్

మేం అందరం కలిసి 2008లో పొదుపు సంఘం ఏర్పాటు చేసుకున్నాం. పొదుపును చూసి బ్యాంకులు మొదట రూ.5 వేలు రుణం తీసుకున్నాం. ఈ క్రమంలో మెప్మా ద్వారా టైలరింగ్‌లో శిక్షణ తీసుకొని గ్రూపు సభ్యులందరం కలిసి టైలరింగ్ షాపు ఏర్పాటు చేసుకుని చక్కగా పనిచేస్తున్నాం. తీసుకున్న రుణాలను చక్కగా చెల్లిస్తూ మళ్లీమళ్లీ తీసుకుంటున్నాం. ప్రస్తుతం రూ.7 లక్షలు తీసుకునే స్థాయికి చేరుకున్నాం. కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగైంది. ప్రస్తుతం ఒక్కో సభ్యులం నెలకు రూ.10 వేలకు పైగానే ఆదాయం ఆర్జిస్తున్నాం.



అందరం కలిసి ఒకే పని చేస్తూ..

– దిల్షాద్ లీడరు, జాన్సీ గ్రూపు, వి.ఎం.ఆర్.నగర్

స్థానికంగా ఉంటున్న పది మందిమి కలిసి 2008లో పొదుపు సంఘం ప్రారంభించాం. రుణాలు తీసుకుని చీరలకు కళాంకారి పనులు చేస్తున్నాం. ఇలా సభ్యులందరూ ఇదే పనిచేస్తూ.. మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నాం. రుణం తీసుకోవడమే కాదు.. ప్రతినెల టంచనుగా బకాయిలు చెల్లిస్తున్నాం. దాంతో బ్యాంకులు మాకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. ప్రస్తుతం రూ.7 లక్షలు రుణం తీసుకునే స్థాయికి వచ్చాం. ఈ రుణం ద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకుంటాం.





చెమటోడ్చి.. విజేతలుగా నిలిచి.. : క్రిష్ణవేణి, లీడరు, వెంకటేశ్వర గ్రూపు, బాలాజీనగర్

సంఘంలో చేరిన తర్వాత మేం అందరం పేదరికం నుంచి బయట పడ్డాం. రుణాలు సక్రమంగా తీసుకొని క్రమం తప్పకుండా చెల్లించేవాళ్లం. ఎవరికీ అత్యాశలు లేవు. కొన్ని సంఘాల్లో పొదుపు డబ్బులు నాయకురాలు తినేశారని, సభ్యులు బకాయిలు చెల్లించడం లేదని, దాంతో అవి మూలనపడ్డాయని వింటుండే వాళ్లం. ఇవన్నీ దురాశకు ఫలితాలు. మా సంఘంలోని వాళ్లం అలా కాకుండా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తూ ఇప్పుడు రూ.7.50 లక్షల వరకు రుణం తీసుకున్నాం. మా సంఘంలోని ఇద్దరు సభ్యులు కిరాణా దుకాణం, ముగ్గురు టైలరింగ్, ఇద్దరు చీరల వ్యాపారం, ఒకరు క్యాటరింగ్, మిగతా వారు ఇతర వ్యాపారాలు చేస్తున్నారు. మేమందరం ఐక్యంగా కలిసి ముందుకు నడుస్తున్నాం. మా పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చదివించే స్థాయికి మేం చేరుకున్నాం.

పూలదారిలో సాగిన ప్రయాణం : సరోజిని, లీడరు, కుమారస్వామి గ్రూపు, లోతువారిగుంట, నాయుడుపేట

మేమందరం చాలా నిరుపేదలం. ఏం వ్యాపారం చేయాలన్నా మూలధనం లేదు. 2000లో పొదుపు సంఘం ఏర్పాటుచేసుకున్నాం. తొలిగా వచ్చిన రుణంతో మహిళలందరం కలిసి పూల అల్లకం వ్యాపారం చేపట్టాం. అలా కొద్దికొద్దిగా రుణాలు తీసుకుంటూ సక్రమంగా చెల్లిస్తూ వ్యాపారం చేస్తూ వచ్చాం. మా వ్యాపారం కూడా ఇప్పుడు బాగా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం రూ.5 లక్షలు రుణం తీసుకున్నాం. సభ్యులందరి సహకారంతో సంఘాన్ని ప్రగతి పథాన తీసుకెళుతున్నాం.



రూ.5 వేలు పెట్టుబడితో : రమాదేవి, ఖాజా గ్రూపు, ముగాంబిక గుడివీధి, నాయుడుపేట

మొదట్లో ఎక్కడ పని ఉంటే అక్కడకు వెళ్లేవాళ్లం. 2005లో పొదుపు సంఘాన్ని ప్రారంభించాం. అందరం కలిసికట్టుగా ఉండేవాళ్లం. అందరూ టైలరింగ్ పని నేర్చుకొని ఓ షాప్ పెట్టుకున్నాం. అదే సమయంలో మా తొలి రుణం రూ.5 వేలు తీసుకున్నాం. అదే మా పెట్టుబడి. దాంతోనే దుకాణంలోనే కావాల్సిన మిషన్లు కొనుగోలు చేసుకొని వసతులు కల్పించుకున్నాం. పని బాగా వస్తోంది. సభ్యులందరం మా పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నాం. ఇప్పుడు మేం రూ.7 లక్షల రుణం తీసుకున్నాం.



క్రీడా కిరణాలు

జాతీయ పోటీలకు ఎంపిక ● గురుకులానికి పతకాల పంట

న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

గురువు దృష్టి పెడితేనే విద్యార్థులు చిచ్చుర పిడుగుల్లా రాణిస్తారు. గురువు తనలోని శ్రమ, క్రమశిక్షణ, నేర్పితనం, క్రీడానైపుణ్యం, మెలకువలు, కష్టపడేతత్వంతో పని చేస్తేనే విజయం రూపంలో ఫలితాలు వస్తాయి. అచ్చం అలాంటి కోవకు చెందిన గురుకుల విద్యార్థులు క్రీడా పోటీల్లో తమ సత్తా చాటుతున్నారు. సాధనకు తగిన ఫలితం దక్కేలా క్రీడాపోటీల్లో బహుమతులు సొంతం చేసుకుంటున్నారు. క్రీడా కిరణాలుగా విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతూ తిరుగులేని విజేతలుగా రాణిస్తున్నారు. పతకాలు సాధిస్తూ గురుకులానికి మంచి పేరు తెస్తున్నారు.





ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయుల నుంచి అభినందనలు అందుకుంటున్న రాజ్‌కుమార్.. రెజ్లింగులో తలపడుతున్న విద్యార్థులు

బరిలోకి దిగితే పతకమే : గురుకులంలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న **టి. రాజ్‌కుమార్** అథ్లెటిక్ విభాగంలో తిరుగులేని ప్రతిభ చూపుతున్నారు. తాను పాల్గొన్న ప్రతి పోటీలోనూ చాంపియన్‌గా నిలుస్తున్నారు. తనను తానే సాటిగా రుజువు చేసుకుంటున్నారు. హ్యాండ్ బాల్‌లోనూ ప్రతిభ చూపుతున్నారు. జనవరి 2వ తేదీ నుంచి దిల్లీలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతేడాది ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ అథ్లటిక్‌లో వెలుగొండలో జరిగిన నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల పోటీల్లో 100, 200, 400 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్‌లో ప్రతిభ చూపి ఛాంపియన్‌గా నిలిచారు.



● చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఛాంపియన్‌గా సత్తా చాటారు. కృష్ణాజిల్లా రామాపూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఛాంపియన్‌షిప్ ఈయన్నే వరించింది. తాను పదో తరగతి నుంచి వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీరేష్ సూచనలతో సాధన చేస్తున్నానని, రోజూ ఉదయం సాయంత్రం రెండు వేల మీటర్ల పరుగు సాధన చేస్తున్నానని, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి పతకం సాధిస్తానని 'న్యూస్‌టుడే'కు తెలిపారు.



పట్టుబడితే వదలడు : గురుకులంలో తొమ్మిదో తరగతి చదువుతున్న **డి.ధనూష్** పట్టుబడితే పతకం సాధించే వరకు వదలడు. రెజ్లింగులో 55 కేజీల విభాగంలో పతకాలు సాధిస్తున్నాడు. ఫ్రీస్టయిల్ విభాగంలో గుంటూరు జిల్లా లేమల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించాడు. జిల్లా స్థాయిలో పలుమార్లు పతకాలు సాధించాడు. జనవరి 3న దిల్లీలో జరిగే జాతీయ రెజ్లింగు పోటీలకు వెళ్తున్నాడు.



ఎత్తి పడేస్తాడు : గురుకులంలో ఎనిమిదో తరగతి చదువుతున్న **చందు** రెజ్లింగులో ప్రతిభ చూపుతున్నాడు. ఎత్తు, పొడవు లావు ఉన్న విద్యార్థులను సైతం ఎత్తి పడేస్తాడు. చిన్నతనం నుంచే రెజ్లింగులో విశేష ప్రతిభ చూపుతున్నాడు. ఏడాది నుంచి సాధన చేస్తున్నాడు. ఈ ఏడాది నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించాడు. విద్యార్థి 14 ఏళ్ల విభాగంలో 32 కేజీల అంశంలో రాష్ట్ర స్థాయి పోటీలు ఈ ఏడాది గుంటూరు జిల్లా లేమల్లెలో జరుగగా పాల్గొని ప్రతిభ చూపి బంగారు పతకం సాధించాడు. రెండు మూడు రోజుల్లో దిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నాడు.



బాల్ విసిరితే గోల్ : గురుకులంలో జూనియర్ బైపీసీ చదువుతున్న **ఇలక విష్ణు** హ్యాండ్‌బాల్‌లో ప్రతిభ చూపుతున్నారు. బంతిని చాకచాక్యంగా తట్టుకుంటూ అవతలి క్రీడాకారులను బోల్తా కొట్టిస్తూ గోల్‌లోకి విసిరేయడంలో దిట్ట. అత్యంత తెలివితేటలతో ప్రతిభ చూపుతున్నారు. ఎనిమిదో తరగతి నుంచి జిల్లా హ్యాండ్ బాల్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో హరియాణాలో జరిగిన జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని రాష్ట్ర జట్టు నాలుగో స్థానంలో నిలిచేలా చేశారు. 8వ తరగతి చదువుతూ పూణేలో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాడు.



హ్యాండ్‌బాల్‌లో దిట్ట : గురుకులంలో 8వ తరగతి చదువుతున్న **డి.శ్రీహరి** హ్యాండ్‌బాల్‌లో ప్రతిభ చూపుతున్నాడు. ఈ విద్యార్థి చదువులోనూ ప్రతిభ చూపుతూ క్రీడల్లోనూ సత్తా చాటుతున్నాడు. ఈ ఏడాది నవంబరులో రాజస్థాన్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం నుంచి ఆడాడు. అథ్లెటిక్ పోటీల్లోనూ ప్రతిభ చూపుతున్నాడు. శ్రీకాకుళంలో ఈఏడాది జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 400 మీటర్ల పరుగులో పాల్గొని నాలుగో స్థానంలో నిలిచాడు.



క్రీడల్లో సూపర్ స్టూడెంట్ : గురుకులంలో తొమ్మిదో తరగతి చదువుతున్న **జె.హరిప్రసాద్** క్రీడలు, చదువులో సూపర్ స్టూడెంట్‌గా పేరు తెచ్చుకుంటున్నాడు. తాను 42 కేజీల విభాగంలో రెజ్లింగులో ప్రతిభ చూపుతున్నాడు. గతనెల్లో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించాడు. గత నెల్లో మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని నాలుగో స్థానంలో నిలిచాడు. తాను ఎనిమిదో తరగతి చదువుతూ విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచాడు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపాడు. తాను 8వ తరగతి చదువుతూ హైదరాబాదులో జరిగిన మన టీవీ కార్యక్రమంలో గురుకులాల విద్యార్థులకు బలంపై ఆంగ్లంలో బోధించాడు. గురుకులాల కార్యదర్శి నుంచి సూపర్ స్టూడెంట్ అవార్డు అందుకున్నాడు.

ప్రణాళికతో సాధన అవసరం

శ్రీరేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు, నాయుడుపేట

క్రీడల్లో రాణించేందుకు ప్రణాళికతో నిరంతరం సాధన అవసరం. తగిన మెలకువలను అలవర్చుకోవాలి. గెలుపు రుచి మరిగితే పతకాలు సాధిస్తారు. పిల్లల్ని అలా ఉత్సాహ పరచాలి. ఉదయం సాయంత్రం క్రమం తప్పకుండా సాధనతోనే ప్రతేడాది జాతీయ స్థాయి పోటీలకు అయిదారుగురు విద్యార్థులు ఎంపికయ్యేలా చేస్తున్నాం. ప్రిన్సిపల్, ఉన్నతాధికారులు, విద్యార్థుల కృషితోనే పతకాలు సొంతం చేసుకుంటున్నాం.



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఇల్లే ఆశ్రమం.. సేవల పరిమళం!

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తరిస్తున్న గోస్వామి

జడ్పీ, న్యూస్‌టుడే, నెల్లూరు

తెలుగు లోగిళ్లకు ఆ గృహమే ఆదర్శం.. ఇంటి ముందు అందమైన ముగ్గులు.. నిత్యం మహాశివునికి అభిషేకాలు, హోమాలు..గోమాతకు పూజలు.. పురాణ కథా కాలక్షేపం.. ఇలా ఎటుచూసినా ఆధ్యాత్మికత ఉట్టిపడుతుంది.. గో ఆశ్రమంగా అందరూ పిలుచుకొనే ఆ గురువే గాజులపల్లి వెంకట నరసింహ శాస్త్రి. నెల్లూరు వేదసంస్కృత కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేసి పదవీ విరమణపొందారు.. నగరంలోని మూలాపేట ప్రాంతంలో స్థానికంగా ఉన్న ఈఎస్‌ఆర్‌ఎం. మునిసిపల్ హైస్కూల్ రోడ్డులో ఈయన నివాసం కొలువుతీరింది. తెలుగు సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ కోసం ఆయన నిరుపమానమైన సేవలు అందిస్తున్నారు. తనకు వచ్చే పింఛనులో ప్రతి పైసా లోకకల్యాణార్థం వినియోగిస్తున్నారు. గోసంవరక్షణ, దైవపూజలు, హోమాలు, బాధల్లో ఉన్నవారిని ఆదుకోవడం కోసం ఖర్చు పెడతారు. ఇందుకూరుపేట, కొమరిక గ్రామంలో గో ఆశ్రమాన్ని నెలకొల్పారు. అక్కడి ఆవుల సంరక్షణ కోసం వేలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇందుకూరుపేట కొత్తూరు గ్రామంలో ఉన్న లలిత పరమేశ్వరి అమ్మవారి ఆశ్రమానికి అయిదు గోవులను ఇచ్చారు. అక్కడి ఆశ్రమ పీఠాధిపతి మహేష్‌స్వామికి వాటి బాధ్యతలను అప్పగించారు.

నివాసమే ఆశ్రమంగా..

గో ఆశ్రమంలో శివునికి ప్రీతికరమైన బిల్వ వృక్షం నుంచి నేరేడు ఇలా అనేక పవిత్రమైన చెట్లు తారసపడతాయి. వాటి నీడలో ఆదిశేషుడు, శివలింగాలు కొలువు దీరాయి. అక్కడకు నిత్యం ఎంతో మంది భక్తులు వచ్చి నిత్యం దీపారాధన చేస్తుంటారు. పండగరోజుల్లో పూజలతో కళకళలాడుతుంటుంది. లోకకల్యాణార్థం ఆశ్రయించిన వారి కోసం రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. విష్ణు, లలిత, లక్ష్మి సహస్ర నామాలకు ఆ ఇల్లు నిత్య వేదికగా మారింది.. అక్కడికి వచ్చిన ప్రతి భక్తుడు సమాజం కోసం ఏదైనా చేయాలనే ఉత్సుకత కనబరచడం ఆశ్రమం ప్రత్యేకత.



రుద్రాభిషేకాలు చేస్తున్న పండితులు



గోవులకు ఆహారం అందిస్తూ..



తారు, కంకర లేచిపోయి ఇలా..



ఇక్కడ ప్రయాణం ఓ నరకం



రహదారికి, పెన్నానదికి మధ్యలో లేని రక్షణ గోడ



రహదారి డొల్ల.. ఒళ్లు గుల్ల

రాష్ట్రంలోనే ప్రధాన జలాశయాల్లో నెల్లూరులోని సోమశిల ఒకటి. దీన్ని ఆనుకొని ఉన్న రహదారిని చూడండి.. అసలు ఈ రహదారిపై ప్రయాణించటం సాధ్యమేనా అన్నట్లుగా నామరూపాలు కోల్పోయింది. కలువాయి నుంచి వచ్చే రహదారిలో పరమానంద ఆశ్రమం నుంచి సోమశిల గురుకుల పాఠశాల వరకు ఉన్న ఈ రహదారి అటు ఆర్‌అండ్‌బికిగానీ, పంచాయతీకిగానీ చెందదు.. దీని నిర్వహణ అంతా ప్రాజెక్టు అధికారులే చూసుకోవాలి.. దాంతో సంబంధిత అధికారులు పైపై మెరుగులతోనే సరిపెడుతున్నారు. రహదారికి ఆనుకొని పెన్నానది ఉండటంతో ఈ రెండింటి మధ్య ఎలాంటి రక్షణ గోడ లేకపోవటంతో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

ఈనాడు, నెల్లూరు.., – న్యూస్‌టుడే, సోమశిల

వానర విన్యాసం

నేటి 'చిత్రం'



విద్యుత్తు స్తంభాన్ని ఎక్కు

ఈ చిత్రం చూశారా? ఇందులో విశేషమేముంది కోతి ఎప్పుడూ చేసేదే కదా ఇందులో ప్రత్యేకత ఏముందిలే అనుకుంటున్నారు కదూ! అదేమరి విశేషం. సాధారణంగా కోతులు చెట్లు ఎక్కి అటూ ఇటూ గెంతులేస్తుంటాయి. కానీ ఏకంగా విద్యుత్తు స్తంభాన్ని ఎక్కేసింది. అదికూడా చివరకు స్తంభంపైకెక్కి దర్జాగా కూర్చొంది. దీన్ని చూసిన వారు ఔరా ఇదేమి విన్యాసం అని ముక్కున వేలేసుకున్నారు. ఈ దృశ్యం నెల్లూరు నగర శివారులోని వెంకటేశ్వరపురంలోని వంతెనపై 'న్యూస్‌టుడే' కెమేరాకు చిక్కింది. భయం లేకుండా ఎలా కూర్చుందా అని ఆశ్చర్యపోయారు.

– బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే



స్థంభంపై వివిధ భంగిమల్లో ఉన్న కోతి

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



మెరిశాడు!

హాలీవుడ్ హీరో...

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!

కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.





ఆటాడించింది!

గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఆకు కాదిది జీవి..



మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

ఎమోజీల సందడి..



అలరించింది!

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావ భావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

ఎంసీఐ నివేదించినా.. అంతంతమాత్రమే

◆ సెప్టెంబర్ నెలలో ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎంసీఐ బృందం వచ్చింది. ఆ క్రమంలో వైద్య కళాశాలతో పాటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రినీ తనిఖీ చేసింది.

◆ ఈ క్రమంలో నూతన భవనంలో బెడ్ ఆక్యూపెన్సీ సరిగా లేదని సూచించింది. 650 పడకల సామర్థ్యం ఉన్న ఆసుపత్రిలో పడకలు ఖాళీగానే కన్పించాయి. వాస్తవంగా 75 శాతం పడకలు భర్తీ అయి ఉండాలి. ఆ సమయంలో ఆ పరిస్థితి లేకపోవడంతో.. లోపాన్ని గుర్తించారు.

◆ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్యాకల్టీ స్థాయిలో పలు ఖాళీలు ఉండడాన్ని గమనించారు. అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్, జూనియర్ రెసిడెంట్ల స్థాయిలో ఖాళీలను గమనించారు. దాదాపు 25 శాతం ఫ్యాకల్టీ సమస్య, 35 శాతం రెసిడెంట్ల కొరత ఉన్నట్లు గుర్తించి.. నివేదికలు పంపారు.

◆ ప్రభుత్వ వైద్య కళాశాలలోని గ్రంథాలయంలో ఏసీ లేకపోవడాన్ని గమనించి.. లోపాన్ని గుర్తించారు. నేటికీ దాన్ని పూర్తి చేయలేదు.

ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లాకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చారు. ఇందుకోసం రూ. కోట్లు ఖర్చు చేసి తీర్చిదిద్దారు. నాలుగేళ్ల నుంచి అకడమిక్ ఇయర్ నడుస్తోంది. అయితే పైకేమో అంతా బాగున్నట్లు కనిపిస్తున్నా కొన్ని లోపాలు వేధిస్తున్నాయి. వాటిని సరిదిద్దడంలో శ్రద్ధ కనబరచడం లేదు. అసలు పరిస్థితి మొదటికొచ్చేలా ఉంది. పలు పర్యాయాలు ఎంసీఐ బృందం వచ్చినా ఫలితం లేకుండా పోతోంది. ఇదే విధంగా కొనసాగితే ప్రభుత్వ వైద్య కళాశాల నిర్వహణ కష్టసాధ్యంగా మారే అవకాశాలు ఉన్నాయి.

చేజేతులా కోల్పోయినట్లే!

పలు పర్యాయాలు ఎంసీఐ బృందం పర్యటన

లోపాలున్నాయని అసంతృప్తి

సరిదిద్దడంలో నిర్లక్ష్యం

ఇలా అయితే కొనసాగింపు కష్టమే

వైద్య కళాశాల పరిస్థితి ఇదీ

నెల్లూరు(వైద్యం), న్యూస్‌టుడే

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలను 2014 ఏడాదిలో నెలకొల్పారు. అప్పట్నుంచి ఇప్పటి వరకూ నాలుగేళ్లుగా అడ్మిషన్లు జరుగుతున్నాయి. వైద్య కళాశాలకు సంబంధించి హాస్టళ్లను సైతం ఏర్పాటు చేశారు. దాదాపు 70 ఎకరాల్లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ వైద్యకళాశాల తదితర అనుబంధ భవనాలను ఏర్పాటు చేశారు. జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల రావడం ఎంతో గర్వకారణం. అయితే ఉన్నదాన్ని సరిదిద్దుకోవడంలోనే నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నూతన భవనంలో 650 పడకల సామర్థ్యం ఉంది. ఇటీవల పాత భవనం నుంచి నూతన భవనంలోకి రోగుల వార్డులను మార్చు చేశారు. కళాశాలలో మొత్తం 150 సీట్లు ఉన్నాయి. అయితే.. ఇక్కడ పూర్తి స్థాయిలో వసతులు అందుబాటులోకి రాలేదు. ప్రతి ఏడాది మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం వైద్య కళాశాలకు వస్తోంది. వచ్చిన ప్రతీసారీ ఏదో ఒక లోపాన్ని గుర్తించి నివేదికలను పంపుతోంది. ఇప్పటికే మూడు పర్యాయాలు ఎంసీఐ బృందం వచ్చింది. ఇటీవల సెప్టెంబర్ నెలలో కూడా ఈ బృందం పరిశీలనకు వచ్చి పలు లోపాలను గుర్తించి వెళ్లింది. ఆ తర్వాత కొన్ని రోజులకు లోపాలను ప్రభుత్వ వైద్య కళాశాలకు నివేదించింది. గతంలో 2016లో ఒకసారి, 2017లో ఏప్రిల్, సెప్టెంబర్ నెలలో రెండు సార్లు మొత్తం మూడు సార్లు ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎంసీఐ బృందం వచ్చింది.





వైద్యకళాశాలలో అనాటమీ విభాగం



ప్రభుత్వ వైద్య కళాశాలలోని గ్రంథాలయం

పూర్తి స్థాయిలో వసతుల ఎక్కడ

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఈఎంటీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థో విభాగాలు ఉన్నాయి. వీటిల్లో కేవలం రోగుల వార్డులను మాత్రమే భర్తీ చేశారు. ఇందులోనూ ఆర్థోపెడిక్ విభాగాన్ని ఇక్కడకు మార్చలేదు. మూడు ఫ్లోర్‌లలో ఒక్కో ఫ్లోర్‌కు 10 ఆపరేషన్ థియేటర్లు, 36 పడకలు ఉన్న ఐసీయూ వార్డులు ఉన్నాయి. ఈ ప్రకారం 136 పడకలు ఉన్న ఐసీయూ గదులు, 30 ఆపరేషన్ థియేటర్లను వినియోగంలోకి తీసుకురాలేదు. వీటిల్లో ఉండాల్సిన పరికరాలు ఏ మాత్రం ఏర్పాటు చేయలేదు. వీటిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురాలేదు.

ఇబ్బంది లేదు.. : రవిప్రభు, ప్రిన్సిపాల్

ఎంసీఐ బృందం నివేదించిన సమస్యలను కొంత మేర పరిష్కరించాం. సిబ్బంది కొరతను అధిగమించాం. గతంలో25 శాతం ఫ్యాకల్టీ కొరత ఉండింది. ప్రస్తుతం 10 శాతంలోపు మాత్రమే ఉంది. వైద్యులు ఇంకా కొంతమంది వస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ఇబ్బంది లేదు. గ్రంథాలయం ఏసీగా మార్చమన్నారు. ఇందుకు సంబంధించి నిధులు రావాల్సి ఉంది. ఇప్పటికే కొన్నింటికి టెండర్లు నిర్వహించి ఉన్నాం.

డిప్యూటేషన్లో 19 మంది వైద్యులు

◆ ఎంసీఐ బృందం త్వరలోనే మరలా ప్రభుత్వ వైద్య కళాశాలకు పరిశీలనకు రానుంది. నేటికీ అవే సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం అప్పుడు గమనించిన ఫ్యాకల్టీ కొరత లో 10 శాతం మాత్రమే ఉందనేది కళాశాల ఉన్నత వర్గాలు చెబుతున్నాయి. దాదాపు అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల స్థాయిలో ఖాళీలను భర్తీ చేసినట్లు చెబుతున్నారు.

◆ ప్రస్తుతం ఇక్కడ ఖాళీగా ఉన్న పోస్టులను పక్కనబెడితే పనిచేయాల్సిన 19 మంది అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పలుచోట్లకు డిప్యూటేషన్ మీద వెళ్లారు.

◆ ఎంసీఐ బృందం వచ్చిన సమయంలోనూ వీరు ఉండడం లేదు. ఇది ప్రధాన సమస్యగా కన్పిస్తోంది.

◆ ఇలా పలు విభాగాలకు చెందిన వైద్యులు ఇతర ప్రాంతాల్లో డిప్యూటేషన్ మీద కొనసాగుతూనే ఉన్నారు. వీరందరూ ఎక్కడెక్కడో పనిచేస్తున్నా.. ఇక్కడ మాత్రమే జీతాలను పొందుతున్నారు.

ఒంటరి మహిళలే లక్ష్యం

గొలుసు దొంగతనాలు చేసే ముఠా అరెస్టు

రూ.16లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని మెడలో దొంగతనాలకు పాల్పడే ముఠాను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రెండు మోటారు సైకిళ్లతో పాటు భారీ బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం సీసీఎస్ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో క్రైం ఓఎస్డీ విఠలేశ్వర్ వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నగరంతో పాటు జిల్లాలో పలుచోట్ల గొలుసు దొంగతనాలు ఎక్కువయ్యాయన్నారు. ఒంటరి మహిళలనే లక్ష్యంగా చేస్తున్న ఈ చోరీలను నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ప్రత్యేక బృందాన్ని నియమించారన్నారు. ఈ బృందంలో క్రైం బ్రాంచీ సీఐ బాజీజాన్ సైదా, నాలుగో నగర సీఐ సుధాకర్‌రెడ్డి, నాలుగో నగర ఎస్సై అలీసాహెబ్, సీసీఎస్ ఎస్సై కె.రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కె.గిరిధర్‌రావు, జె.సురేష్‌బాబు, ఎస్. వెంకటేశ్వర్లు, నాలుగో నగర కానిస్టేబుళ్లు వై.సుధాకర్, జీవీ రమేష్, ఎస్‌కే గౌస్‌బాషా, ఎస్‌కే జిలానీ, జి.వేణు, సీహెచ్ శ్రీనివాసులు, రామాంజనేయరెడ్డి ఉన్నారని తెలిపారు. వీరికి అందిన సమాచారంతో శనివారం వహాబ్ పేట, ఉమామహేశ్వర స్వామి గుడి వద్ద నలుగురు నిందితులు రామిశెట్టి ఆంజనేయులు, ఎస్‌కే నసీర్, ఎస్‌కే శివశంకర్, మనోహర్ రాజేష్ కుమార్‌లను అదుపులోకి తీసుకొని విచారిస్తే అసలు విషయాలు వెల్లడయ్యాయని తెలిపారు. వీరిపై నాలుగో పోలీసు స్టేషన్ పరిధిలో 3, అయిదో నగర పోలీసు స్టేషన్ పరిధిలో 4, రెండో నగర పోలీసు స్టేషన్ పరిధిలో 1, బాలాజీనగర్ స్టేషన్ పరిధిలో 1, ఒకటో నగర పోలీసు స్టేషన్ పరిధిలో 1, బుచ్చిలో 2, నెల్లూరు గ్రామీణం పోలీసు స్టేషన్ పరిధిలో 3, ఇందుకూరుపేట పీఎస్ పరిధిలో 1, మొత్తం 16 గొలుసు దొంగతనాల కేసులు నమోదయ్యాయని తెలిపారు. దాంతో పాటు కావలి పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో 2 మోటారు సైకిళ్ల కేసు ఉందని తెలిపారు. వీరి దగ్గర నుంచి 70 సవర్ల బంగారు ఆభరణాలు, రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ రూ. 16 లక్షలు ఉంటాయని తెలిపారు. 2014వ సంవత్సరం నుంచి వీరిపై స్టేషన్లలో కేసులు ఉన్నాయన్నారు. ఈ ఏడాది భారీ గొలుసు దొంగల కేసును ఛేదించేందుకు కృషి చేసిన క్రైం సీఐ బాజీజాన్ సైదాను ప్రత్యేకంగా అభినందించారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో క్రైం బ్రాంచీ డీఎస్పీ బాల సుందరరావు, నగర డీఎస్పీ ఎన్‌బీఎం మురళీకృష్ణ, క్రైం బ్రాంచీ సీఐ బాజీజాన్ సైదా, నాలుగో నగర సీఐ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు గొలుసులు



వివరాలు వెల్లడిస్తున్న క్రైం ఓఎస్డీ విఠలేశ్వర్, చిత్రంలో నిందితులు

నెల్లూరుకు మూడో స్థానం

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే : విశాఖ పట్నంలో జరుగుతున్న చిత్తరంజన్ హాకీ పోటీల్లో నెల్లూరు జట్టుకు మూడో స్థానం దక్కింది. కొన్ని రోజుల నుంచి హాకీ టోర్నమెంటు జరుగుతోంది. శనివారం వైజాగ్ ఫ్రెండ్స్ హాకీ అసోసియేషన్, నెల్లూరు రైజింగ్‌స్టార్స్ హాకీక్లబ్ జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ పోటీలో నెల్లూరు జట్టు మూడోస్థానాన్ని సాధించింది. జట్టులోని పెంచల్ 7 గోల్స్‌తో బెస్ట్‌ప్లేయర్ అవార్డును అందుకున్నారు. భానుప్రకాష్ 4 గోల్స్ సాధించారు. జట్టు కెప్టెన్‌గా మల్లికార్జున్, మేనేజరుగా మైనుద్దీల్ వ్యవహరించారు.



మూడోసానం సాధించిన నెల్లూరు రైజింగ్‌స్టార్స్ హాకీక్లబ్ జట్టు

2 నుంచి జన్మభూమి క్రీడాపోటీలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జనవరి 2వ తేదీ నుంచి గ్రామ పంచాయతీ స్థాయిలో విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2న వాలీబాల్, క్యారమ్స్, తొక్కుడుబిళ్ల, 3న కబడ్డీ, గోలీలాట, తాడాట, 4న ఖోఖో, కోతికొమ్మచ్చి, త్రోబాల్, 5న అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించాలన్నారు. ఇందులో గెలుపొందిన వారికి మండల స్థాయిలో 6న కబడ్డీ, 7న 5కే రన్, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10వతేదీన అథ్లెటిక్స్ నిర్వహించాలని తెలిపారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దీన్ని గమనించాలని తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్

12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా

01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్

02:00 పటాస్ పంచెస్ రిపీట్

03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్

05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్

08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్

09:30 నా షో నా ఇష్టం రిపీట్

10:30 సినిమా చూపిస్త మావ రిపీట్

11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)

★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)

★ సైజ్ జీరో (ఉ.7:30)

★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)

★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)

★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)

★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)

★ అందరికి ఆరోగ్యం (మ.3:00)

★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాటినీ: మంగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారాస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

Star Movies: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

Sony PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌస్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ - అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వ్యవసాయ పరిజ్ఞానం - క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం
2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు
3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్
4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి రెండు, మూడు సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంటమార్పిడి చేయాలి సి) లోతు దుక్కులు చేయాలి డి) పంట విరామం పాటించాలి
5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్క్యూమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్ డి) బయోమ్యాగ్నిఫికేషన్
6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు
బి) డిసెంబరు నుండి జనవరి
సి) జనవరి నుండి మార్చి డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు
7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంట కాలం
సి) చలి కాలం డి) వేసవి కాలము
8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం
9. అగాకర జాతి మొక్కల వ్యాప్తి ప్రత్యుత్పత్తి ఎలా చేస్తారు?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా డి) వీలును బట్టి అన్ని విధానాలలో
10. వేసవి పొద్దుతిరుగుడు పంటలో ముదురు ఆకులు లేత ఆకుపచ్చరంగులోఉండి– మచ్చలుఏర్పడితే సూక్ష్మ పోషక ధాతువు లోపాన్ని సూచిస్తుంది?
ఎ) యశదం బి) మాలిబ్డినం
సి) బోరాన్ డి) సున్నం
11. ఆపిల్ బేర్ ప్రవర్ధనం ఎలా చేస్తారు?
ఎ) మొగ్గంట్ల ద్వారా బి) ఛేదనములు (కట్టింగ్స్) సి) విత్తనముల ద్వారా డి) వేర్లద్వారా

సమాధానాలు:
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి 6) బి 7) డి 8) బి 9) డి 10) బి 11) ఎ

– కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

రబీ మొక్కజొన్న సాగులో మెలకువలు

జిల్లాలోని మెట్ట మండలాల్లో ఈ రబీలో దాదాపు 50 వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. అక్టోబరు నుంచి జనవరి రెండో వారం వరకు విత్తుతారని పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పిజి.బుజ్జిబాబు తెలిపారు. మొక్కజొన్న విత్తే సమయంలో, పంటదశలో పాటించాల్సిన మెలకువలను వివరించారు.

సాధారణ రకానికి 7 కిలోలు, పాప్‌కార్న్ మాధురి రకాలకు 4 కిలోల విత్తనాలు విత్తనశుద్ధి చేసి ఎకరాలో విత్తాలి. 48 కిలోలు నత్రజని, 24 కిలోలు భాస్వరం, 20 కిలోలు పొటాష్‌ను ఎకరా పైరుకు వెయ్యాలి. పంట 45 రోజులప్పుడు కల్టివేటర్‌తో అంతరకృషి చేసి ఆ తర్వాత బోదె నాగలితో సాలు చేసుకోవాలి. రబీలో చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి.

★ **గులాబీరంగు పురుగు:** ఇది పత్రహరితాన్ని తినేస్తుంది. దీని నివారణకు కార్బొఫ్యూరాన్ గుళికలు ఎకరాకు మూడు కిలోలు వాడాలి.

★ **రసంపీల్చే పురుగులు:** 30 రోజులు పైబడిన పైరులో నల్లి, పేనుబంక పురుగు ఆశిస్తాయి. పంట ఎదిగే భాగం నుంచి ఇవి రసాన్ని పీల్చేస్తాయి. వీటి నివారణకు డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ., నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.



★ **ఆకుమాడు తెగులు:** ఇది ఆశించిన ఆకులపై మచ్చలు కనిపిస్తాయి. నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

★ **మసికుళ్లు:** నివారణకు.. పుష్పించే దశ నుంచి పంటకు నీటిఎద్దడి రాకుండా చూడాలి. పూతదశలో ముందుగా పొడతెడులు ఆశిస్తుంది. దీని నివారణకు.. ఒక గ్రాము కార్బెండిజమ్, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

★ కండెపైగల పొరలు విడిపోయి గింజ మొదట్లో నల్లటి చారికలకు ఏర్పడటం పంట పరిపక్వతకు సూచన. ఈ దశలో కండెలను మొక్కల నుంచి వేరు చేసి 3, 4 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తర్వాత విత్తనాలను యంత్రం సహాయంతో ఒలుచుకుంటే మేలు.

– న్యూస్‌టుడే, చింతలపూడి (ప.గో.జిల్లా)

బలహీన వర్గాలకు సువర్ణావకాశం

ఒక్కో కుటుంబానికి రూ.30 వేల అప్పు ● కానరాని ప్రచారం



న్యూస్‌టుడే- నాయుడుపేటపట్టణం

అట్టడుగు వర్గాలకు ఆర్థిక స్వావలంబన కలిగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకున్నాయి. చదువుకు దూరంగా ఉంటూ ప్రభుత్వం నుంచి ఎటువంటి ఫలాలు పొందకుండా నిరుపేదరికంతో జీవనం సాగిస్తున్న సంచార జాతులవారికి కొంత చేయూత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటి వరకూ ఎటువంటి ప్రయోజనం పొందక బతుకుపోరాటం సాగిస్తున్న వారికి సాయం చేసేందుకు అడుగులు వేస్తున్నాయి. రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా అన్ని విధాలుగా అత్యంత వెనుకబడిన వర్గాలకు సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అధికారులు ఎంపిక చేసిన కులాల వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలుపుతోంది. దీనిపై సరైన ప్రచారం లేక సంబంధిత కులాలవారు దరఖాస్తులు చేసుకోవడంలో జాప్యం జరుగుతోంది.

జిల్లాలో వెనుకబడిన తరగతుల జాబితా పరిధిలోకి వచ్చే బీసీ-ఏ క్యాటగిరికి చెందిన దొమ్మర, దాసరి, గంగిరేదుల, జంగం, జోగి, కటిపాపల, మొడిబండ, బండ, పిచ్చిగుట్ల వశారాగ్, పాముల, వీరముష్టి, వీరభద్ర అనే పది కులాలవారిని ప్రభుత్వం అత్యంత వెనుకబడిన కులాలుగా గుర్తించింది. వీరికి రూ. 30 వేల చొప్పున అప్పును వారి ఖాతాల్లో వేసేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. వీరికి బ్యాంకు సహాయం లేకుండా అత్యంత వెనుకబడిన కులాల కార్పొరేషన్ కింద రూ. 27 వేలు, రూ. 3 వేలు అప్పుకింద సంబంధిత కులాల యజమానుల ఖాతాల్లో జమచేస్తారు. సాయం పొందాలంటే పట్టణాల్లో రూ. 75 వేలు, గ్రామాల్లో రూ. 60 వేలుగా ఆదాయ ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుంది. అర్హత కల్గిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో అత్యంత వెనుకబడిన కులాల కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం పొందడానికి కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, నమోదు చేసుకోవాల్సి ఉంది.

కార్పొరేషన్ ద్వారా సాయం

సంచార జాతులకు చెందినవారు వృత్తిరీత్యా చదువుకు దూరంగా జీవనం సాగిస్తున్నారు. వీరికి ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం పూనుకుంటోంది. ఈ తరగతుల ప్రజలు స్వాతంత్ర్యం నుంచి అట్టడుగు వర్గంగా జీవనం సాగిస్తున్నారు. బ్రిటిషు ప్రభుత్వ కాలం నుంచి వీరు అణచివేతకు గురవుతున్నారని ప్రభుత్వాలు గుర్తించాయి. వీరికి ప్రభుత్వ పథకాల గురించి పెద్దగా తెలియదని, సంచార జీవనానికి అలవాటు పడ్డారని పేర్కొంటూ ప్రభుత్వం బ్యాంకులతో సంబంధం లేకుండా కార్పొరేషన్ ద్వారా సాయం చేసేందుకు ముందడుగు వేస్తోంది.

సాంఘిక, రాజకీయ, ఆర్థిక వెనుకబాటుతనం

విముక్త జాతులకు చెందిన వీరు అత్యంత నిరాదరణ, అణచివేతకు గురైన వర్గాలుగా ప్రభుత్వాలు గుర్తించాయి. వీరికి అవసరమైన సదుపాయాల కల్పనకు చొరవ తీసుకుంటున్నాయి. వారిలో సాంఘిక, ఆర్థిక రాజకీయ విద్య స్థాయి పెంచేందుకు వనరులు, నైపుణ్యం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వీరిలో అధిక శాతం మంది నిరక్షరాస్యులుగా ఉండటంతో ప్రభుత్వ పథకాలపై అవగాహన లేక వాటిని పొందలేకపోతున్నారు. అభివృద్ధి పథకాలు పొందేందుకు బ్యాంకులు, ఇన్సూరెన్సు అవకాశాలు ఉండటం చాలా తక్కువ. చాలామంది జనన మరణ నమోదు, ఓటరు నమోదు చేసుకోవడం, రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ నమోదు చేసుకోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. పాఠశాలలు, కళాశాలల్లోనూ ప్రవేశం, ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరడం, అవసరమైన రికార్డులు పొందడంలో విఫలమవుతున్నారు. రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లకు దూరంగా ఉన్నారు. ఇతరులతో పోటీ పడలేకున్నారు. దీంతో వారికి ఆర్థిక సాయం అందించేలా దరఖాస్తులను ఈనెల 15వ తేదీ చివరి తేదీగా అత్యంత వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ పేర్కొంది. మండల అధికారులు ప్రచారం చేస్తున్నా స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో గడువు పెంచితే అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తులు చేసుకుని నగదు పొందే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో శుక్రవారం అర్ధరాత్రి రైలు దిగుతూ ప్రమాదవశాత్తు పడి గాయపడిన మంజునాథ్‌రెడ్డి నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ప్రాణాలు కోల్పోయారు. అతను చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన మంజునాథరెడ్డిగా గుర్తించి మృతదేహాన్ని కూడా కుటుంబసభ్యులకు అప్పగించినట్లు కావలి జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా సూరారెడ్డిపాళెంలో తిరుపతి వెళ్లేందుకు టిక్కెట్ కొనుగోలు చేసి పొరపాటున బిట్రగుంట వరకు వచ్చే 57242 పాసింజర్ రైలు ఎక్కారు. బిట్రగుంట చేరిన రైలు షంటింగ్ కోసం కదులుతున్న సమయంలో పొరపాటున ఎక్కానని తెలుసుకొని దిగబోతుండగా చక్రాల కిందకు పడి గాయపడ్డాడు. స్థానికులు 108 వాహనంలో నెల్లూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మంజునాథరెడ్డి మృతదేహం

ప్రజల రక్షణే పోలీసుల బాధ్యత : డీజీపీ

కావలి పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల బాధ్యత అని డీజీపీ నండూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించేందుకు కోటి రూపాయలకు పైగా ఖర్చు చేసి సీసీ కమాండ్ కంట్రోల్ భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. పోలీసు డిపార్టుమెంటు నుంచి రూ. 47 లక్షల వరకు అందించామన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ రామకృష్ణ కడపలో విధులు నిర్వహిస్తున్నప్పటి నాకు తెలుసన్నారు. నమ్మిన సిద్ధాంతం ప్రకారం విధులు నిర్వహించి తనదైన ముద్ర వేస్తుండడం అభినందించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలు, సలహాల మేరకు పోలీసు వ్యవస్థలో నూతన పరిజ్ఞానంతో ముందుకెళుతున్నామన్నారు. గత ఒకటిన్నర సంవత్సరంగా రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు. చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఏప్రభుత్వ హయాంలోనైనా ప్రజలకు రక్షణ అందించడమే పోలీసుల కర్తవ్యమన్నారు. రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యుడు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ కావలిలో పోలీసు కమాండ్ కంట్రోల్ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేయడంతో దొంగతనాలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, గుంటూరు రేంజ్ డీఐజీ గోపాల్‌రావు, ఎస్పీ రామకృష్ణ, కావలి డీఎస్పీ కె. రఘు, సీఐలు రోశయ్య, శ్రీనివాసులు, ఎస్సైలు, సిబ్బంది, పుర అధ్యక్షురాలు అలేఖ్య, పుర కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు, తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షుడు అమరా వేదగిరిగుప్తా, దామిశెట్టి శ్రీనివాసులునాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి డిమాండ్

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రతినిధి అరవ పూర్ణప్రకాష్ పేర్కొన్నారు. నెల్లూరు అంబేడ్కర్ భవన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలనాథన్ కమిటీ అన్ని శాఖల్లో ఎక్కువ సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నట్లు తెలిపారు. త్వరితగతిన భర్తీ చేయాలన్నారు. ప్రతి జిల్లాలో అంబేడ్కర్ విగ్రహాలు, భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రవికుమార్, పి. రవి, అరవ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

బాలల వైజ్ఞానిక ప్రదర్శన వెబ్‌సైట్ ప్రారంభం



వెబ్ సైట్‌ను ప్రారంభిస్తున్న జిల్లా పాలనాధికారి ముత్యాలరాజు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: నగరంలోని సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిషుమీడియం పాఠశాలలో జనవరి 3నుంచి జరుగనున్న రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన వెబ్ సైట్‌ను శనివారం జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు తన చాంబర్‌లో ప్రారంభించారు. ఈ ప్రదర్శనకు సంబంధించిన నమూనాల వివరాలను సైన్సు ఉపాధ్యాయులు వెబ్ సైట్‌లో పొందుపరచాలని తెలిపారు. వివరాలకు 7995502776, 9440514620 నెంబర్లతో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. శామ్యూల్, సైన్స్ అధికారిణి రాధారాణి పాల్గొన్నారు.

మైనారిటీపై దాడులను అరికట్టాలి



మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

వెంకటగిరి ,న్యూస్‌టుడే : దేశం, రాష్ట్రంలో భాజపా, తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న విధానాల వల్ల మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. శనివారం ర.భ అతిథిగృహంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాజమండ్రిలోని ఓ మసీదులో వ్యక్తిని దారుణంగా చంపేసి ఖురాన్‌ను దగ్ధం చేశారన్నారు. భాజపా పాలనలో మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. రాష్ట్రంలో అభివద్ధి కుంటుపడిందన్నారు. ప్రతి సోమవారం పోలవరం అంటున్న సీఎంకు మన్నవరం, దుగరాజపట్నం కనపడడం లేదన్నారు. ఇంటింటికి ఉద్యోగం అంటూ ప్రచారం చేశారు. తీరా గ్రామానికి కూడా ఒక ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను దారుణంగా దెబ్బతీశారని విమర్శించారు. జీఎస్టీ వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన వారే పాలించారన్నారు. వీరి పాలనకు చరమగీతం పాడాలంటే మిగతా సామాజిక వర్గాలన్నీ ఏకం కావాలన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ సీఎం పదవి కోసం పరుగులు తీస్తున్నారన్నారు. అతను చేపట్టింది పాదయాత్ర కాదని దండయాత్ర అంటూ ఎద్దేవా చేశారు. జగన్ ముందు తాను భాజపా అనుకూలమా, వ్యతిరేకమా స్పష్టం చేయాలన్నారు. తాను సంపాదించుకుంది కాపాడుకునేందుకు జగన్ తంటాలు పడుతున్నారన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు భవాని నాగేంద్రప్రసాద్, నేతలు కృష్ణ, సుధాకర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ తప్పిన ప్రధానోపాధ్యాయుడు : డీఈవోకు ఫిర్యాదు

బండకిందపల్లి(దుత్తలూరు), న్యూస్‌టుడే : తప్పతాగిన మత్తులో పాఠశాలకు వచ్చిన ఓ ప్రధానోపాధ్యాయుడి సంఘటన శనివారం దుత్తలూరు మండలం బండకిందపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగింది. ఆ ప్రధానోపాధ్యాయుడిని గ్రామస్థులు నిలదీశారు. ప్రధానోపాధ్యాయుడు వై. పెంచల నరసయ్య నిత్యం మద్యం తాగి పాఠశాలకు వస్తుండేవాడు. ఈ విషయం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చెప్పడంతో గ్రామస్థులు పలుసార్లు ప్రధానోపాధ్యాయుడిని నిలదీశారు. ఇలా మళ్లీ జరిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళతామని హెచ్చరించారు. స్థానిక ఎంఈవో కూడా సదరు ఉపాధ్యాయుడిని మద్యం తాగి పాఠశాలకు వస్తే తగిన చర్యలు తీసుకుంటామనడంతో కొన్ని రోజులు మామూలుగా ఉన్నా ఆ ఉపాధ్యాయుడు మళ్లీ యథాప్రకారం మద్యం తాగి పాఠశాల విధులకు హాజరవుతుండటంతో గ్రామస్థులు గమనించారు. ఉదయం 11.00 గంటలకు పాఠశాలకు వచ్చిన ఆ ఉపాధ్యాయుడిని గ్రామస్థులు నిలదీశారు. ఉపాధ్యాయులే ఈ విధంగా చేస్తే విద్యార్థుల పరిస్థితి ఏంటని నిలదీశారు. మద్యం మత్తులో తూగుతూనే మూమెంట్ రిజిస్టర్‌లో ఎంఈవో కార్యాలయానికి వెళుతున్నట్లు రాసి ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. వెంటనే గ్రామస్థులు డీఈవోకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి తీరు గురించి ఫిర్యాదు చేశారు. స్పందించిన డీఈవో శామ్యూల్ వెంటనే కావలి ఉప విద్యాశాఖాధికారికి వెంటనే విచారణ చేపట్టాలని ఆదేశించారు. కావలి ఉప విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు వింజమూరు మండలం ఊటుకూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకరావును పాఠశాలకు వెళ్లి విచారించాలని సూచించారు. దీంతో పాఠశాలకు వెళ్లి గ్రామస్థులు, ఉపాధ్యాయుల నుంచి రాతపూర్వకంగా ప్రధానోపాధ్యాయుడి ప్రవర్తన గురించి రాయించుకున్నారు. ఈ నివేదికలను ఉన్నతాధికారులు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ విషయమై విద్యాకమిటీ ఛైర్మన్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఇలా చేయడం మంచి పద్ధతి కాదని సంబంధిత ఉపాధ్యాయుడికి అనేకసార్లు చెప్పామన్నారు. ఎంఈవోకు కూడా ఫిర్యాదు చేశామన్నారు.



ప్రధానోపాధ్యాయుడి వద్దకు చేరిన గ్రామస్థులు

ప్రతిభ

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్ వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).


23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇపోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్ (స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎలీస్ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.


డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్



భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

30 మే



ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.

6 సెప్టెంబరు



ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

5 అక్టోబరు



రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.

Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో


Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

Wish strongly for something...

VOCABULARY



1. **Expedite =** Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. **Interrupt =** To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. **Sedentary =** Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. **Transparent =** a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. **Adequate =** Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరికొన్ని వివరాలు వచ్చేవారం.

'రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం'



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అమరనాథ్‌రెడ్డి

నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే : రాజకీయాలకు అవకాశం లేకుండా, ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ.. వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలశాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్‌.అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఈ జన్మభూమిలో అర్హులైన పేదలందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం, ప్రత్యేక ప్రజావిజ్ఞప్తుల వేదిక ద్వారా వచ్చిన సమస్యలనూ జన్మభూమి వేదికగా పరిష్కరిస్తామని ప్రకటించారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి శనివారం మధ్యాహ్నం నగరంలోని తెదేపా జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ఆ పార్టీ, ఈ పార్టీ అనే తేడా లేకుండా వచ్చిన అన్ని వినతులను పరిశీలించి అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆర్థిక పరమైన సమస్యలను మాత్రం దశలవారీగా పరిష్కరిస్తామని, ఇప్పటి వరకు 41 వేల మంది రేషన్‌కార్డులు, 38 వేల మంది పింఛన్లకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.

2019 ఎన్నికలే లక్ష్యంగా అందరూ కృషి చేయాలి

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేయాలని, అందుకు రానున్న ఏడాది పాటు అందరూ కష్టపడి పనిచేయాలని, ఐక్యంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, చిన్న చిన్న ఇబ్బందులు, పొరపొచ్చాలుంటే పక్కనబెట్టి 2019 ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర ఆధ్వర్యంలో శనివారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై చర్చించారు. జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు, ముఖ్యనేతలకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్రపార్టీ పరిశీలకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, గూడూరి ఎరిక్సన్‌బాబు, ఎమ్మెల్యేలు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పాశం సునీల్‌కుమార్‌, కురుగొండ్ల రామకృష్ణ, జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఇన్‌ఛార్జులు బీద మస్తాన్‌రావు, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, పరసా వెంకటరత్నం, ఏపీఐఐసీ ఛైర్మన్‌ పి.కృష్ణయ్య, రాష్ట్రపార్టీ ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనురాధ, డెయిరీ ఛైర్మన్‌ కొండ్రెడ్డి రంగారెడ్డి, నుడా ఛైర్మన్‌ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌ కిలారి వెంకటస్వామినాయుడు, జడ్పీ ఫ్లోర్‌లీడర్‌ వేనాటి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, ఆనం రామనారాయణ రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర మేయరు అజీజ్‌ గైర్హాజరయ్యారు.



సభకు హాజరయిన జనం

కాంగ్రెస్‌ ఎందుకు అభివృద్ధి చేయలేదు

ప్రతిపక్షంలో ఉండేవారు ప్రతిపక్ష పాత్ర పోషించాలని, అలా కాకుండా తిట్టడం, విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ పార్టీ ఎందుకు నెల్లూరు నగరానికి అండర్‌ గ్రౌండ్‌ డ్రైనేజీ తీసుకురాలేదు. సంగం నుంచి తాగునీరు తీసుకురాలేదు. నాణ్యతతో కూడిన 43వేల పక్కా ఇళ్లు ఎందుకు నిర్మించలేదు.. ఎల్‌ఈడీ వెలుగులు ఎందుకు తీసుకురాలేకపోయారో నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ యాదవ్‌ సమాధానం చెప్పాలని రాష్ట్ర పురపాలకశాఖా మాత్యులు పొంగూరు నారాయణ డిమాండ్‌ చేశారు. నగర ఎమ్మెల్యే ఏదైనా విషయాన్ని పూర్తిగా తెలుసుకున్న తర్వాతే దాని గురించి మాట్లాడాలేగాని ఏదిపడితే అది, ఎలా పడితే అలా మాట్లాడితే ప్రజలు హర్షించరని ఆయన హితవు పలికారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం విజయవంతం సందర్భంగా తెదేపా నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నగరంలోని నర్తకీ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్నడూ లేని విధంగా నగర ఎమ్మెల్యేపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నగరంలో 41వేల ఇళ్లు నిర్మిస్తున్నామని, అవసరమైతే మరో 10 నుంచి 20వేల ఇళ్లను కూడా మంజూరు చేస్తానని చెప్పారు. అత్యాధునిక టెక్నాలజీతో జనార్ధన్‌రెడ్డి కాలని వద్ద ఇళ్లను నిర్మిస్తున్నామని, ఫిబ్రవరి 2న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు చేతులమీదుగా వాటిని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ..జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేనంత కేడర్‌, నాయకత్వం నెల్లూరు నగరంలో ఉందని, అయితే కొన్ని కారణావల్ల, పొత్తులు, ఇబ్బందులవల్ల 1990 తర్వాత తెదేపా ఎమ్మెల్యే లేరు అనే కొరత ఉందన్నారు. ఈ సభలో పరిశీలకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనురాధ, ఎమ్మెల్యేలు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పాశం సునీల్‌కుమార్‌, కురుగొండ్ల రామకృష్ణ, నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్‌ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌ కిలారి వెంకటస్వామినాయుడు, పరసా రత్నం, జిల్లా అధికారప్రతినిధి జడ్‌. శివప్రసాద్‌, సర్వేపల్లి కోఆర్డినేటర్‌ సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు మాట్లాడారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నెల్లూరు నగరంలో 100 శాతం పూర్తి చేసుకుందని, అందులో వచ్చిన సమస్యలు, ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



పక్షుల పండుగ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మంత్రి, కలెక్టర్‌, ఎమ్మెల్యేలు

టోల్‌ప్లాజా వద్ద భాజపా నాయకుల దూకుడు

గేటు తీయలేదని సిబ్బందిపై దౌర్జన్యం

సురేష్‌రెడ్డిపై పోలీసుల కేసు నమోదు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలంలోని టోల్‌ప్లాజా వద్ద శనివారం భాజపా నాయకులు దూకుడు ప్రదర్శించారు. ఉచితంగా వెళ్లే మార్గంలో తమ వాహనాలు వెళ్లేందుకు గేట్లు తీయలేదని సిబ్బందిపై దౌర్జన్యం చేయటంతోపాటు, అద్దాలు పగులగొట్టి బీభత్సం సృష్టించారు. గేట్లు ఎత్తుకుని వెళ్లిపోయినట్లు టోల్‌ప్లాజా సిబ్బంది తెలిపారు. ఈ ఘటనపై భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, ఆయన అనుచరులపై వెంకటాచలం పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. టోల్‌ప్లాజా సెక్యూరిటీరూటి మేనేజర్‌ పత్రా శివరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి శనివారం ఉదయం తన అనుచరులతో కలిసి కార్లలో నెల్లూరు నుంచి గూడూరు వైపు వెళ్తున్నారు. వెంకటాచలం టోల్‌ప్లాజా వద్దకు రాగానే వీఐపీలు ఉచితంగా వెళ్లే మార్గం ద్వారా వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో గేట్లు వేసి ఉన్నాయి. గేట్లు తీయాలని విధుల్లో ఉన్న కాపలాదారులకు చెప్పగా తమ మేనేజర్‌ను అడిగి తీస్తానని సమాధానం చెప్పారు. మేనేజర్‌కు విషయం



చెప్పేలోగానే వెనుక కారుల్లో నుంచి ఆయన అనుచరులు వచ్చి గేట్లు తీయవా అంటూ సెక్యూరూటి గార్డుపై, అడ్డువచ్చిన సూపర్‌వైజర్‌, గన్‌మెన్‌పై దాడి చేశారు. పక్కనే ఉన్న అద్దాలను పగులకొట్టి గేట్లు ఎత్తి వెళ్లిపోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ సమయంలో సురేష్‌రెడ్డి ముందు కారులో కూర్చుని ఉన్నారని తెలిపారు. ఈ మొత్తం ఘటన సీసీ కెమెరాల్లో నమోదైంది. ఈ ఘటనపై శివరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సురేష్‌రెడ్డితోపాటు ఆయన అనుచరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కామాక్షితాయి సన్నిధిలో ఉపరాష్ట్రపతి సతీమణి



అమ్మవారి సన్నిధిలో ముప్పవరపు ఉషమ్మ

జొన్నవాడ(బుచ్చిరెడ్డిపాళెం), న్యూస్‌టుడే: మండలంలోని జొన్నవాడ గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారిని ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు సతీమణి ఉషమ్మ శనివారం సందర్శించారు. ఆమెకు ఆలయ ఛైర్మన్‌ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేయించి ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను పూజారులు వివరించారు.

ఆర్టీసీలో బదిలీలు, పదోన్నతులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : నెల్లూరు ఆర్టీసీ రీజియన్‌ పరిధిలోని పలువురు డిపో మేనేజర్లను బదిలీ చేసి, మరో ఎఎంలకు డీఎంలుగా పదోన్నతులు కల్పిస్తూ విజయవాడలోని ఆర్టీసీ కేంద్ర కార్యాలయం శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయగిరి డిపో మేనేజర్‌ బి.శ్రీనివాసులురెడ్డిని గుంటూరు ఒకటో డిపోకు, సూళ్లూరుపేట మేనేజర్‌ కేఎస్‌పీకుమార్‌ను ఉదయగిరికి, పలమనేరులో పనిచేస్తున్న డీఎం కుళైస్వామిని సూళ్లూరుపేటకు, వెంకటగిరి డీఎం కేఆర్‌రెడ్డిని ఆళ్లగడ్డకు, కళ్యాణదుర్గంలో పనిచేస్తున్న పెంచలయ్యను వెంకటగిరి డిపో మేనేజర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. నెల్లూరు ఆర్‌ఎం పరిధిలో డి.వీరాస్వామికి డీఎంగా పదోన్నతి కల్పించి పీలేరుకు, నెల్లూరు ఈడీ పరిధిలో పనిచేస్తున్న ఎ.రామకృష్ణకు డీఎంగా పదోన్నతి ఇచ్చి పలమనేరుకు బదిలీ చేశారు.

కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు

నాయుడుపేట పట్టణం: నాయుడుపేట పోలీసులు శనివారం మేనకూరులోని హిందుస్థాన్‌ కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. శుక్రవారం కంపెనీలోని పామింగు విభాగంలో గ్యాస్‌ లీకై ఇద్దరికి తీవ్రగాయాలు కాగా, ఐదుమందికి స్వల్ప గాయాలైన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంపై పోలీసులు విచారించి కేసు నమోదు చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని కేసు నమోదు చేశారు.

ఆత్మకూరు

మాముడూరులో వైద్యశిబిరం

చేజర్ల, న్యూస్‌టుడే : చేజర్ల మండలం మాముడూరులో శనివారం నెల్లూరు కిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద నిపుణులు తిరుమల ఆధ్వర్యంలో గుండె ఇతర సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. 245 మందిని పరీక్షించి 10 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు శిబిర నిర్వాహకులు తెలిపారు.

ఆత్మకూరు వాసికి అరుదైన పురస్కారం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరుకు చెందిన డాక్టర్ మల్లినేని శ్రీకాంత్ ప్రతిభకు జాతీయ ఆవార్డు లభించింది. నెల్లూరు నారాయణ దంత వైద్యకళాశాలలో అసోషియేట్ ప్రొఫెసర్‌గా ఉన్న ఆయన చేసిన పరిశోధనలకు జాతీయస్థాయి అవార్డు లభించింది. జాతీయస్థాయిలో ఉన్న ఫామ్‌డెంట్ ఎక్సెలెన్స్ డెంటిస్ట్ అవార్డును ఈయనకు అందజేశారు. ముంబయిలోని దిక్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సచితరామ్ ఈయన అందుకున్నారు. తాను చేసిన పరిశోధనలకు ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.

శనగ పంటకు తెగుళ్లు

ఆందోళనలో రైతులు



తెగులు సోకిన శనగపంట

న్యూస్‌టుడే, మర్రిపాడు

శనగ పంటకు తెగుళ్లు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీని తీవ్రత, ఇది కలిగించే నష్టానికి వ్యవసాయాధికారులే అంటున్నారు. దాంతో రైతుల ఆశలు ఆవిరి అవుతున్నాయి. గత ఏడాది రైతులు పొగాకు అదను దాటిపోవడంతో శనగ పంటను సాగు చేశారు. వర్షం లేకపోయినా భూమిలో ఉండే పదునుకు పంట పండింది. ఒక మోస్తరులో రైతులకు లాభాలు వచ్చాయి. దాంతో ఈ ఏడాది కూడా పంటను సాగు చేశారు. వర్షాల కోసం ఎదురు చూసి ఆశలు వదులుకున్నారు. వర్షాలు లేక పోవడంతోనే ఈ తెగులు సోకిందని రైతులంటున్నారు. తెగులుతో పంట ఎండుముఖం పడుతోందని తెలిపారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలో సుమారు 20 వేల ఎకరాలకు పైగా పచ్చిశనగ పంట సాగులో ఉన్నట్లు అంచనా. మర్రిపాడు మండలంలో గత ఏడాది 620 ఎకరాలు రైతులు పంట సాగు చేశారు. ఈ ఏడాది 650 ఎకరాల్లో పంట సాగులో ఉందని వ్యవసాయ అధికారులు తెలిపారు. పంట ఎర్రగా ఎండు దశలో ఉందన్నారు. చెట్టు మధ్యలో పచ్చపురుగు విపరీతంగా ఆశించిందన్నారు. ఎకరాకు రూ.10 వేలకు పైగా పెట్టుబడి పెట్టామన్నారు. కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. బోర్డు అనుమతి మేరకే పొగాకు పంట సాగు చేయండని అధికారులు ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలు చూసుకోవాలని తెలిపారు. ఆ మేరకు శనగ పంటను సాగు చేశామని, అయినా ఫలితం దక్కేలా లేదని, ఆ తెగులుకు ఏరకం మందు వాడాలో దిక్కుతోచడం లేదంటున్నారు. వర్షాభావ పరిస్థితులతో పంటల సాగు గగనంగా మారిందని రైతులు తెలిపారు. ఏ పంట చూసినా ఏమున్నది గర్వకారణం అనే చందంగా ఉందన్నారు.

పెట్టుబడులు గగనమే: రవి, రైతు



ఈ ఏడాది శనగ పంటకు పెట్టుబడులు కూడా రావడం గగనమే. గత ఏడాది కొద్దిపాటి లాభాలు వచ్చాయని ఈ ఏడాది కూడా సాగు చేశాం. వర్షాలు లేక పంట తెగులు సోకింది. ఆ తెగులు వల్ల పంటను వదులు కోవాల్సిన పరిస్థితి ఉంది. పెట్టుబడులు పెట్టడమే కాక రాత్రులు పశువులు, పందులకు పొలాల్లో కాపలా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పొలం వెళ్లి చూస్తే బాధాకరంగా ఉంది. ఈ ఏడాది రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

వర్షాభావ పరిస్థితే కారణం: శ్రీధర్‌రెడ్డి, ఏవో

వర్షాభావ పరిస్థితులే ఆ తెగులుకు కారణం. ఆ తెగులు నివారణకు సక్రమంగా పనిచేసే మందు లేదు. వర్షం పడినా నీటితడులు పెట్టినా తెగులు అదుపులోకి వస్తుంది. తెగులును కొంతమేర అరికట్టాలంటే అవతార్ మందును ఎకరానికి 3 కిలోల చొప్పున నీటిలో కలిపి పంటకు బాగా పట్టించాలి. దాంతో తెగులును కొంత నివారించ వచ్చు.

ఎర్రచందనంపై అవగాహన సదస్సు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కృష్ణాపురం (మర్రిపాడు), న్యూస్‌టుడే : మర్రిపాడు మండలం కృష్ణాపురం బీట్ పరిధిలోని వెంకటాపురంలో అటవీశాఖ అధికారులు శనివారం ప్రజలకు ఎర్రచందనం అక్రమ రవాణాపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఐజీ మాగంటి కాంతారావు ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ డీఆర్వో కె.దుర్గారాం మాట్లాడుతూ తమిళ స్మగ్లర్లు, మలయాళీ తెగ గిరిజనులు మన రాష్ట్ర సంపదైన ఎర్రచందనం చెట్లను నరికి రవాణా చేస్తున్నారని తెలిపారు. ఎర్రచందనాన్ని విదేశాలకు ఎగుమతి చేయడం దారుణమన్నారు. గడిచిన ఏడాదిలో టాస్క్‌ఫోర్స్, పోలీసులు, అటవీ అధికారులు వేలాది మందిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. దానిని అరికట్టేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. రెండేళ్లుగా అక్రమ రవాణాపై నెల్లూరు, చిత్తూరు, కడప, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో కళాజాగృతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎర్రచందనం నీకు వందనం లఘుచిత్రం ద్వారా దాదాపు 563 గ్రామాల్లో ప్రజలను చైతన్యపరుస్తున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక సరిహద్దులోని సత్యమంగళం అడవుల్లో స్మగ్లర్లతో ఎర్రచందనం అంతరించి పోయిందన్నారు. మన జిల్లాలో అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే తమకు తెలపాలని కోరారు. వారి పేర్లను గోప్యంగా ఉంచి తగిన పారితోషకం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, పాపారావు, రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు ఆదర్శనీయం



సోమశిలలో ఉద్యోగిని సత్కరిస్తున్న అధికారులు

అనంతసాగరం(సోమశిల),న్యూస్‌టుడే: ఉద్యోగులు తమ పదవీ కాలంలో ఉత్తమ సేవలు అందిస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని సోమశిల డీఈఈ సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమశిల జలాశయంలో 40 ఏళ్లుగా ఎలక్ట్రీషియన్‌గా పనిచేసి ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న సోమనాథన్‌ను శనివారం సోమశిల కార్యాలయం ఆవరణలో అధికారులు, సిబ్బంది సన్మానించారు. సోమనాథన్ సేవలను గుర్తుకు తెచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ సోమనాథన్ ఉద్యోగ విరమణ చేయటంతో ఎలక్ట్రీషియన్ కొరత ఏర్పడినట్లు చెప్పారు. డీఈఈలు మహేష్, బాబూరావు, విశ్రాంత డీఈఈ వెంకటరత్నం, వర్క్‌ఛార్జిడ్ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రభాకర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అనంతసాగరంలో ఎంఈవో చలమయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. చలమయ్యను పూలమాలలు, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాలకు చెందిన ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్జీ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్తు కార్యాలయంలో బయోమెట్రిక్ ఏర్పాటు



యంత్రంలో వివరాలు నమోదు చేస్తున్న ఏఏవో

ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే; ఆత్మకూరు పట్టణంలోని విద్యుత్తు కార్యాలయాల్లో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేశారు. ఇవి గురువారం కార్యాలయాలకు చేరాయి. శుక్ర, శనివారాల్లో కార్యాలయంలోని ఉద్యోగులు, అధికారులు ఈ యంత్రాల్లో వారి ఐడీ నెంబర్లు, తదితర వివరాలు పొందుపరిచారు. ఏఏవో కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్నీ కార్యాలయాలకు ఈ యంత్రాలు పంపిణిచేశారని తెలిపారు. త్వరలో ఈ యంత్రాల ద్వారా ఉద్యోగుల హాజరుశాతం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటలకు హాజరుశాతం నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ రెవెన్యూ క్యాషియర్ షేక్ అన్వర్ హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ

గాంధీజనసంఘం(సంగం),న్యూస్‌టుడే: సంగం మండలం గాంధీజనసంఘంలోని జి.ప.ఉన్నత పాఠశాలలోని క్రీడాకారులకు పడమటిపాళెం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి తన కుమారుడు కిరణ్‌కుమార్‌రెడ్డి జ్ఞాపకార్థం క్రీడాదుస్తులను శనివారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్.అంజయ్య, ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.

నేటి రాత్రి నుంచి నిషేధాజ్ఞలు

చేజర్ల, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని చేజర్ల ఎస్సై బాజిరెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపటం, పెద్ద సంఖ్యలో గుమిగూడి అల్లరి చేయటం వంటి పనులు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పరస్పర సుహృద్భావ వాతావరణంలో శుభాకాంక్షలు తెలియజేసుకోవాలని కోరారు. అర్ధరాత్రి నుంచే రహదారులు, గ్రామాల్లోనూ వాహనాల తనిఖీ ఉంటుందని ప్రజలు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని కోరారు.

మతోన్మాదాన్ని రెచ్చగొడ్డుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : సీపీఐ



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్రనాయకులు రావుల వెంకయ్య

ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే; కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మతన్మోదాన్ని రెచ్చగొడుతున్నాయని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య తెలిపారు. పట్టణంలోని ఈద్గాలోని షాదిమంజిల్‌లో ఏర్పాటు చేసిన సీపీఐ ఆత్మకూరు నియోజకవర్గ మూడో మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంలో నరేంద్రమోదీ హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారన్నారు. గోవధ, గోమాంసం తిన్నారంటూ పలువురిపై భాజపా అనుబంధ సంస్థలైన ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ దాడులు చేస్తున్నారని తెలిపారు. దేశంలో గోమాంసాన్ని ఎగుమతి చేసే మెదటి అయిదుగురిలో నలుగురు భాజపా నాయకులు ఉన్నారని ఆరోపించారు. నగదు రద్దు, జీఎస్టీ మొదలగు కార్యక్రమాలతో సాధారణ ప్రజలకు నష్టమే తప్ప లాభాలు చేకూరలేదని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం భాజపాకు మద్దతు ప్రకటించి పరోక్షంగా మతోన్మాదాన్ని రెచ్చగొట్టటానికి సహాయ పడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పార్దసారథి, నాయకులు బలిజాపల్లి వెంకటేశులు, సత్యం, మునీర్, రామ అంకయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు సుబ్బారెడ్డి, రామ్మూర్తి, షుకుర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆత్మకూరు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శి షుకూర్, సహాయక కార్యదర్శిగా రామ్మూర్తి, సభ్యులు కోడూరు నారాయణ, శేషాద్రి, శ్రీను, ఉమ, రంతుల్లా, హబీబ్ బాష, నారాయణ, శ్రీను తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

200 రోజుల ఉపాధి కల్పించాలి



మాట్లాడుతున్న భాస్కరయ్య

సంగం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఏడాదికి 200 పనిదినాలు కల్పించాలని సి.పి.ఎం. సంగం మండల కార్యదర్శి ఎం.భాస్కరయ్య శనివారం కోరారు. సంగంలో జరిగిన ఆపార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లను ఇవ్వాలని, ఆన్‌లైన్ ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలకు చెందిన రుణాలకు దరఖాస్తు చేసిన వారిలో వాస్తవ అర్హులందరికీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. రాజకీయ జోక్యంతో రుణాలు ఇచ్చారంటూ ఆరోపించారు. రేషన్‌కార్డులను అందరికీ ఇవ్వాలని, అంత్యోదయ కార్డులను ఇవ్వాలని, 30 కిలోల వంతున బియ్యం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో వై.అంకయ్య, సి.ఐ.టి.యు. నాయకులు ఎ.సురేష్ తదితరులు హాజరయ్యారు.

ఆత్మకూరు

హోరాహోరీగా ఆత్మకూరు జోన్ క్రీడాపోటీలు

ఆత్మకూరు గ్రామీణం,న్యూస్‌టుడే; పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 96వ గ్రిగ్స్ మెమోరియల్ పోటీలు శనివారం హోరాహోరీగా జరిగాయి. శనివారం ఉదయం నుంచి రాత్రి పదకొండు గంటల వరకు ఈ పోటీలు కొనసాగాయి. శనివారం బాలురుకు మాత్రమే రెజ్లింగ్ సీనియర్, జూనియర్ విభాగాలు, వాలీబాల్ సీనియర్, జూనియర్ విభాగాలు, షటిల్ సీనియర్ విభాగం, టెన్నికాయిట్ జూనియర్ విభాగాలకు క్రీడాపోటీలు నిర్వహించారు.

మట్టి ట్రాక్టర్లపై వివాదం

పడమటిపాళెం(సంగం),న్యూస్‌టుడే: సంగం మండలం పడమటిపాళెం అనుబంధ గ్రామం పల్లిపాళెం సమీపంలో కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువ గట్టును బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన అక్రమార్కులు కొందరు కొద్దిరోజులుగా రాత్రి పూట పొక్లెయిన్‌తో తవ్వి అక్కడ నుంచి మట్టిని ఇటుకబట్టీలకు భారీగా తరలిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఈ ట్రాక్టర్లను పడమటిపాళెం వీఆర్వో రామకృష్ణారెడ్డి అడ్డుకున్నారు. పోలీసులకు సమాచారమందించారు. అయితే మట్టిని తరలించే ట్రాక్టర్లు మాత్రం పోలీసు స్టేషన్‌కు రాకుండా నేరుగా బుచ్చిరెడ్డిపాళేనికి వెళ్లాయి. ఇందుకు పోలీసులు కారణమని వీఆర్వో ఆరోపిస్తుండగా, తమదు ఏమాత్రం తప్పు లేదని, వీఆర్వో సమాచారం మేరకు పల్లిపాళెం వద్దకు వెళ్లామని, గ్రామసహాయకుల సాయంతో ట్రాక్టర్లను పోలీసు స్టేషన్‌కు తరలిస్తే కేసు నమోదు చేస్తామని చెప్పామని, తాము వెళ్లే సరికి అక్కడ ట్రాక్టర్లు లేవని పోలీసులు చెబుతున్నారు.



అక్రమంగా జరిగిన మట్టి తవ్వకాలను పరిశీలిస్తున్న వీఆర్వో



మట్టిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టరు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

చేజర్ల న్యూస్‌టుడే: చేజర్ల మండలం నాగులవెల్లటూరులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన గిరిజన కుటుంబాలకు తాళ్లపాక ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసరాలు, దుస్తులు, నగదు అందజేశారు. మాజీ మంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి కుమార్తె తారకలక్ష్మి, ట్రస్టు సభ్యులు బాధిత కుటుంబాలను రూ 25 వేల నగదు, రూ.25 వేల విలువ చేసే నిత్యావసరాలు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల్, కృష్ణవేణి, వినయ్, సుమన్ పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రత ఆర్టీసీ బాధ్యత : డీఎం

ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రస్తుత చలికాలంలో ప్రయాణికుల భద్రతను ఆర్టీసీ బాధ్యతగా తీసుకోవాలని ఆత్మకూరు డిపో మేనేజర్ ఎ. త్రినాథ్ తెలిపారు. శనివారం తెల్లవారు జామును ఆర్టీసీ డిపోలోని సెక్యూరిటీ గేటు వద్ద డిపో పరిధిలోని ఆర్టీసీ కార్మికులతో ఆయన మాట్లాడారు. మంచు కారణంగా తెల్లవారుజామున రోడ్లు సరిగా కనపడవని, హెడ్‌లైట్లు, వైపర్లు, హారన్లు ఉపయోగించి జాగ్రత్తగా డ్రైవింగ్ చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో కంట్రోలర్ కె.ఎస్. రెడ్డి, మానిటరింగ్ సూపర్‌వైజర్ బి.ఓబయ్య, సెక్యూరిటీ సిబ్బంది సుమన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ కార్మికులతో మాట్లాడుతున్న డీఎం ఎ.త్రినాథ్

వైకాపా నిరసనలతో గందరగోళం



కౌన్సిలర్ల వాగ్వాదం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సాధారణ సమావేశంలో వైకాపా నిరసనలతో తీవ్ర గందరగోళం నెలకొంది. ఛైర్‌పర్సన్ రాగివనమ్మ ఆధ్యక్షతన సమావేశం మొదలైంది. ప్రారంభం నుంచే వైకాపా కౌన్సిలర్లు తమ నిరసనలను తీవ్ర స్వరంతో వినిపిస్తూ వచ్చారు. మొదట 11వ వార్డులోని బందిలిదొడ్డి స్థలం గ్రంథాలయానికి కేటాయించాలని తాము కోరగా ఎజెండాలో చేర్చలేదన్నారు. ఎమ్మెల్యే వాటర్‌ప్లాంట్‌కు స్థలం కేటాయించాలని కోరగా దాన్ని అజెండాలో చేర్చలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా తాము ఇచ్చేవి ఏవీ అజెండాలో చేర్చడంలేదని పాలకవర్గం చేసిన పనులు మాత్రం అజెండాలో చేర్చి ఆమోదిస్తున్నారని ఆరోపించారు. గ్రంథాలయం అంశం పరిశీలనలో ఉందని అధికారులు తెలిపారు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఛైర్‌పర్సన్ రాగివనమ్మ సీటు పక్కన ఉన్న నేలపై బైఠాయించారు. ఈ గందరగోళం మధ్యే అజెండా చదివారు. సమావేశం ఆద్యంతం గందరగోళం నెలకొంది. పురపాలక వైస్‌ఛైర్మన్ చంద్రారెడ్డి, వైకాపా ఫ్లోర్‌లీడర్ ఆనంద్‌రెడ్డి మధ్య వాదనలు నెలకొన్నాయి. ఆఖరులో కమిషనర్ సమావేశం అయిపోయిందని తెలపడంతో అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆ విషయం ఛైర్‌పర్సన్ చెప్పాలని, అధికారులు ఎలా చెబుతారని పేర్కొన్నారు. సమావేశం అయిపోయిందని అధికారులు వెళ్లిపోయారు. అనంతరం వైకాపా సభ్యులు పురపాలక కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. కౌన్సిలర్లకు జతగా వైకాపా నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పురపాలకంలో అవినీతి నెలకొందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ శ్రీనివాసరావు, తెదేపా వైకాపా కౌన్సిలర్లు వైకాపా నాయకులు ఇందూరు నారసింహారెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం బహిష్కరణ

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఎ.ఎస్.పేట మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ నంది ప్రభావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ప్రారంభించన అనంతరం ఎంపీడీవో రమణయ్య ఒక్కో శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలపై చర్చించారు. ప్రధానంగా రెండో తేదీ నుంచి జరగనున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమంపై సభ్యులకు ఎంపీడీవో వివరించారు. సమావేశానికి ప్రధానమైన రెవెన్యూ, వైద్య, విద్య, పశువైద్యం, ఇరిగేషన్, ఐసీడీఎస్ సహా ఇతర అధికారులు ఎవరూ హాజరు కాలేదు. దాంతో సమావేశంలో రాజవోలు సొసైటీ అధ్యక్షుడు కాటంరెడ్డి నారసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు షబ్బీర్, సర్పంచి వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రాంత ప్రజల సమస్యను మండల సభలో ప్రస్తావించి సమస్యల సాధనకు వచ్చామని, అయితే అధికారులు రాకపోవడం దారుణమన్నారు. అనంతరం ఎంపీపీ ఛాంబర్‌కు వెళ్లిన ప్రజాప్రతినిధులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసిన సమాచారం తెలిసినా అధికారులు రాకపోవడం ఏమిటన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో రమణయ్య

ముగ్గులు సంప్రదాయానికి నకళ్లు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే : భారతీయ సంప్రదాయానికి ప్రతీకలుగా రంగవల్లులు నిలుస్తున్నాయని, విద్యార్థులు సంప్రదాయాలను కాపాడాల్సిన అవసరముందని ఎ.ఎస్. పేట సిండికేటు బాంకు మేనేజర్ వినోద్ పేర్కొన్నారు. శనివారం ఎ.ఎస్. పేట ఠాగూర్ పాఠశాలలో నూతన సంవత్సరం, సంక్రాంతి ముగ్గల పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం దొరస్వామిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎ.ఎస్. పేట సిండికేటు బ్యాంకు మేనేజర్ వినోద్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గలను తిలకించారు. కరస్పాండెంట్ రమణారెడ్డి, హెచ్‌ఎం దొరస్వామిరెడ్డి మాట్లాడారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిండికేటు బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, సీనియర్ హిందీ పండిట్ దస్తగిరి హసన్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం

ఏ పనులు జరగడం లేదని ధ్వజం





సభలో మాట్లాడుతున్న ఎంపీపీ.. ఖాళీగా కుర్చీలు

మర్రిపాడు, న్యూస్‌టుడే : రెవెన్యూ కార్యాలయంలో ప్రజలకు ఎలాంటి పనులు జరగడం లేదని సభ్యులు అధికారులపై ధ్వజమెత్తారు. వ్యవస్థ పనితీరుపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మర్రిపాడు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కటారి రమణయ్య అధ్యక్షతన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. సర్పంచులు అమర్‌నాథ్‌రెడ్డి, హజరత్తయ్య, ఎంపీటీసీ సభ్యుడు రంతు మాట్లాడుతూ ప్రస్తుతం మూడు మండల సమావేశాలకు తహశీల్దారు హాజరు కావడం లేదని సభ దృష్టికి తెచ్చారు. కార్యాలయాలకు వచ్చిన మండల ప్రజలకు చిన్నచిన్న పనులు సైతం జరగడం లేదని అధికారులు ఏం చేస్తున్నట్లని ప్రశ్నించారు. ఒన్‌బీ, అడంగళ్, కులధ్రువీకరణ, పక్కాగా ఉండే పట్టాలు కుటుంబ సభ్యులపై ఎక్కించడంగానీ, జరగడం లేదని ఆరోపించారు. నెలలు కాలాలు కాళ్లరిగేలా తిరుగుతున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు ఎంపీపీ సమాధానమిస్తూ జన్మభూమి అయినా తర్వాత సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీలకతీతంగా పక్కాఇళ్లకు అర్హులంరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఉప ఎంపీపీ సునీత, డీటీ రవికుమార్, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్తు బిల్లుల్లో రాయితీలు ఇవ్వాలి

ఆత్మకూరు గ్రామీణం,న్యూస్‌టుడే; ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్యుత్తు బిల్లుల్లో రాయితీలు సరిగా ఇవ్వడంలేదని కేవీపీఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చెందిన విద్యుత్తు బిల్లుల పూర్తిస్థాయిలో అమలు పరచటంలేదని కేవీపీఎస్ నాయకులు శనివారం విద్యుత్తు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నాయకులు ఆత్మకూరు నాగయ్య మాట్లాడుతూ గతంలోని ముఖ్యమంత్రులు ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు విద్యుత్తు పాత బకాయిలు చెల్లించనవసరం లేదని, ఇప్పుడు కనెక్షన్లను తొలగిస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యుత్తుశాఖ ఉన్నతధికారులతో చరవాణి ద్వారా మాట్లాడారు. ఏఏవో కృష్ణారావుతో ఈ అంశంపై చర్చించి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం, రవి, వెంకట్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంగం ఆనకట్ట వద్ద పెరిగిన నీటి మట్టం



సంగం, న్యూస్‌టుడే: సంగం ఆనకట్ట వద్ద నీటి మట్టం శుక్రవారం మధ్యాహ్నం నుంచి పెరుగుతోంది. శనివారం ఉదయానికి 11.3 అడుగులకు చేరింది. ఆనకట్ట వారధిపై ఫాలింగు షట్టర్ల పైభాగంలో ఇసుక బస్తాల ఏర్పాటు పూర్తికావడంతో నీటి మట్టాన్ని పెంచారు. దీంతో శనివారం నుంచి పాపిరెడ్డికాలువకు 790, కనుపూరు కాలువకు 500 క్యూసెక్కుల వంతున సాగునీరు తరలుతోందని జలవనరుల శాఖ వర్గాలు తెలిపాయి. ఆనకట్ట వద్ద శుక్రవారం ఉదయానికి 10.6 అడుగుల నీటిమట్టం ఉంది. శనివారానికి ఇది 11.3 అడుగులకు పెరిగినందున, ఆనకట్ట నుంచి వివిధ కాలువలకు వెళ్లే సాగునీటి సరఫరా వేగం గణనీయంగా పెరుగుతుందని, ఆయకట్టుకూ అంతే వేగంతో నీరు అందుతుందని అధికారులు భావిస్తున్నారు. శనివారం పాపిరెడ్డికాలువ, కనుపూరు కాలువల్లో సాగునీటి సరఫరా వేగంగా జరుగుతోంది.

భారతీయ సంస్కృతి గొప్పది

కలిగిరి, న్యూస్‌టుడే : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వేషధారణలు చాలా గొప్పవని విశ్రాంత ఉపాధ్యాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నందనవనం ప్రభాకరరావు తెలిపారు. కలిగిరిలోని చైతన్య పాఠశాలలో హెచ్‌ఎం జెర్సీ థామస్ రెడ్డి ఆధ్వర్యాన శనివారం విద్యార్థినులకు, వారి తల్లులకు ముగ్గుల పోటీలుజరిగాయి.

గూడూరు

కొనసాగుతున్న శిక్షణ తరగతులు

కోట, న్యూస్‌టుడే : కోటలోని ఐకేపీ కార్యాలయంలో శనివారం కూడా సాధికార మిత్రలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఐకేపీ ఏపీఎం అనీల మాట్లాడుతూ సాధికారమిత్రలు సామాజిక సేవలు అందించాలని సూచించారు. రిసోర్సు పర్సన్లు పలు సూచనలు, సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీలు, సాధికారమిత్రలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి చేయూత

కోట, న్యూస్‌టుడే : నార్తగిరిజనకాలనీకి చెందిన దాసరి. మహేశ్వరి అనే డీఎడ్ విద్యార్థిని ఫీజులకు శ్రీసాయి స్పిరిచువల్ ట్రస్టు దాతృత్వంతో శనివారం రూ. 5 వేలు చెక్కును అందజేశారు. దాసరి. మహేశ్వరి విద్యానగర్‌లో డీఎడ్ చదువుతోంది. ఫీజులు చెల్లించలేకపోవడంతో ట్రస్టు ఛైర్మన్ విజయభాస్కర్ చేయూతను అందించారు. ట్రస్టు ఛైర్మన్ విజయభాస్కర్, కోట సర్పంచి రాఘవయ్య, ప్రధానోపాధ్యాయుడు రజ్వీ, విశ్రాంత ఉపాధ్యాయుడు చెంగయ్య పాల్గొన్నారు.

స్వయం శక్తితో ఉపాధి బాటలు

మహిళల్లో పెరిగిన చైతన్యం ◆ పేదల కుటుంబాల్లో వెలుగులు

జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవడం కోసం మహిళలు తమదైన శైలిలో కృషి చేస్తున్నారు. ఇంటికి దీపం ఇల్లాలు. ఆ ఇంటిని తీర్చిదిద్దుకునేందుకు తను కూడా కుటుంబ నిర్వహణలో చేదోడువాదోడుగా ఉంటున్నారు. పిల్లలకు విద్య, ఉద్యోగం పరంగా చక్కని భవిష్యత్తును కల్పించడంకోసం మహిళలు కూడా స్వయం శక్తితో పనిచేస్తున్నారు. ఇంటి వద్దనే చిన్నచిన్న దుకాణాలను ఏర్పాటు చేసి నాలుగు డబ్బులు సంపాదిస్తున్నారు. పొదుపు సంఘాల సభ్యులు ప్రభుత్వం రుణం పొందుతున్నారు.



కొండాపురంలో చిల్లర దుకాణం నడుపుకొంటున్న స్వయం సహాయక సంఘం సభ్యురాలు జ్యోతి

న్యూస్‌టుడే, వాకాడు

పల్లెల్లోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు ప్రస్తుతం ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం.. బ్యాంకుల రుణాలతో స్వయం ఉపాధికి బాటలు వేసుకొంటున్నారు. దాంతో పల్లెల్లోని పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి. ఇందుకు వాకాడు మండలంలోని స్వయం సహాయ సంఘాల్లోని కొందరు మహిళా సభ్యులు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వాకాడు మండలంలో మొత్తం 753 స్వయం సహాయక సంఘాలు ఉండగా, ఆ సంఘాల్లో మొత్తం 10,980 మంది సభ్యులు ఉన్నారు. మొత్తం 31 సంఘబంధాలు ఉన్నాయి. వీటిలో వాకాడు, కొండాపురం, వాకాడు గొల్లపాలెం, బుర్లావారిపాలెం, బాలిరెడ్డిపాలెం,



వాకాడు ఎస్సీకాలనీలో ఫ్యాన్సీ దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తున్న సుగుణమ్మ

మొలగనూరు, కొండాపురం వడ్డిపాలెం, తదితర గ్రామాల్లోని స్వయం సహాయ సంఘాల మహిళలు స్వయం ఉపాధితో వారి కుటుంబాల్లో వెలుగులు నింపుకొంటున్నారు. వాకాడులోని ఎస్సీకాలనీకి చెందిన కావలి సుగుణమ్మ బ్యాంకు ద్వారా రుణం తీసుకొని ఫ్యాన్సీ దుకాణం పెట్టుకొని స్వయం ఉపాధి పొందుతున్నారు. కొండాపురంలో జ్యోతి ఇంటి వద్దనే చిల్లర దుకాణం బ్యాంకు సహకారంతో నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. బుర్లావారిపాలెం ఎస్సీకాలనీలో వాణి చిల్లర దుకాణాన్ని ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వాకాడు గొల్లపాలెంలో స్వయం సహాయ సంఘం మహిళ బ్యాంకు సహకారంతో చిల్లర దుకాణం పెట్టి జీవనోపాధిని ఎంచుకొన్నారు. మండలంలోని మొలగనూరు, దుగరాజపట్నం, తదితర గ్రామాల్లోని స్వయం సహాయ సంఘాల మహిళలు స్వయం ఉపాధితో ముందుకు వెళుతున్నారు. అటు వ్యాపారం చేసుకొంటూ వెలుగు పథకం ద్వారా బ్యాంకుల సహకారంతో తెచ్చిన అప్పులను చెల్లిస్తూ ఉత్తమ సంఘాలుగా పేరు తెచ్చుకొంటున్నారు.

సంతోషంగా ఉంది

– జ్యోతి, స్వయం సహాయక సంఘం సభ్యురాలు, కొండాపురం

మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకోవడం ఎంతో సంతోషం. సంఘాలకు బ్యాంకులు ఇచ్చేరుణాలను సకాలంలో చెల్లిస్తూ పలు పర్యాయాలు రెట్టింపు రుణాలను పొందవచ్చు. సంఘాలను మరింతగా పటిష్ఠం చేసుకోవచ్చు. మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకొని ఇంటి వద్దనే వ్యాపారం చేసుకొంటూ కుటుంబంలో వెలుగు నింపుకోవచ్చు. బ్యాంకుల సహకారంతో స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాల్లో ఆర్థిక పరిపుష్ఠి పెంపొందుతుంది.

సంఘాలు ఆసరాగా నిలిచాయి : కావలి సుగుణమ్మ, స్వయం సహాయ సంఘ సభ్యురాలు, వాకాడు

మహిళలకు ఆసరాగా పొదుపు సంఘాలు ఉంటున్నాయి. ఈ సంఘాల మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకొంటే వారి కుటుంబాలకు ఎంతో ఆర్థిక బలం చేకూరుస్తోంది. బ్యాంకు ద్వారా తెచ్చిన అప్పులను సకాలంలో చెల్లిస్తూ తిరిగి బ్యాంకుల ద్వారా తీసుకొంటూ స్వయంగా పెట్టుకొన్న వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం. ప్రతి స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకొని వారి ఆర్థిక పరిపుష్టిని పెంచుకుంటున్నారు.

గంగ నీటి విడుదలపై పరిశీలన



అధికారులతో చర్చిస్తు న్న తెదేపా నాయకుడు

నెల్లటూరు (గూడూరుగ్రామీణం), న్యూస్‌టుడే : గూడూరు ప్రాంతానికి తక్షణం 70 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తే అన్నీ చెరువుల కింద రైతులు పంటలను పండించుకోవచ్చునని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేవూరు విజయమోహన్‌రెడ్డి తెలిపారు. గూడూరు మండలంలోని నెల్లటూరు ప్రాంతంలో ఉన్న మర్రిపల్లి మడుగు, రావిచెరువులను తెలుగు గంగ డీఈ రామచంద్రయ్య, జలవనరుల శాఖ డీఈ ఆనంద బాబు, ఇతర అధికారులతో కలిసి శనివారం చెరువులను, పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం చెరువులో చుక్కనీరు లేకపోవడంతో చెరువుల కింద పంటలను సాగు చేస్తున్న పంటలు ఎండుముఖం పట్టాయని తక్షణం గూడూరు ప్రాంతానికి తెలుగు గంగ నీటిని పంపణీ చేయాలని కోరారు. రైతులు తమ సమస్యలను అధికారుల ముందు ఏకరవు పెట్టారు. ఈ కార్యక్రమంలో కృష్టారెడ్డి, చాన్‌బాషా, గాయం రమణయ్య, జయ, శివకుమార్ తదితరులు ఉన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న టాస్క్‌ఫోర్స్ అధికారి శివనాయక్

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే : జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలని గూడూరు ఏడీఏ, మండల టాస్క్‌ఫోర్సు అధికారి శివనాయక్ తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జన్మభూమి మాఊరు కార్యక్రమం అమలు తీరుపై ఇన్‌ఛార్జి ఎంపీడీవో కరిముల్లా ప్రజాప్రతినిధులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తహశీల్దార్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ శ్రావణి, ఏవో నాగమోహన్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

బహుజన ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం

వాకాడు, న్యూస్‌టుడే : వాకాడు మండలం బహుజన ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం శనివారం సాయంత్రం వాకాడులో బీటీఏ రాష్ట్ర నాయకులు ఐ.వి.రమణయ్య, మాల్యాద్రి సమక్షంలో జరిగాయి. గౌరవాధ్యక్షుడిగా పి.రమణయ్య, అధ్యక్షుడు ఎం.వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడు కోట సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి ఎస్.బాబు, అదనపు కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి ఎన్.కోటయ్య, మహిళా కార్యదర్శులు లక్ష్మి, దీప, మండల ఉపాధ్యక్షులు కృష్ణయ్య, ఆదిశేషయ్య, కె.వి.రమణయ్య, కార్యదర్శులు మస్తానయ్య, రాజేంద్ర, శీనయ్య, జిల్లా కార్యదర్శులుగా టి.వి.రమణయ్య, సుధాకర్, సి.హెచ్. మస్తానయ్య, సుబ్బయ్యలను ఎన్నుకొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై సంఘం ఎప్పటికప్పుడు పోరాటాలు సాగిస్తోందని రాష్ట్ర నాయకులు ఐ.వి.రమణయ్య, మాల్యాద్రిలు పేర్కొన్నారు.

పట్టుదల ఉంటే విజయమే


పారిచర్లరాజుపాళెం(గూడూరుగ్రామీణం), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరు పట్టుదల, ఆకాంక్షతో చదువుకుంటే ఎప్పటికైన విజయం వరిస్తుందని పారిచర్లరాజుపాళెం సర్పంచి వెంకటేశ్వరరాజు తెలిపారు. గూడూరు మండలం పారిచర్లరాజుపాళెంలోని పాఠశాలలో గూడూరు పట్టణం చందనశ్రీ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు శనివారం దుస్తులు, చెప్పులు, పలకలను పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ పేదరికం జయించాలంటే చదువు ఆయుధంగా మార్చుకుని కష్టపడి చదువుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్‌రావు, ఎస్ఎంసీ ఛైర్మన్ మాధవి, ఉపాధ్యాయులు వెంకురెడ్డి, సీఆర్పీ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

దొంగ అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న పట్టణ సీఐ సుబ్బారావు

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : మోటార్‌సైకిళ్లను చోరీలకు పాల్పడి జల్సాలకు చేస్తున్న నిందితున్ని అరెస్టు చేసినట్లు గూడూరు పట్టణ సీఐ సుబ్బారావు తెలిపారు. గూడూరు పట్టణంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం రెండో పట్టణ ఎస్ఐ నరేష్‌తో కలిసి నిందితుడి వివరాలను వెల్లడించారు. గూడూరు రెండో పట్టణం నర్సింగారావుపేట ప్రాంతానికి చెందిన చింతల చిరంజీవి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా పలుచోట్ల మోటార్ సైకిల్‌లను చోరీలకు పాల్పడి వచ్చే నగదుతో జల్సాలకు చేస్తున్నట్లు చెప్పారు. నిందితుడు నుంచి నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు సీఐ సుబ్బారావు తెలిపారు.



కోట

అరుణ : 2 కంట్రీస్

రామ్‌రాజ్ : స్పైడర్

ఆర్ఆర్‌టి : ఎంసీఏ

దుగరాజపట్నం సాధించేవరకు ఉద్యమం : భాజపా

రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేకనే వెనక్కి



బైఠాయించి ధర్నా చేస్తున్న భాజపా నాయకులు

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : రాష్ట్ర విభజన సమయంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం జిల్లాలోని దుగరాజపట్నం పోర్టును మొదటి దశ 2018 పూర్తి కావాల్సి ఉన్నా రాష్ట్రంలో నాయకులు అడ్డుపడటంతోనే నేటికీ అతీగతి లేదని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం దుగరాజపట్నం పోర్టు సాధన కోరుతూ గూడూరు డివిజన్, జిల్లాలోని భాజపా నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, నిరసన ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత గూడూరు పట్టణంలోని భాజపా డివిజన్ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పురవీధుల్లో ర్యాలీని చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని దుగరాజపట్నం పోర్టును అభివృద్ధి చేసేలా కేంద్రం రూ.7088కోట్లు మొదటవిడతగా మంజూరు చేస్తున్నట్లు రాజ్యసభలో నౌకాయాన మంత్రి చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ, ఇతర విచారణల పేరిట నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణపట్నం పోర్టుకు ఆఘమేఘాల మీద 20 వేల ఎకరాలను ఇచ్చిన ప్రభుత్వం దుగరాజపట్నం పోర్టుకు 5 వేల ఎకరాల అవసరం ఉన్నా అధికంగా ప్రభుత్వ భూములే ఉన్నా ఎందుకు అడ్డుకుంటున్నారన్నారు. భాజపా నాయకులు మిడతల రమేష్, పేర్నాటి రంగారెడ్డి, పనబాక కోటేశ్వరావు, గిరిధర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు కోటారెడ్డి, శరత్‌చంద్రారెడ్డి, రాంబాబు, సతీష్‌రెడ్డి, చెంచురెడ్డి, రమణయ్య కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

గూడూరు

ప్రవర్తన బాగుంటే.. వివాదాలే రావు

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన కల్గి ఉంటే ఎటు వంటి వివాదాలు దరి చేరవని గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి ఎన్. శాంతి తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్‌జైలులో శనివారం మండల న్యాయవిజ్ఞాన సదస్సును మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్గి ఉంటే మంచిదన్నారు. జైలు పరివర్తన కేంద్రాలుగా ఉంటాయన్నారు. చిన్న చిన్న తప్పుల వల్ల కుటుంబ సభ్యులు పడుతున్న ఆర్థిక పరిస్థితు ఏలా ఉంటాయో తెలుసుకుని, మంచి మార్గంలో జీవనం సాగిస్తే ఏ సమస్య ఉండదన్నారు. జైలులో ఖైదీలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణారావు, న్యాయ సలహాల న్యాయవాది కోటీశ్వరావు, లోక్ అదాలత్ సభ్యులు అరవ పార్వతయ్య, రవికుమార్, జైలు సూపరింటెడెంట్ రామారావు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

కారు బోల్తా : తప్పిన ప్రమాదం

బూదనం(చిల్లకూరు), న్యూస్‌టుడే : మండలంలోని బూదనం సమీపాన జాతీయ రహదారిపై శనివారం కారు బోల్తా పడింది. నాయుడుపేట నుంచి గూడూరుకు వస్తున్న క్రమంలో రహదారిపై ఉన్న గేదె కళేబరాన్ని గుర్తించక ఢీకొనడంతో ఈ ఘటనచోటు చేసుకొంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడకపోవటంతో ప్రమాదం తప్పినట్లైంది.

దాతల సాయంతో బడి రుణం తీర్చుకొందాం



గ్రామస్థులతో చర్చిస్తున్న హమీద్

రెడ్డిపాలెం (వాకాడు), న్యూస్‌టుడే : దాతల సాయంతో బడి రుణం తీర్చుకొందాం అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని సర్వశిక్ష అభియాన్ జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి హమీద్ పేర్కొన్నారు. శనివారం ఆయన వాకాడు మండలం నిడిగుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ అధినేత రాజనేని శ్రీనివాసులుతో పాటు ఆయన విచ్చేశారు. పాఠశాలలో ప్రతిభ కల్గిన విద్యార్థులను పరిశీలించి వారి ప్రతిభకు అభనందించారు. బడి రుణం తీర్చుకొందాం కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తానని దాత శ్రీనివాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రాజెక్టు అధికారి బి.శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు అధికారి ఇ.విశ్వనాథ్, పిలుపు మేరకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని హమీద్ ప్రశంసించారు. అనంతరం దాత శ్రీనివాసులను ఎంఈవో బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆత్మకూరు భారతి, ఉపాధ్యాయులు మల్లికార్జున, సురేష్, విద్యార్థులు, గ్రామస్థులు ఘనంగా సత్కరించారు.

తూపిలిపాలెం బీచ్‌లో సందర్శకులకు నిషేధం

తూపిలిపాలెం(వాకాడు), న్యూస్‌టుడే : వాకాడు మండలం తూపిలిపాలెం సముద్రం బీచ్ వద్ద ఆదివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు పర్యాటకుల రాకను బంద్ చేసినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి చెప్పారు. శనివారం రాత్రి ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ సోమవారం జనవరి 1వ తేదీ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బీచ్ వద్ద మందుబాబుల ఆగడాలు సాగకూడదని, అలాగే రాత్రి సమయాల్లో బీచ్ వద్దకు రాకూడదని ఆయన హెచ్చరించారు. రాత్రి 10 గంటల తర్వాత రోడ్లపై అల్లర్లు చేస్తూ కనిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం వేకువన వరకు పోలీసు పికెట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

నిందితుడి అరెస్టు

ముత్యాలపాడు(చిల్లకూరు), న్యూస్‌టుడే : మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన గెద్దెల నాగభూషణం అనే నిందితుడిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. అదే గ్రామానికి చెందిన నాగమణి, దేశమ్మలతో ఉన్న వివాదం కారణంగా నాగమణిపై రాడ్డుతో దాడికి పాల్పడ్డాడు. అడ్డుకోబోయిన దేశమ్మను కూడా గాయపర్చాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచామని తెలిపారు.

కోవూరు

2 నుంచి జన్మభూమి - మావూరు గ్రామసభలు

కోవూరు, న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి-మావూరు గ్రామసభలను జనవరి రెండో తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జాలిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వతేదీన మోడేగుంట, 3వతేదీన లేగుంటపాడు, 4న పోతిరెడ్డిపాలెం, 5న ఇనమడుగు, 6న గంగవరం, 7న వేగూరు, 8న పాటూరు, 9న పడుగుపాడు, 10న చెర్లోపాలెం, 11వతేదీ కోవూరులో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామసభలను ఆయా పంచాయతీ కార్యాలయాల ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బాధితులకు పరామర్శ

పోతిరెడ్డిపాళెం(కోవూరుగ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పోతిరెడ్డిపాళెం, నెల్లూరు నగర పరిధిలోని సాలుచింతల, వారధి కూడలిలో రోడ్డు పక్కన ఉన్న ఇళ్లను అధికారులు తొలగించారు. ఈ విషయం తెలుసుకొని సీపీఎం, భాజపా నాయకులు ఇప్పటికే వీరిని పరామర్శించారు. పౌరహక్కుల సంఘం నాయకులు శనివారం సందర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచి మంచి ప్రాంతాల్లో స్థలాలు, కనీస వసతులైన విద్యుత్తు, మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర వసుతుల కల్పించాలని కోరారు.

కొరుటూరులో అభివృద్ధి పనులు: పోలంరెడ్డి


కొరుటూరులో సిమెంటు రోడ్డుని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

కొరుటూరు(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: రాష్ట్రం విడిపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కొరుటూరు గ్రామాన్ని రికార్డు స్థాయిలో అభివృద్ధిని చేయించగలిగామని ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని కొరుటూరులో సీసీ రోడ్లు, స్మశానాల అభివృద్ధి, గోపాలమిత్రల భవనాలు తదితర వాటికి కోటి రూపాయలతో పనులు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ గ్రామంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధిని మండల తెదేపా అధ్యక్షులు వీరేంద్రనాయుడు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నిధులు మంజూరు చేయించుకున్నారన్నారు. తీరప్రాంతంలో విద్యుత్తు కోతల అంతరాయాలు తొలగించుకొనేందుకు రూ. 25 కోట్లతో విద్యుత్తు కేంద్రం నిర్మాణ దశలో ఉందన్నారు. దీంతో గ్రామ ముఖచిత్రమే మూడుసంవత్సరాల్లో మారిందన్నారు. 100 శాతం సిమెంటురోడ్లు ఉన్న ఏకైక గ్రామంగా కొరుటూరు రికార్డులకెక్కిందన్నారు. 100 శాతం పింఛన్లు ఈ గ్రామంలో అందజేశామన్నారు. రాబోయే రోజుల్లో ఈ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామని తెదేపా మండల అధ్యక్షుడు రావిళ్ల వీరేంద్రనాయుడు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కొండూరు సుధాకర్‌రెడ్డి, తెదేపా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పీఎల్‌రావు, నీటి సంఘం అధ్యక్షులు చిరమన సుధాకర్‌రెడ్డి సర్పంచి వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలకు ఎమ్మెల్యే

గుండాలమ్మపాళెం (కొడవలూరు) : మండలంలో ఈనెల రెండో తేదీ నుంచి 11 వరకూ జరిగే జన్మభూమి- మావూరు గ్రామసభలకు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారని తెదేపా మండల అధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి తెలిపారు. ఈనెల 2న కొడవలూరు, 4న తలమంచి, 5 నార్తురాజుపాళెం, 6 గండవరం, 8 యల్లాయపాళెం, 10 న కొత్తవంగల్లు గ్రామపంచాయతీల్లో నిర్వహించే జన్మభూమి సభల్లో ఎమ్మెల్యే పాల్గొని అర్హులైన వారికి రేషన్‌కార్డులు. పింఛన్లు పంపిణీ చేస్తారని వివరించారు.

నేడు పట్టాలపంపిణీ

పోతిరెడ్డిపాళెం(కోవూరుగ్రామీణం) : మండల పరిధిలోని సాలుచింతల ప్రాంతంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన 49 మంది పేదలకు కోవూరు తహశీల్దారు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఇళ్లపట్టాలు ఇవ్వనున్నట్లు పోతిరెడ్డిపాళెం గ్రామ దత్తత నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి శనివారం తెలిపారు. స్థానికంగా మసీదుకు కూడా స్థలం అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు వచ్చి పట్టాలు తీసుకోవాలని కోరారు.

క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు


మాట్లాడుతున్న పెళ్లకూరు

పల్లిపాడు(ఇందుకూరుపేట), న్యూస్‌టుటే: విద్యార్థి దశలో క్రీడలతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించవచ్చని వాణీ విద్యా సంస్థల అధినేత పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శనివారం రాత్రి మండలంలోని పల్లిపాడులో నిర్వహించిన గ్రిగ్స్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో వారి భవిష్యత్తే కాకుండా, గ్రామానికి, దేశానికి మంచి పేరు వస్తుందన్నారు. గ్రామ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వ్యాయామ ఉపాధ్యాయులు వెలికితీయాలన్నారు. వారిని అన్ని విధాలా ఆదుకుంటానన్నారు. గ్రామీణప్రాంతాల నుంచి ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తే దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గొప్ప పేరు వస్తుందన్నారు. గ్రామీణ స్థాయిలో ఉన్న మెరికలు జాతీయ స్థాయికి రావడం లేదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఒకటో డివిజన్ తెదేపా ఇన్‌ఛార్జ్ ఒట్టూరు సుధాకర్‌యాదవ్, 36 డివిజన్ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ పలువురు దాతలు సాయమందించటం మంచి పరిణామమన్నారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మూడురోజులు జరిగిన క్రీడల్లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు భోజన ఏర్పాట్లు చేసిన పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జయరామయ్య, ఎంపీటీసీ వెంకటరమణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన అవసరం


ప్రదర్శనను ప్రారంభిస్తున్న విశ్వసాయి సంస్థ ఛైర్మన్ సత్యనారాయణ, రాధారాణి తదితరులు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే : విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని జిల్లా సైన్స్ అధికారిణి ఎం. రాధారాణి పేర్కొన్నారు. శనివారం బుచ్చిలోని రెయిన్‌బో పాఠశాలలో సైన్స్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశాభివృద్ధిలో శాస్త్రవేత్తల కృషి ఎనలేనిదన్నారు. విశ్వసాయి కళాశాల ఛైర్మన్ డాక్టరు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని సూచించారు. విభిన్నంగా ఆలోచిస్తూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. పిల్లలపై ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో దిలీప్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ ఎం. వి. శేషయ్య, ప్రిన్సిపల్ ఎస్. రఘురాం, పెనుబల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణీష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. 40 ప్రాజెక్టులను చిన్నారుల తయారుచేసి ప్రదర్శనలో ఉంచారు. పిఎస్ఎల్‌వీ రాకెట్, థర్మల్ పవర్ స్టేషన్, లిఫ్ట్ ఇరిగేషన్, జేమ్స్‌కాండీ మిషన్ తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



విద్యార్థులు తయారు చేసిన నమూనాలు

విశ్రాంత తపాలా శాఖాధికారికి సన్మానం

కొత్తవంగల్లు(కొడవలూరు),న్యూస్‌టుడే: మండలంలోని కొత్తవంగల్లు గ్రామానికి చెందిన విశ్రాంత తపాలాశాఖాధికారి బుడంపాటి సుబ్రమణ్యం, శర్వాణి దంపతులను శనివారం పదవీ విరమణ సందర్భంగా నార్తురాజుపాళెం వాసవీ క్లబ్ అధ్యక్షులు కొణిజేటి శేషగిరిరావు, ఇందిరావతమ్మ శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం అందించిన సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో కొణిజేటి శ్రీనివాసులు, సుమన్, దగ్గుమాటి వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.


విశ్రాంత తపాలా శాఖాధికారిని సన్మానిస్తున్న కొణిజేటి శేషగిరిరావు

ఐటీ రంగంతోపాటు ఇతర రంగాల్లో ప్రావీణ్యం అవసరం



మాట్లాడుతున్న బహవన్ సైబర్‌టెక్ సంస్థ సీఐఓ శ్రీచంద్రన్

గంగవరం(కోవూరుగ్రామీణం), న్యూస్‌టుడే: ఐటీ రంగంతో పాటు ఐటీకి అనుబంధంగా ఉన్న ఇతర రంగాల్లో ప్రావీణ్యం సాధిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని బహవన్ సైబర్‌టెక్ సంస్థ ఛీఫ్ ఇన్ఫర్మేషన్ అధికారి శ్రీచంద్రన్ తెలిపారు. సీఎస్‌ఈ, ఐసీటీ అకాడమీ ఆధ్వర్యంలో ఏడబ్ల్యూఎస్, ఇండస్ట్రీ ఎక్స్‌పర్టేషన్ అనే అంశంపై బీటెక్ తృతీయ, చివరి సంవత్సర విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. తెలివితేటలు కలిగిన, నైపుణ్యం సంపాదించిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఛైన్నైకి చెందిన వర్చునా పొలారస్ సంస్థ సీనియర్ హెచ్ ఆర్ మేనేజర్ భరత్‌మోహన్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు కాన్ఫిడెన్స్, కమ్యునికేషన్, ఆటిట్యూడ్, ఆప్టిట్యూడ్ బేసిక్స్ అనే ఐదు అంశాల్లో పట్టు సంపాదించి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీటీ సంస్థ రిలేషన్స్ మేనేజర్ శ్రీరామకుమార్, కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారావు, కరస్పాండెంట్ ఎన్ . సుధాకర్‌రెడ్డి, తదితరులు ఐసీటి సంస్థతో ఒప్పంద పత్రంపై సంతకం చేశారు. కార్యక్రమంలో సీఎస్‌ఈ విభాగాధిపతి వై. జాహ్నవి, సమన్వయకర్త మదన్‌కుమార్, ప్లేస్‌మెంట్ అధికారి వై. దినకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్-2 : స్క్రీన్-1 హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-1** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1 -** టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

కోవూరు

మైథిలి- ఒక్కక్షణం
శ్రీనివాస- ఎంసీఏ

బుచ్చిరెడ్డిపాళెం

రాజ్‌కిషోర్.. ఎంసీఏ
జమీలామహల్.. ఒక్కక్షణం
నాజ్.. 2కంట్రీస్

ప్రజాపోరాటాలకు సన్నద్ధం


మాట్లాడుతున్న సీపీఎం నాయకులు భూలోకం కాంతారావు

రెడ్డిగుంట(కొడవలూరు), న్యూస్‌టుడే: ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఎం నాయకులు భూలోకం కాంతారావు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని యల్లాయపాళెం పంచాయతీ పరిధిలోని రెడ్డిగుంట గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 6, 7 తేదీల్లో విడవలూరులో జరిగే సీపీఎం జిల్లా మహాసభలకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు. అనంతరం ఆయన ఇంటింటికీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒకే ఇంట్లో నాలుగైదు కుటుంబాలు ఉంటున్నామని, ఉన్న ఇళ్లు కూడా శిథిలావస్థలో ఉన్నాయని స్థానికులు ఆయన వద్ద వాపోయారు. ఈవిషయమై మండల తహశీల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. లేకపోతే భారీ స్థాయిలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు అశోక్, చౌటూరు శ్రీను, అల్లంపాటి చిట్టిబాబు, కాకి హరి, బెల్లంకొండ వెంకటరమణయ, మహిళా సంఘం నాయకురాలు దేవకుమారి, పద్మమ్మ, శకుంతలమ్మ, పుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కోవూరు

కల్లు గీత కార్మికుడికి చేయూత

విడవలూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన విడవలూరుకు చెందిన కల్లుగీత కార్మికుడు రావుల రామ్మూర్తికి చికిత్స నిమిత్తం జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కోసూరు గోవిందయ్య రూ.10 వేలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు అండగా, వారి అభివృద్ధికి గౌడ సంఘం కృషి చేస్తుందన్నారు. ఆయన వెంట మండల గీత కార్మికుల అధ్యక్షుడు కోసూరు రవి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ తాతా రమణయ్య ఉన్నారు.

పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

నార్తురాజుపాళెం(కొడవలూరు), న్యూస్‌టుడే: రాజ్యాంగబద్ధంగా ప్రజలకు లభించిన పౌర హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మండల తహశీల్దారు షేక్ బషీర్ హెచ్చరించారు. మండలంలోని నార్తురాజుపాళెం దళితవాడలో శనివారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరితో పాటు దళితవర్గాలకు కూడా సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించారన్నారు. వారి హక్కులకు ఎవరైనా భగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన దళితులకు అందేలా మండల అధికారులు కృషిచేయాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని సకాలంలో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రియాంక, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు తువ్వర ప్రవీణ్‌కుమార్, వీఆర్వోలు వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణారావు, వార్డుసభ్యులు వరలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే

వాట్సప్ నెంబర్లు

కోవూరు : 80085 73983	విడవలూరు : 77020 92051
కోవూరు గ్రామీణం : 99517 07279	ఇందుకూరుపేట : 8008370009
కొడవలూరు : 8008573987	బుచ్చిరెడ్డిపాళెం : 7382508020

చెత్తా చెదారం తొలగించారు

పట్టణంలోని దళితవాడ ప్రాంతంలో ఉన్న చెత్త కుండీ నిండిపోయింది. దీంతో చెత్త రహదారిపై పడిపోయింది. దుర్గంధం వెదజల్లుతోంది. దీనిపై ఓ పాఠకుడు వాట్సప్‌లో పంపిన చిత్రం 'మీరూ స్పందించండి' శీర్షికన డిసెంబరు 28న 'ఈనాడు'లో ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ అధికారులు పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సమస్య: పట్టణంలోని పాత వినాయకుని వారి వీధిలో సిమెంటు రోడ్డు కుంగిపోయింది. పాదచారులు, వాహనచోదకులు రోడ్డుపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు అయితే మరీ ఇబ్బందికరంగా ఉంది. రోడ్డుకు మరమ్మతులు చేయాలి.

-శ్రీనివాసులు, స్థానికుడు




సమస్య: పట్టణంలోని దళితవాడ ప్రాంతంలో ఉన్న అడ్డరోడ్డుకు రోడ్డును నిర్మించకపోవడంతో అది గుంతలమయంగా మారి ఉంది. సిమెంటు రోడ్డు నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

-మోహన్, స్థానికుడు



సమస్య: పట్టణంలోని చావడి వీధి పాత ఆంధ్రా బ్యాంకు సమీపంలోని పలు వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం. దీపాలను వెలిగించాలి.

- సునీత, స్థానికురాలు



సమాధానం : పాత వినాయకుని వారి వీధిలో రోడ్డు మరమ్మతులు, దళితవాడలో రోడ్డు నిర్మాణాన్ని పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం. వెలగని వీధి దీపాలను గుర్తించి కొత్తవాటిని ఏర్పాటు చేస్తాం.

- ఎస్‌వీఎస్‌వీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, కోవూరు

కోవూరు, న్యూస్‌టుడే

ఘనంగా రామానుజన్ జయంతి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంలోని వివేకానంద పాఠశాలలో శనివారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఎల్ఎన్ఆర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నజీర్ మాట్లాడుతూ గణితంలో మెలకువలు నేర్చుకుంటే అన్నీ సబ్జెక్టుల కన్నా సులభంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ ఏ.ప్రతాప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుభాషిణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గణిత నమూనాలను తిలకిస్తున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

రాష్ట్ర కబడ్డీ జట్టులో జిల్లా క్రీడాకారుడు

కోవూరు, న్యూస్‌టుడే: తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లోని గచ్చిబౌలీలో డిసెంబరు 31 నుంచి జనవరి అయిదో తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా క్రీడాకారుడు **వి. గోపాల్** రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి లవకుమార్ శనివారం తెలిపారు.



కులం పేరుతో దూషించాడని ఫిర్యాదు

రేబాల(బుచ్చిరెడ్డిపాళెం), న్యూస్‌టుడే: మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ హనుమంతరావుపై శనివారం రాత్రి పోలీసులు కుల దూషణ కేసు నమోదు చేశారు. పాఠశాలలో టీచరుగా రేబాలకు చెందిన పెంచలప్రసాద్ పనిచేస్తున్నారు. ఆయన నెలకిత్రం మానేశారు. తన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని అడిగారు. అయితే కొన్ని ఇచ్చి మరికొన్నింటిని ఇవ్వలేదు. వాటిని ఇవ్వాలని అడగగా కులంపేరుతో దూషించాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశివారెడ్డి తెలిపారు.

సంక్రాంతికైనా జీతాలివ్వండయ్యా!

పోతిరెడ్డిపాళెం(కోవూరుగ్రామీణం), న్యూస్‌టుడే: సంక్రాంతి పండగ చేసుకొనేందుకు మాకు ఇవ్వాల్సిన జీతంలో కొంతైనా ఇవ్వాలని రాష్ట్ర పారిశ్రామిక మంత్రి అమరనాథ్‌రెడ్డిని కోవూరు సహకార చక్కెర కార్మికులు కోరారు. శనివారం నెల్లూరు నగరంలోని జిల్లా తెదేపా పార్టీ కార్యాలయంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో చక్కెర కర్మాగారం నాయకులు మంత్రిని కలిసి విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా కార్మికుల కష్టాలు గుర్తించిన నాయకులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి చక్కెర కార్మికులను ఆదుకోవాలని మంత్రి అమరాథ్‌రెడ్డిని కోరడంతో మంత్రి జీతాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.



మంత్రిని కలిసిన చక్కెర కర్మాగారం కార్మికులు

శారదాకుమారి సేవలు మరువలేనివి

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఇందుకూరుపేట సీడీపీవో సేవలు మరువలేనివని గుంటూరు ఏపీడీ సులోచన పేర్కొన్నారు. ఇందుకూరుపేటలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో శారదాకుమారి పదవీ విరమణ సందర్భంగా శనివారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదీర్ఘకాలం సేవలు అందించి మంచిపేరు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీదేవి, ఈవోపీఆర్డీ జలజాక్షి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీడీపీవోకి సన్మానం

మత్స్యసంపదతో ఆదాయం

కొరుటూరు(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: *మత్స్యసంపద ద్వారా ఆదాయం పొందవచ్చని మత్స్యశాఖాధికారి కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కొరుటూరులో శనివారం చేప పిల్లలు వదిలే కార్యక్రమం జరిగింది. మత్స్యసంపద ద్వారా ఎన్నో కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయన్నారు. మత్స్యసంపదను పెంపొందించి దానిపై ఆధారపడిన వారికి ఉపాధి అందివ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. 50 వేల చేప పిల్లలు విడిచిపెట్టారు. కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ జయరామయ్య , మత్స్య శాకాధికారులు పాల్గొన్నారు.*



చెరువులో చేపపిల్లలు వదులుతున్న ఎఫ్‌డీవో కిరణ్‌కుమార్

పంచాయతీ సమావేశంలో వాగ్వాదం

కోవూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కోవూరులోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ అత్యవసర సమావేశం శనివారం సర్పంచి ఉమ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి ప్రసాద్ అజెండాలోని అంశాలను చదివి వినిపించారు. పందులను అరికట్టేలా తీసుకున్న చర్యలపై సర్పంచి, వార్డు సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. గ్రామంలో ఇంకా మిగిలి ఉన్న పందులను కూడా అరికట్టేలా చర్యలు తీసుకునేలా ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకుని దానిని కూడా ఆమోదించినట్లు కార్యదర్శి తెలిపారు. చెర్లోపాలేనికి వెళ్లే దారిలో రైస్‌మిల్లు నిర్మాణానికి జిల్లా పరిశ్రమల కేంద్రం నుంచి వచ్చిన దరఖాస్తుకు అనుమతి ఇచ్చేందుకు, పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు, శ్మశాన అభివృద్ధి, ఇటీవల బ్లీచింగ్, సున్నంకు ఖర్చు చేసిన నగదు తదితర అంశాలపై ఆమోదించారు. సమావేశంలో ఉపసర్పంచి మల్లారెడ్డి, సభ్యులు అశోక్‌కుమార్, హరి, చక్రవర్తి, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

గంగపట్నం గ్రామ పంచాయతీ కార్యాలయం, ఇందుకూరుపేట మండలం

ఆర్.ఓ.సి. నెం: 1/2017 తేది : 10–12–2017

టెండరు నోటీసు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఇందుకూరుపేట మండలము గంగపట్నం గ్రామ పంచాయతీ ఏరియాలో ఒక సంవత్సరము పాటు అనగా తేది 01-04-2018 నుండి 31-03-2019 వరకు గ్రామ పంచాయతీ నందు వివిధ సేవలు నిర్వహించుటకుగాను గ్రామ పంచాయతీకి సిబ్బందిని ప్రతిరోజు పంపవలెను. సదరు సేవల మీద సిబ్బందిని పంపుటకు ఆసక్తి ఉన్న కాంట్రాక్టరు గ్రామ పంచాయతీ నందు టెండరు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు దాఖలు తేది 18-1-2018 ఉదయం 10.30 గం॥ల నుండి మధ్యాహ్నం 03.00 గం॥ వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం గం. 03.00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో సీల్డు టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు ఈ క్రింది తెలిపిన విధముగా నిర్ణీత ధరవత్తు పంచాయతీ కార్యాలయములో చెల్లించి రశీదు పొంది, టెండర్లు షెడ్యూలును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన నిబంధనలు మరియు వివరములు ఈ కార్యాలయము పనివేళల యందు వచ్చి తెలుసుకొనవచ్చును. షరతులు వర్తించును. పై టెండర్లు ఆమోదము తెలుపుటకు తుది నిర్ణయము పంచాయతీ వారిది. టెండరు తేదీ నాడు ప్రభుత్వము వారు సెలవు దినముగా ప్రకటించిన యెడల మరుసటి రోజు కార్యాలయము పనిచేయు వేళలో స్వీకరించబడును.

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు రూ.
1.	ఎలక్ట్రీషిన్ - 1	100 రూ.
2.	స్వీపర్లు - 2	100 రూ.
3.	గేటువాల్వు ఆపరేటరు - 1	100 రూ.

నకలు పంచాయతీ కార్యాలయము నోటీసు బోర్డు నందు అతికించడమైనది.
నకలు మండల షరిషత్ కార్యాలయము, ఇందుకూరుపేట వారికి సమాచార నిమిత్తము సమర్పించడమైనది.

సం/- **కె.మురళి,** పంచాయతీ కార్యదర్శి, గంగపట్నం గ్రామ పంచాయతీ, ఇందుకూరుపేట మండలం.

నెల్లూరు

చిన్నారులకు దుస్తుల పంపిణీ

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే:నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరంలోని వియాని హోమ్‌లో ఉన్న మానసిక, అనాధ చిన్నారులకు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి విశ్వనాధ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దుస్తులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిన్నారులంతా నూతన సంవత్సరాన్ని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ సీఎంవో శ్రీనివాసులు, ఏఎస్‌వో రమేష్, విఘ్నేష్, కొండాయపాళెం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం. భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

గాయపరిచిన ఘటనపై కేసు

బాలాజీనగర్ క్రైం, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్‌పై దాడిచేసి గాయపరిచిన సంఘటనపై బాలాజీనగర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. ఎస్.ఐ తెలియజేసిన వివరాల మేరకు ఆటో డ్రైవర్ జగదాబి హరీష్ శనివారం రాత్రి ఎన్టీఆర్ నగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం సమీపంలోని రోడ్డులో ఆటోలో స్నేహితునితో కలిసి ఉన్నాడు. అక్కడికి వచ్చిన ముద్దాయి తుమ్మగుంట కుమార్ మినీబైపాస్ వరకు వదలాలని కోరగా హరీష్ నిరాకరించాడు. దీంతో ఆగ్రహించిన కుమార్ హరీష్‌ను కొట్టాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశారు.



వైకుంఠ ద్వారంలో దర్శనమిచ్చిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథుడు

వైకుంఠ ద్వారంలో రంగనాథుని దర్శనం

సాంస్కృతికం, న్యూస్‌టుడే: రంగనాయకుల పేటలోని శ్రీ రంగనాథస్వామి దేవస్థానంలో జరుగుతున్న అధ్యయనోత్సవాల రాపత్తు వేడుకల్లో శనివారం రంగనాథుడు శ్రీదేవి, భూదేవి సమేతంగా వైకుంఠ ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముక్కోటి ద్వాదశి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు రంగనాథుని వైభవాన్ని తిలకించి తరించారు. వైకుంఠ ద్వారంలో స్వామివారికి విశేషంగా ఊంజల్‌సేవను నిర్వహించారు. అనంతరం రాపత్తు మండపంలో జరిగిన ప్రదక్షిణ ఉత్సవంలో ఊరేగారు. దేవస్థానం ప్రధానార్చకులు కిడాంబి జగన్నాథాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా కె. రాధాకృష్ణయ్య కుమారుడు కె. వి. ఎస్. చంద్రశేఖర శర్మ వ్యవహరించారు.

బాలభవన్‌లో నూతన సంవత్సర వేడుకలు



విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్లు బహూకరిస్తున్న బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి

సాంస్కృతికం, న్యూస్‌టుడే: బాలభవన్ ఆధ్వర్యంలో శనివారం కస్తూర్బా కళాక్షేత్రంలోని జేవీవీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు కవితలను వినిపించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకొన్నారు. బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రణికాబద్ధంగా చదువుకుని సమయాన్ని సద్వినియోగం చేసుకుని రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం గతవారం నిర్వహించిన కార్టూన్ల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జమున, తోట సులోచన, సునీల్, శ్యామ్, సుదర్శనమ్మ, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



ఎస్-2 : స్క్రీన్-I హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I -** టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

రమణయ్య.. న్యాయ నిర్ణేత

నాట్యం, సాహిత్యం, సంగీత పోటీల్లో ఆయనే నిర్ణయమే కీలకం ● జిల్లాతో పాటు కడప, చిత్తూరు జిల్లాల్లోనూ గుర్తింపు



డీఎస్పీ రాముడు నుంచి పురస్కారం అందుకుంటూ (పాతచిత్రం)

న్యూస్‌టుడే, నెల్లూరు (బృందావనం)

సంగీతమంటే చెవి కోసుకోని వారుండరు. నృత్యం అంటే తిలకించని వారుండరు. ఒక్కొక్కరికి ఒక్కో కళపై ఆసక్తి ఉంటుంది. నృత్యం, సంగీతం, సాహిత్యం, గానం, ఇలా ఒక్కటి కాదు.. చెప్పుకుంటే పోతే మొత్తం 64 కళలున్నాయి. ప్రతి పోటీలోనూ న్యాయ నిర్ణయం కీలకం. ఇది 65వ కళగా భావించవచ్చు. ఎక్కడైనా సంగీత, సాహిత్య, సాంస్కృతిక పోటీలు నిర్వహించాలంటే ముందుగా న్యాయ నిర్ణేతను ఎంపిక చేసుకుంటారు. ఒక్కో కళకు ఒక్కో నిర్ణేత ఉంటారు. మరి నాలుగైదు పోటీలు నిర్వహించాల్సి వస్తే అందరికీ గుర్తుకు వచ్చేది నెల్లూర నగరానికి చెందిన నాగిశెట్టి వెంకట రమణయ్య. సంగీత, సాహిత్య పోటీల్లోనే కాకుండా దాదాపు అన్ని రకాల కళల్లో న్యాయ నిర్ణయం చేయగల సమర్థుడిగా పేరు పొందారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు.. ఏ జిల్లాలో ఏ పోటీ జరిగినా అక్కడ న్యాయనిర్ణేతగా వెంకట రమణయ్య ఉండటం ప్రత్యేకం.



వెంకట రమణయ్య



బాలుడికి బహుమతిని అందజేస్తూ..

నగరంలోని మూలాపేటకు చెందిన రమణయ్యకు చిన్నప్పటి నుంచే కళలపై మక్కువ ఎక్కువ. వేద సంస్కృత కళాశాలలో ఎంఏ తెలుగు పండిట్ పూర్తిచేశారు. కళారంగంలో భరత నాట్యంలో డిప్లొమో చేసి నృత్యంలో గరురువల వద్దనే మరో గురువుగా ఎదిగారు. రమణయ్యకు కళలపై ఉన్న అంకి భావానికి 1985లో జనవిజ్ఞాన వేదిక ఆయన్ను సైన్స్ కళాజాతలో నాయకుడిగా నియమించింది. దివంగత డాక్టర్ విజయకుమార్ నేతృత్వంలో సాగిన ఈ సైన్స్ జాతాలో రమణయ్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. అదే ఆయన్ను అన్ని కళల్లో ప్రావీణ్యం పొందేలా చేసింది. ప్రజా నాట్యమండలి సైతం ఖమ్మంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో ఆయన తన చాతుర్యాన్ని ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. 1990 నుంచి ఆయన సంగీతం, సాహిత్యం, నృత్యం పోటీల్లో న్యాయనిర్ణేతగా కొనసాగుతున్నారు. ఇప్పటికి దాదాపు 100 కళా సంస్థలకు పైగా వందలాది కార్యక్రమాలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఓ వైపు న్యాయ నిర్ణేతగా రాణిస్తూనే.. మరోవైపు శిష్యులకు భరతనాట్యం నేర్పుతున్నారు. జిల్లా కలెక్టర్ల నుంచి మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేల నుంచి సన్మానాలు, పురస్కారాలు అందుకున్న రమణయ్య.. కడప జిల్లా బద్వేలుకు చెందిన శ్రీ భావనా ఆర్ట్స్ ద్వారా నృత్య శిరోమణి పురస్కారం పొందారు.

◆ **కళారంగానికి తన వంతు సేవగా :** కళలపై అంకితభావంతో మూలాపేటలో దాదాపు 15 ఏళ్లుగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నారు. సినీ గాయకులు ఎస్పీ బాలసుబ్రమణ్యం తండ్రి దివంగత పండితారాధ్యుల సాంబమూర్తి స్థాపించన భిక్షాటన పూర్వక త్యాగరాజస్వామి స్మరణ ఉత్సవాల్లో సైతం తన శిష్యుల ద్వారా సహాయ, సహకారాలను అందిస్తున్నారు. సేవా, నాట్య రంగాల్లో సేవలందిస్తున్న రమణయ్య నుంచి నృత్యం నేర్చుకున్న వారెందరో నేడు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. రమణయ్య ఇటు సంగీత, సాహిత్య, కవితలు, గేయ రచనలు, వక్తృత్వం, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో తన ప్రావీణ్యాన్ని చూపుతూ మంచి న్యాయనిర్ణేతగా జిల్లా, ఇతర జిల్లాల్లో గుర్తింపు తెచ్చుకొని ముందుకు సాగుతున్నారు. కళలకు తన జీవితం అంకితమని, భరత నాట్యం, సాహిత్యం తదితరాలను వీలైనంత మందికి నేర్పుతున్నానని వెంకట రమణయ్య 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

వేడుకల్లో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించి ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ధర్మారావు పేర్కొన్నారు. ముంబయిలోని ఓ పబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంతో నెల్లూరులో ఆ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకొని నగరంలోని హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. నగర వ్యాప్తంగా ఉన్న పలు హోటళ్లను పరిశీలన చేపట్టారు. అగ్ని ప్రమాదాలు నివారించే పరికరాలు, అత్యవసరంగా వెళ్లేందుకు ఉండాల్సిన దారులు(ఎక్సిట్స్), తదితరాలపై ఆరా తీశారు. గ్యాస్ కనెక్షన్లు ఎక్కడ ఉన్నాయి, అగ్నికి ఆహుతయ్యే వస్తువులు ఏయే ఉన్నాయో అధికారులు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో ధర్మారావు మాట్లాడుతూ ప్రతి హోటల్ అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. లేదంటే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవల్సిన చర్యలు గురించి యజమానులకు వివరించారు.



పరికరాల పనితీరును వివరిస్తున్న డీఎఫ్‌వో ధర్మారావు

యువకుల హడావుడి వద్దు.. : ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటున్న యువకులు హడావుడి చేయొద్దని డీఎఫ్‌వో కోరారు. కేక్‌లు కోసే సమయంలో స్ప్రేలు వాడుతున్నారని, ఇవి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. స్ప్రేకు అగ్ని తగిలితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. ఇళ్లల్లో టపాసులు కాల్చకూడదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో నిర్వహిస్తే బాగుంటుందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఎఫ్‌వో శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు చేరువగా బీఎస్ఎన్ఎల్ పథకాలు

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: వినియోగదారులకు మరింత చేరువయ్యేలా బీఎస్ఎన్ఎల్ సరికొత్త పథకాలు అందుబాటులోకి వస్తున్నాయని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని ఆసంస్థ జిల్లా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రవిబాబు తెలిపారు. శనివారం నగరంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, ఎఫ్‌టీటీహెచ్ కొత్తు కనెక్షన్లకు జులై 2018 వరకు ఇన్‌స్టలేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. వినియోగదారుల నిమిత్తం బీఎస్ఎన్ఎల్ అసీమ్‌ప్లాన్, ఎల్ఎఫ్ఎంటీ, ప్లాన్ 429, ప్లాన్ 485, ప్లాన్666 తదితర ఎన్నో ప్లాన్లను సరికొత్తగా ప్రవేశ పెట్టిందన్నారు.



మాట్లాడుతున్న డీఆర్వో వెంకటసుబ్బయ్య

విపత్తులపై మహిళలకు అవగాహన అవసరం : డీఆర్వో

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో మహిళా మరణాలను తగ్గించేందుకు యూనిసెఫ్ సహకారంతో రాష్ట్ర విపత్తుల సంస్థ, క్యాడ్మే సంస్థల సౌజన్యంతో పొదుపు మహిళలకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని డీఆర్వో వెంకట సుబ్బయ్య అన్నారు. ఈమేరకు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఆర్ఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో, జిల్లా విపత్తుల సంస్థ పర్యవేక్షణలో పొదుపు మహిళలకు విపత్తులను ఎదుర్కోవడంలో మెలకువలు అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. దీన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా విపత్తు నివారణా సంస్థ మేనేజరు వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు వి. రవీంద్ర చౌదరి, గంగిరెడ్డి, రిసోర్స్ పర్సన్‌లు ఎం. రాజారెడ్డి, సుందరరాజ్, లక్షణనంద తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు


పోలీసుల అదుపులో ఇసుక ట్రాక్టర్లు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: నగరంలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎదుట భారీగా ఇసుక ట్రాక్టర్లు చేరుకున్నాయి. నిబంధనలు అతిక్రమించి నగరంలో తిరుగుతున్న పలు ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాటిని ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్ బయట నిల్చుకున్నారు. దీంతో యజమానులు స్టేషన్ వద్ద భారీగా చేరుకున్నారు. ఈ విషయంపై ట్రాఫిక్ పోలీసులను సంప్రదించగా ఎవరూ అందుబాటులోకి రాలేదు.


స్టేషన్ బయట ఇసుక ట్రాక్టర్లు

నేడు శ్రీ హయగ్రీవస్వామి ఆరాధన-తీర్థగోష్ఠి

సాంస్కృతికం, న్యూస్‌టుడే: పరకాల మఠం పీఠాధిపతి బ్రహ్మతంత్ర స్వతంత్ర పరకాల మహాదేశికుల జీయర్ స్వామి ఆదివారం నెల్లూరులోని వేదాంత దేశికర్ దేవస్థానానికి విచ్చేస్తున్నారని ఆ దేవస్థానం ధర్మకర్తలు కె.బాలాజీ, కేసీ వరదరాజన్‌లు తెలిపారు. శ్రీ పరకాల మఠం ప్రధాన ఆరాధన దైవంగా ఉన్న శ్రీ హయగ్రీవ స్వామివారి ఆరాధన, తీర్థగోష్ఠి ఆదివారం ఉదయం 8 గంటల నుంచి రంగనాయకులపేటలోని వేదాంత దేశికర్ దేవస్థానంలో ఆ పీఠాధిపతి ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. సాక్షాత్తు స్వరస్వతిదేవి పూజించిన శ్రీ హయగ్రీవ స్వామి విగ్రహం పీఠం ఆరాధన దైవంగా పూజలు అందుకుంటుందన్నారు. ఆ విగ్రహాన్ని తిలకించి ఆరాధించుకునే అవకాశాన్ని నెల్లూరు ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


శ్రీ హయగ్రీవస్వామి

భర్తపై వేధింపుల కేసు నమోదు

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: భర్త తలపుల శ్రీనివాసకుమార్ తమను అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నట్లు వెంకటేశ్వరపురం గాంధీ గిరిజన కాలనీకి చెందిన భార్య సుష్మ మూడో నగర పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో 2010లో తమకు పెళ్లయిందని, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపింది. రెండు నెలలు సజావుగా ఉన్న భర్త అనంతరం మద్యానికి బానిసై వేధింపులకు గురిచేసేవారని వివరించింది. ఈక్రమంలో ఈనెల ఏడో తేదీన సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ వద్ద ఉన్న తమను ఇబ్బందులకు గురిచేసినట్లు పేర్కొంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.







చెత్త వాహనం కాదు..
కాలుష్య వాహనం

ఈ ఆటోను పరిశీలించండి.. చెత్త ఆటో కాదు.. పొగ జిమ్ముతూ వెళ్లే ఆటో. నగరపాలక సంస్థకు చెందిన ఈ ఆటో రోడ్డు మొత్తం గాలి కాలుష్యం చేస్తోంది. ఆటో వెళ్తున్న రోడ్డుపై వెళ్లాలంటేనే ముఖాన్ని వస్త్రంతో దాచుకోవాల్సిన పరిస్థితి. ఒకటే పొగ, అందులో నుంచి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో అటుగా వెళ్లే ప్రతిఒక్కరూ ముక్కుపట్టుకొని వెళుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (వీఆర్సీ సెంటరు)


రోడ్డులో పొగ జిమ్ముతూ వెళ్తున్న ఆటో

యువతి పరారీపై కేసు నమోదు

బాలాజీనగర్ క్రైం, న్యూస్‌టుడే: బాలాజీనగర్‌కు చెందిన యవతి నక్రిదీన్ తండ్రి మందలించిన కారణంగా ఇంట్లో నుంచి శుక్రవారం తెల్లవారు జామున పరారైందని బాలాజీనగర్‌లోని పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదు చేశామని ఎస్.ఐ రమేష్‌బాబు తెలిపారు. స్నేహితులు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదని తండ్రి తెలిపారని కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడి అరెస్టు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: వాహబ్‌పేటలోని జగన్స్ కళాశాలలో చదవుతున్న బాలికను అదే కళాశాలలో చదువుతున్న సురేష్ మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేశాడని ఆ బాలిక తల్లి నాలుగోనగర పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ సుధాకర్ రెడ్డి నిందితులను అరెస్టుచేశారని నగర డీఎస్పీ రామకృష్ణ శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కలిగిరి మండలం తూర్పుదూబగుంట గ్రామానికి ఎందిన వీరంరెడ్డి సురేష్ బాలికకు మాయమాటలు చెప్పి హాస్టల్‌నుంచి ఖాళీ చేయించి తన గదికి తీసుకెళ్లాడని తెలిపారు. అనంతరం ఆ బాలిక తల్లి, మేనమామ సహాయంతో వివాహం చేసుకున్నాడని చెప్పారు. తరువాత హైదరాబాదు తీసుకెళ్లాడని తెలిపారు. ఈనెల 25న నెల్లూరుకు తీసుకొచ్చి ఆర్టీసీ బస్టాండ్‌లో వద్ద వదిలి వెళ్లాడని తెలిపారు. నిందితులను ఆత్మకూరు బస్టాండులో శుక్రవారం రాత్రి పట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏకధాటిగా విష్ణుసహస్రనామం

నెల్లూరు, జడ్పీ (న్యూస్‌టుడే): ముక్కోటి ఏకాదశి, ద్వాదశి పర్వదినాల సందర్భంగా నగరంలోని మూలాపేట ఈఎస్‌ఆర్‌ఎం హైస్కూలు ఎదురుగా గల గోశాలలో విష్ణుసహస్రనామ పారాయణం విజయవంతంగా నిర్వహించారు. శనివారం స్వామికి అభిషేకాలు నిర్వహించి సంతర్పణలు ఇచ్చారు. ఈ సందర్భంగా నారాయణ నామాన్ని మించిన నామమే లేదని గోస్వామి భక్తులకు తమ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.


విష్ణుసహస్రనామ పారాయణం చేస్తున్న దృశ్యం

విద్యార్థుల్లో వెలుగులు తేవాలి

నెల్లూరు(విద్య): నూతన సంవత్సరం విద్యార్థుల్లో వెలుగులు తేవాలని మైథిలి పాఠశాల వ్యవస్థాపకుడు బి.మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చంద్రమౌళీనగర్‌లోని మైథిలి స్కూల్లో విద్యార్థులతో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.







జన్మభూమి - మాఊరును విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న కలెక్టర్ ముత్యాలరాజు

వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత జిల్లా అధికారులందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు పేర్కొన్నారు. శనివారం పొదలకూరురోడ్డులోని కొత్త జెడ్పీహాల్లో ఆయన జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షాసమావేశంలో ప్రసంగించారు. గ్రామాల్లో పర్యటించాల్సిన సంచార బృందాలు నిర్వర్తించ వలసిన విధులను వారికి వివరించారు. వివిధ శాఖలు లబ్ధిదారులకు చేయవలసిన పనులను అడిగి తెలుసుకున్నారు. ఓడీఎఫ్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తు రూపొందించిన పాటలు, ప్రతిజ్ఞలను ప్రజలకు వినిపించాలన్నారు. జన్మభూమిలో చేపట్టాల్సిన ప్రతి పనిని క్రమం తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, హౌసింగ్ పీడీ రామచంద్రారెడ్డి, ఐసీడీఎస్ పీడీ ప్రశాంతి, డ్వామా పీడీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పక్షుల పండుగ గోడపత్రికల ఆవిష్కరణ

వ్యవసాయం, న్యూస్‌టుడే: పర్యటక రంగాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.. జనవరి 7 నుంచి 9వ తేదీ వరకు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో పక్షుళ పండుగ వివరాలు తెలిపే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగ నిర్వహణకు ప్రభుత్వం రూ.6కోట్లు విడుదల చేసిందన్నారు. అనంతరం పక్షుల పండుగ ఆహ్వానపత్రికను జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు మంత్రికి అందించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పాశం సునీల్‌కుమార్, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కురుగుండ్ల రామకృష్ణ, మాజీ మంత్రి పరసారత్నం, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రికార్డుస్థాయిలో సభ్యత్వం చేర్పించండి

యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి వరప్రసాద్


దరఖాస్తూలు విడుదల చేస్తున్న కాంగ్రెస్ నేతలు

నెల్లూరు(జడ్పీ,న్యూస్‌టుడే): జిల్లాలోని యువత కాంగ్రెస్ వైపు మరలేలా అంతా కృషిచేయండి.. పార్టీ సభ్యత్వ నమోదు రికార్డుస్థాయిలో చేయించాలని యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పనబాక కృష్ణయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లాలోని 46 మండలాల యువజన కాంగ్రెస్ ప్రధాన నేతలతో పాటు జిల్లా ప్రధాన నేతలు కదలి వచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. ఎందరో త్యాగధనులు ఇందులో పనిచేశారన్నారు. ఇలాంటి పార్టీలో సభ్యత్వం కోసం యువత ముందుకు రావాలని కోరారు. జనవరి 5న యువజన కాంగ్రెస్‌కు సంబంధించిన ఎన్నికల ప్రక్రియను ప్రకటిస్తారని చెప్పారు. జిల్లా నుంచి 50 వేల మంది సభ్యులను నమోదు చేయాలని లక్ష్యంతో ముందుకు వెళ్ళాలని పిలుపు నిచ్చారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను విడుదల చేశారు. పనబాక మాట్లాడుతూ జిల్లాలో మంచి నాయకత్వ పటిమ కలిగిన యువకులు ఉన్నారన్నారు. యువజన కాంగ్రెస్ నుంచే రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన ఘనత దక్కించుకోవచ్చని వివరించారు. అంతకు ముందు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఉడతా వెంకట్రావ్ యాదవ్, సీనియర్ నేతలు సీవి శేషారెడ్డి, చెవూరు దేవకుమార్‌రెడ్డి, చెంచలబాబు యాదవ్, రఘురామ్ ముదిరాజ్, పత్తి సీతరాంబాబు,బాలసుధాకర్,శివాచార్య,శివప్రసాద్,కేశవ నారాయణ, ఫయాజ్, ఆసీఫ్, ముమిత్‌షా, రవి, కావలి రమేష్‌రెడ్డి, రమణయ్య, సునీల్, తిరుపతయ్య, ఎమ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కందుకూరి షాపింగ్ మాల్‌లో లక్కీడ్రా

వ్యవసాయం, న్యూస్‌టుడే: నగరంలోని కందుకూరి షాపింగ్‌మాల్‌లో క్రిస్మస్, న్యూయిర్, సంక్రాంతి పండుగల సందర్భంగా నిర్వహించిన ఐదు వారాలు ఐదు బంగారు నెక్లెస్‌లు లక్కీడ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి సేల్స్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ క్రిష్ణమోహన్‌రెడ్డి లక్కీడ్రా తీశారు. ఈ డ్రాలో సీహెచ్ ఉదయ్‌కుమార్ విజేతగా నిలిచారు. ఆయన రెండో లక్కీడ్రా విజేత రమకు బంగారు నెక్లెస్ బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆషాపింగ్ మాల్ అధినేత ఐవీ విజయభాస్కర్‌రావు మాట్లాడుతూ పండుగలకు సరికొత్త వస్త్రాల స్టాకుతో ఆహ్వానం పలుకుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీటీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


విజేతను ప్రకటిస్తున్న క్రిష్ణమోహన్‌రెడ్డి తదితరులు

శుభమస్తు క్రిస్మస్, సంక్రాంతి డ్రా

నెల్లూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: నెల్లూరు వీఆర్సీ కూడలి వద్ద గల శుభమస్తు షాపింగ్‌మాల్‌లో శనివారం రాత్రి క్రిస్మస్, సంక్రాంతి పండగల సందర్భంగా నిర్వహించిన హ్యుందాయ్ కార్ మూడో లక్కీడ్రాలో నెల్లూరు జిల్లా కంటేపల్లికి చెందిన సీహెచ్. సరస్వతి విజేతగా నిలిచారు. ఈ లక్కీడ్రాను నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు సంయుక్తంగా తీసి విజేతను ప్రకటించారు. పట్టుచీర లక్కీడ్రా విజేతగా ముత్తుకూరుకు చెందిన ఎ.సుబ్రమణ్యాం నిలిచారు. ఈ డ్రాను నగర కార్పొరేటర్లు పిట్టి సత్యనాగేశ్వరరావు, దాసరి రాజేష్‌లు తీసి విజేతను ప్రకటించారు. ఈ సందర్భంగా షాపింగ్‌మాల్ అధినేత బయ్యా శ్రీనివాసులు, బయ్యా రవికుమార్‌లు మాట్లాడుతూ రెండు పండుగల దృష్ట్యా వినియోగదారులకు పలు బహుమతులు, రాయితీలు ఇస్తున్నామన్నారు.


విజేతను ప్రకటిస్తున్న మేయర్, నుడా ఛైర్మన్

నెల్లూరుకు మూడో స్థానం

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే : విశాఖ పట్నంలో జరుగుతున్న చిత్తరంజన్ హాకీ పోటీల్లో నెల్లూరు జట్టుకు మూడో స్థానం దక్కింది. కొన్ని రోజుల నుంచి హాకీ టోర్నమెంటు జరుగుతోంది. శనివారం వైజాగ్ ఫ్రెండ్స్ హాకీ అసోసియేషన్, నెల్లూరు రైజింగ్‌స్టార్స్ హాకీక్లబ్ జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ పోటీలో నెల్లూరు జట్టు మూడోస్థానాన్ని సాధించింది. జట్టులోని పెంచల్ 7 గోల్స్‌తో బెస్ట్‌ప్లేయర్ అవార్డును అందుకున్నారు. భానుప్రకాష్ 4 గోల్స్ సాధించారు. జట్టు కెప్టెన్‌గా మల్లికార్జున్, మేనేజరుగా మైనుద్దీల్ వ్యవహరించారు.

మూడోస్థానం సాధించిన నెల్లూరు రైజింగ్‌స్టార్స్ హాకీక్లబ్ జట్టు



2 నుంచి జన్మభూమి క్రీడాపోటీలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జనవరి 2వ తేదీ నుంచి గ్రామ పంచాయతీ స్థాయిలో విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2న వాలీబాల్, క్యారమ్స్, తొక్కుడుబిళ్ల, 3న కబడ్డీ, గోలీలాట, తాడాట, 4న ఖోఖో, కోతికొమ్మచ్చి, త్రోబాల్, 5న అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించాలన్నారు. ఇందులో గెలుపొందిన వారికి మండల స్థాయిలో 6న కబడ్డీ, 7న 5కే రన్, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10వతేదీన అథ్లెటిక్స్ నిర్వహించాలని తెలిపారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దీన్ని గమనించాలని తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00	పోవే..పోరా రిపీట్
12:00	ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00	పటాస్ పంచెస్ రిపీట్
03:00	క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00	పటాస్ రిపీట్
05:00	సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30	పటాస్ పంచెస్ రిపీట్
08:30	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30	నా షో నా ఇష్టం రిపీట్
10:30	సినిమా చూపిస్త మావ రిపీట్
11:30	పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, **ఉ.8:30 వావ్ ఏమి రుచి** - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, **ఉ.9.30: గోరు ముద్దలు** - సూజీ & బ్రెడ్ పిజ్జా, **ఉ.9.45: మమ్మీస్ కిచెన్** - కోకోనట్ కాజు మైసూర్ పాక్, **ఉ.11.00: బాబాయ్ హోటల్** - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, **ఉ.11.30: షాహీ దక్కని** - తుటక్ & తల్వా మూర్గ్, **మ.12.00, రా.8.30: సూపర్ భీమ్** - గేమ్ షో, **మ.1.00, సా.5.30: అతిథి** - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా షెఫ్** - పొటాటో వీల్స్, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, **మ.2.45: పదండి విందుకు** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్)** - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, **సా.3.30: కారాలు, పొడులు** - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, **సా.4.30: షాహీ దక్కని** - తుటక్ & తల్వా మూర్గ్, **రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - ఖీమ సమోసా, **రా.7.45: డైట్ మెనూ** - మష్రూమ్ ఆమ్లెట్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో** - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారాస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

Star Movies: **ఉదయం:** 06-16 పెర్సి జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

Sony PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, **మధ్యాహ్నం:** 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, **రాత్రి:** 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, **మధ్యాహ్నం:** 01-35 హౌజ్‌ఫుల్ 2, **సాయంత్రం:** 05-00 సన్ ఆఫ్ సర్దార్, **రాత్రి:** 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

చిన్నారులకు దుస్తుల పంపిణీ

నెల్లూరు(విద్య) :నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరంలోని వియాని హోమ్‌లో ఉన్న మానసిక, అనాథ చిన్నారులకు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి విశ్వనాథ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దుస్తులు పంపిణీచేశారు. నూతన సంవత్సరాన్ని సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ సీఎంవో శ్రీనివాసులు, ఏఎస్‌వో రమేష్, విఘ్నేష్, కొండాయపాళెం స్కూల్ హెచ్ఎం. ఎం. భాస్కర్ రావు పాల్గొన్నారు.

గాయపరిచిన ఘటనపై కేసు

బాలాజీనగర్ క్రైం, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడిచేసిన ఘటన శనివారం జరిగింది. ఆటో డ్రైవర్ జగదాబి హరీష్ శనివారం రాత్రి ఎన్టీఆర్ నగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం సమీపంలోని రోడ్డులో ఆటోలో స్నేహితునితో కలిసి ఉన్నాడు. అక్కడికి వచ్చిన ముద్దాయి తుమ్మగుంట కుమార్ మినీబైపాస్ వరకు వదలాలని కోరగా హరీష్ నిరాకరించాడు. దీంతో ఆగ్రహించిన కుమార్ హరీష్‌ను కొట్టాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశారు.



వైకుంఠ ద్వారంలో దర్శనమిచ్చిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథుడు

వైకుంఠ ద్వారంలో రంగనాథుని దర్శనం

సాంస్కృతికం, న్యూస్‌టుడే: *రంగనాయకుల పేటలోని శ్రీ రంగనాథస్వామి దేవస్థానంలో జరుగుతున్న అధ్యయనోత్సవాల రాపత్తు వేడుకల్లో శనివారం రంగనాథుడు శ్రీదేవి, భూదేవి సమేతంగా వైకుంఠ ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముక్కోటి ద్వాదశి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు రంగనాథుని వైభవాన్ని తిలకించి తరించారు. వైకుంఠ ద్వారంలో స్వామివారికి విశేషంగా ఊంజల్‌సేవను నిర్వహించారు. అనంతరం రాపత్తు మండపంలో జరిగిన ప్రదక్షిణ ఉత్సవంలో ఊరేగారు. దేవస్థానం ప్రధానార్చకులు కిడాంబి జగన్నాథాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా కె. రాధాకృష్ణయ్య కుమారుడు కె. వి. ఎస్. చంద్రశేఖర శర్మ వ్యవహరించారు.*

బాలభవన్‌లో నూతన సంవత్సర వేడుకలు



విజేతలకు బహుమతులు, సర్టిఫికేట్లు బహూకరిస్తున్న బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి

సాంస్కృతికం, న్యూస్‌టుడే: *బాలభవన్ ఆధ్వర్యంలో శనివారం కస్తూర్బా కళాక్షేత్రంలోని జేవీవీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు కవితలను వినిపించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకొన్నారు. బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రణాళికాబద్ధంగా చదువుకుని సమయాన్ని సద్వినియోగం చేసుకుని రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం గతవారం నిర్వహించిన కార్టూన్ల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జమున, తోట సులోచన, సునీల్, శ్యామ్, సుదర్శనమ్మ, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.*



ఎస్-2 : స్క్రీన్-1 హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-1** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1 -** టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

రమణయ్య.. న్యాయ నిర్ణేత

నాట్యం, సాహిత్యం, సంగీత పోటీల్లో ఆయనే నిర్ణయమే కీలకం ● జిల్లాతో పాటు కడప, చిత్తూరు జిల్లాల్లోనూ గుర్తింపు

న్యూస్‌టుడే, నెల్లూరు (బృందావనం)

సంగీతమంటే చెవి కోసుకోని వారుండరు. నృత్యం అంటే తిలకించని వారుండరు. ఒక్కొక్కరికి ఒక్కో కళపై ఆసక్తి ఉంటుంది. నృత్యం, సంగీతం, సాహిత్యం, గానం, ఇలా ఒక్కటి కాదు.. చెప్పుకుంటే పోతే మొత్తం 64 కళలున్నాయి. ప్రతి పోటీలోనూ న్యాయ నిర్ణయం కీలకం. ఇది 65వ కళగా భావించవచ్చు. ఎక్కడైనా సంగీత, సాహిత్య, సాంస్కృతిక పోటీలు నిర్వహించాలంటే ముందుగా న్యాయ నిర్ణేతను ఎంపిక చేసుకుంటారు. ఒక్కో కళకు ఒక్కో నిర్ణేత ఉంటారు. మరి నాలుగైదు పోటీలు నిర్వహించాల్సి వస్తే అందరికీ గుర్తుకు వచ్చేది నెల్లూర నగరానికి చెందిన నాగిశెట్టి వెంకట రమణయ్య. సంగీత, సాహిత్య పోటీల్లోనే కాకుండా దాదాపు అన్ని రకాల కళల్లో న్యాయ నిర్ణయం చేయగల సమర్థుడిగా పేరు పొందారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు.. ఏ జిల్లాలో ఏ పోటీ జరిగినా అక్కడ న్యాయనిర్ణేతగా వెంకట రమణయ్య ఉండటం ప్రత్యేకం.



వెంకట రమణయ్య

నగరంలోని మూలాపేటకు చెందిన రమణయ్యకు చిన్నప్పటి నుంచే కళలపై మక్కువ ఎక్కువ. వేద సంస్కృత కళాశాలలో ఎంఏ తెలుగు పండిట్ పూర్తిచేశారు. కళారంగంలో భరత నాట్యంలో డిప్లొమో చేసి నృత్యంలో గరురువల వద్దనే మరో గురువుగా ఎదిగారు. రమణయ్యకు కళలపై ఉన్న అంకి భావానికి 1985లో జనవిజ్ఞాన వేదిక ఆయన్ను సైన్స్ కళాజాతలో నాయకుడిగా నియమించింది. దివంగత డాక్టర్ విజయకుమార్ నేతృత్వంలో సాగిన ఈ సైన్స్ జాతాలో రమణయ్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. అదే ఆయన్ను అన్ని కళల్లో ప్రావీణ్యం పొందేలా చేసింది. ప్రజా నాట్యమండలి సైతం ఖమ్మంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో ఆయన తన చాతుర్యాన్ని ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. 1990 నుంచి ఆయన సంగీతం, సాహిత్యం, నృత్యం పోటీల్లో న్యాయనిర్ణేతగా కొనసాగుతున్నారు. ఇప్పటికి దాదాపు 100 కళా సంస్థలకు పైగా వందలాది కార్యక్రమాలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఓ వైపు న్యాయ నిర్ణేతగా రాణిస్తూనే.. మరోవైపు శిష్యులకు భరతనాట్యం నేర్పుతున్నారు. జిల్లా కలెక్టర్ల నుంచి మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేల నుంచి సన్మానాలు, పురస్కారాలు అందుకున్న రమణయ్య.. కడప జిల్లా బద్వేలుకు చెందిన శ్రీ భావనా ఆర్ట్స్ ద్వారా నృత్య శిరోమణి పురస్కారం పొందారు.



బాలుడికి బహుమతిని అందజేస్తూ..



డీఎస్పీ రాముడు నుంచి పురస్కారం అందుకుంటూ (పాతచిత్రం)

◆ **కళారంగానికి తన వంతు సేవగా :** కళలపై అంకితభావంతో మూలాపేటలో దాదాపు 15 ఏళ్లుగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నారు. సినీ గాయకులు ఎస్పీ బాలసుబ్రమణ్యం తండ్రి దివంగత పండితారాధ్యుల సాంబమూర్తి స్థాపించన భిక్షాటన పూర్వక త్యాగరాజస్వామి స్మరణ ఉత్సవాల్లో సైతం తన శిష్యుల ద్వారా సహాయ, సహకారాలను అందిస్తున్నారు. సేవా, నాట్య రంగాల్లో సేవలందిస్తున్న రమణయ్య నుంచి నృత్యం నేర్చుకున్న వారెందరో నేడు దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. రమణయ్య ఇటు సంగీత, సాహిత్య, కవితలు, గేయ రచనలు, వక్తృత్వం, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో తన ప్రావీణ్యాన్ని చూపుతూ మంచి న్యాయనిర్ణేతగా జిల్లా, ఇతర జిల్లాల్లో గుర్తింపు తెచ్చుకొని ముందుకు సాగుతున్నారు. కళలకు తన జీవితం అంకితమని, భరత నాట్యం, సాహిత్యం తదితరాలను వీలైనంత మందికి నేర్పుతున్నానని వెంకట రమణయ్య 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

వేడుకల్లో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించి ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ధర్మారావు పేర్కొన్నారు. ముంబయిలోని ఓ పబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంతో నెల్లూరులో ఆ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకొని నగరంలోని హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. నగర వ్యాప్తంగా ఉన్న పలు హోటళ్లను పరిశీలన చేపట్టారు. అగ్ని ప్రమాదాలు నివారించే పరికరాలు, అత్యవసరంగా వెళ్లేందుకు ఉండాల్సిన దారులు(ఎక్సిట్స్), తదితరాలపై ఆరా తీశారు. గ్యాస్ కనెక్షన్లు ఎక్కడ ఉన్నాయి, అగ్నికి ఆహుతయ్యే వస్తువులు ఏయే ఉన్నాయో అధికారులు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో ధర్మారావు మాట్లాడుతూ ప్రతి హోటల్ అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. లేదంటే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవల్సిన చర్యలు గురించి యజమానులకు వివరించారు.



పరికరాల పనితీరును వివరిస్తున్న డీఎఫ్‌వో ధర్మారావు

యువకుల హడావుడి వద్దు.. : ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటున్న యువకులు హడావుడి చేయొద్దని డీఎఫ్‌వో కోరారు. కేక్‌లు కోసే సమయంలో స్ప్రేలు వాడుతున్నారని, ఇవి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. స్ప్రేకు అగ్ని తగిలితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. ఇళ్లల్లో టపాసులు కాల్చకూడదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో నిర్వహిస్తే బాగుంటుందని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఎఫ్‌వో శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు చేరువగా బీఎస్ఎన్ఎల్ పథకాలు

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: వినియోగదారులకు మరింత చేరువయ్యేలా బీఎస్ఎన్ఎల్ సరికొత్త పథకాలు అందుబాటులోకి వస్తున్నాయని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని ఆసంస్థ జిల్లా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రవిబాబు తెలిపారు. శనివారం నగరంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, ఎఫ్‌టీటీహెచ్ కొత్త కనెక్షన్లకు జులై 2018 వరకు ఇన్‌స్టలేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. వినియోగదారుల నిమిత్తం బీఎస్ఎన్ఎల్ అసీమ్‌ప్లాన్, ఎల్ఎఫ్ఎంటీ, ప్లాన్ 429, ప్లాన్ 485, ప్లాన్666 తదితర ఎన్నో ప్లాన్లను సరికొత్తగా ప్రవేశ పెట్టిందన్నారు.



మాట్లాడుతున్న డీఆర్వో వెంకటసుబ్బయ్య

విపత్తులపై మహిళలకు అవగాహన అవసరం : డీఆర్వో

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో మహిళా మరణాలను తగ్గించేందుకు యూనిసెఫ్ సహకారంతో రాష్ట్ర విపత్తుల సంస్థ, క్యాడ్మే సంస్థల సౌజన్యంతో పొదుపు మహిళలకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని డీఆర్వో వెంకట సుబ్బయ్య అన్నారు. ఈమేరకు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఆర్ఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో, జిల్లా విపత్తుల సంస్థ పర్యవేక్షణలో పొదుపు మహిళలకు విపత్తులను ఎదుర్కోవడంలో మెలకువలు అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. దీన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా విపత్తు నివారణా సంస్థ మేనేజరు వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు వి. రవీంద్ర చౌదరి, గంగిరెడ్డి, రిసోర్స్ పర్సన్‌లు ఎం. రాజారెడ్డి, సుందరరాజ్, లక్షణనంద తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు గ్రామీణం

పదోతరగతి విద్యార్థులకు సామగ్రి పంపిణీ

ములుముడి(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం ములుముడి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఇందుకూరి ప్రభాకర్ రెడ్డి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శీనయ్య, ధీరజ్, మస్తాన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వావిలేటిపాడుకు నగర రూపు


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రంగమయూర్‌రెడ్డి

వావిలేటిపాడు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం 12వ డివిజన్ పరిధిలోని వావిలేటిపాడు ప్రాంతానికి నగర రూపును తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆ డివిజన్ కార్పొరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి తెలిపారు. వావిలేటిపాడు గ్రామంలోని అరుంధతీయ వాడలో శనివారం కాలువల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రంగమయూర్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో ఉన్న ప్రత్యేక వసతులను వావిలేటిపాడులోనూ కల్పించి.. నగరంలా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఇందుకు ప్రజలు తనకు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ నాయకులు నాశిన శ్రీనివాసులుగౌడ్, అధ్యక్షుడు వెంకటరమణయ్య, నాయకులు విజయభాస్కర్, గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వలస కూలీలకు ప్రత్యేక కాలనీ అవసరం

గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి


డిమ్మారెడ్డి గుంట ప్రాంతంలో పర్యటిస్తున్న గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు(ఇరిగేషన్) న్యూస్‌టుడే: వలస కూలీలకు ప్రత్యేక కాలనీ అవసరమని .. శ్రీకాకుళం వాసులకు ప్రత్యేక కాలనీ కోసం తన వంత కృషి చేస్తానని గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం 22డివిజన్ ఉమ్మారెడ్డి గుంట ప్రాంతంలో మన ఎమ్మెల్యే మన ఇంటికి కార్యక్రమంలో కోటంరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి అక్కడ వారు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రధాన సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు.

సంచార జాతులకు టీకాలపై అవగాహన

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలోని బీవీనగర్ శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న సంచార జాతులకు ఇంటిగ్రేటెడ్ ఉమన్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించారు. చిన్నారులు సమయానికి తగ్గట్టు వేయాల్సిన టీకాలను గురించి వివరించారు. సంచార జాతులు ఎక్కువగా ఒకే ప్రాంతంలో ఉండకపోవడంతో.. చాలా వరకూ వారికి ప్రభుత్వ ఆరోగ్య పథకాలు తెలియడం లేదన్నారు. ఈ క్రమంలో తమ సంస్థ తరఫున ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాడ్ ఫాదర్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆనంది, పాల్గొన్నారు.

ఇథాకాలో ఘనంగా వార్షిక వేడుకలు

కనుపర్తిపాడు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం కనుపర్తిపాడులోని ఇథాకా ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు కేరింతలు, చప్పట్లతో తోటి విద్యార్థుల ప్రదర్శనలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రీనాదత్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో నైపుణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నట్లు తెలిపారు. జిల్లాలో తమ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రేవంత్, ఏజీఎం జీవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

ఆమంచర్ల(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం ఆమంచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పౌర హక్కులపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ వివక్షత, వ్యతిరేక చట్టాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు బద్దెపూడి రవీంద్ర, ఎంపీడీవో వసుమతి, తహసీల్దారు నరసింహులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పేనేటి సునీల్‌కుమార్, గ్రామ సర్పంచి మందర మంజుల, ఎంపీటీసీ సభ్యురాలు అనసూయమ్మ, పంచాయతీ కార్యదర్శి వర ప్రసాద్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

పొట్టేపాళెం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం పొట్టేపాళెం గ్రామంలోని శ్రీకోదండరామస్వామి ఆలయానికి సంబంధించి ఆ గ్రామంలో శనివారం ఆలయ ఛైర్మన్, తెదేపా నాయకుడు పొన్నాల రామచంద్రారెడ్డి నూతన ఆలయ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గోపి, ఆలయ ట్రస్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోదండరామునికి వైభవంగా పుష్పయాగం



పొట్టేపాళెం (నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : గ్రామీణ మండలం పొట్టేపాళెంలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీకోదండరామునికి శనివారం వైభవంగా పుష్పయాగం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీస్వామి, అమ్మవార్లకు పలు రకాల పుష్పాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి అమ్మవార్లకు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పొన్నాల రామచంద్రారెడ్డి, ఉభయ కర్తలుగా కొండ్లపూడి సురేష్‌రెడ్డి దంపతులు, అడపాల శ్రీనివాసులురెడ్డి దంపతులు వ్యవహించారు.

సర్వేపల్లి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

నేలటూరు(ముత్తుకూరు), న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం సింహపురి ఆస్పత్రి, ఏపీ జెన్‌కో సంయుక్త ఆధ్వర్యంలో నేలటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్యశిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులకు మించి జ్వరం ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. జెన్‌కో ముఖ్య ఇంజనీర్లు బాలాజీ, చంద్రశేఖర్‌రాజు పాల్గొన్నారు.

పోలీసు పహారా మధ్య సాగునీరు విడుదల


కండలేరు కాలువ వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

పొదలకూరు, న్యూస్‌టుడే: కండలేరు ఎడమకాలువ ఎత్తిపోతల పథకం ద్వారా పంపిణీ చేస్తున్న నీటి పంపిణీ చిలికి చిలికి గాలివానగా మారిన చందంగా తయారైంది. శనివారం పోలీసుల పహారా మధ్య సాగునీటిని మరుపూరు, బిరదవోలు, పార్లపల్లి గ్రామాలతోపాటు వెంకటాచలం మండలం పారిచర్లపాడు, చెరువులకు విడుదల చేశారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నీరు పంపింగ్ చేస్తున్న కండలేరు ఎత్తిపోతల పథకం నుంచి కాలువ వెంట ఉన్న చెరువుల్లో అవసరమైన వారికి నీరు మళ్లించాలని జలవనరులశాఖ అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ క్రమంలో తోడేరు చిన్న చెరువులో కొంత నీరున్నా మళ్లీ అదే చెరువుకు నీరు మళ్లించడంపై జలవనరులశాఖ సహాయ ఇంజనీరుపై ఆగ్రహించి దిగువ గ్రామాల చెరువుకు నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో తోడేరు గ్రామానికి చెందిన కొందరు రైతులపై కూడా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సర్వేపల్లి శాసనసభ్యుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్వగ్రామం తోడేరు కావడం అక్కడి రైతులపై మంత్రి ఆగ్రహించడాన్ని తప్పుపట్టిన ఎమ్మెల్యే కాకాణి శుక్రవారం రాత్రి సుమారు రెండు గంటల సేపు కాలువ వద్దకు చేరుకొని తోడేరు చిన్న చెరువుకు నీరు నిలిపితే ఊరుకోమని అధికారులపై ఒత్తిడి చేశారు. దీంతో శనివారం మధ్యాహ్నం తోడేరు చిన్నచెరువుకు నీరు విడుదల చేశారు. ఆత్మకూరు డీఎస్పీ వీరాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో కాలువ రెగ్యులేటరు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి తోడేరు చిన్న చెరువుకు నీటిని నిలిపేసి, మరుపూరు, పాలిచర్లపాడు, పార్లపల్లి ప్రాంతాలకు నీటిని విడుదల చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది మోహరించి ఉన్నారు.

దుగరాజపట్నం పోర్టు నిర్మాణానికి డిమాండ్


నిరసన తెలుపుతున్న భాజపా నాయకులు

మనుబోలు, న్యూస్‌టుడే : దుగరాజపట్నం పోర్టు పనులను వెంటనే ప్రారంభించాలని మండల భాజపా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కాగితాలపూరు అడ్డరోడ్డు సమీపంలో భాజపా నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భాజపా మండలాధ్యక్షుడు బోలా శ్రీనివాసులు మాట్లాడుతూ దుగరాజపట్నం పోర్టుకు భూములను కేటాయించి పోర్టు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలన్నారు. పోర్టు నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని భాజపా తీవ్రంగా ఖండిస్తోందన్నారు. పోర్టు నిర్మాణం జరిగితే ఎంతోమంది నిరుపేదలకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. దుగరాజపట్నం నిర్మాణం జిల్లా ఆత్మగౌరవ విషయమని, జిల్లా ప్రజల హక్కు అని తెలిపారు. పోర్టు నిర్మాణం చేపట్టేవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం గూడూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట భాజపా ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి మండల నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు చిట్టపురెడ్డి శేఖర్, చల్లా లక్ష్మయ్య, సీతారామిరెడ్డి, ముప్పవరపు చిన్నా, వెంకయ్య, వీరప్రతాప్, సుబ్బరాయుడు, వేణు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం నేపథ్యంలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్.ఐ శివకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఆదివారం రాత్రి 10 గంటల నుంచి 3గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని తెలిపారు. మద్యం తాగినవారు వాహనాల్లో తిరగరాదని సూచించారు. కూడళ్లలో గుంపులుగా ఉండరాదని, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రయత్నించరాదని సూచించారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన


పొదుపు సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ఏపీఎం రాధా

పొదలకూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని వెలుగు ప్రాజెక్టు ఏపీఎం రాధా అన్నారు. శనివారం పొదలకూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మండలంలో 1200 పొదుపు సంఘాల్లో 13400 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రతి 35 మంది పొదుపు సభ్యులకు ఒక సాధికార మిత్రను నియమించామన్నారు. సమావేశంలో వెలుగు ప్రాజెక్టు సమన్వయకర్తలు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఐదు విభాగాల్లో ఇండియా ప్రథమం

కృష్ణపట్నంపోర్టు(ముత్తుకూరు), న్యూస్‌టుడే: కృష్ణపట్నం ఓడరేవులో జరుగుతున్న అంతర్జాతీయ సెయిలింగ్ రెగట్టాలో ఐదు విభాగాలకు సంబంధించిన పోటీల్లో శనివారం ఇండియా ప్రథమంలో నిలిచింది. లేజర్ 4.7లో తొలి, తృతీయ స్థానాలు ఇండియా దక్కించుకోగా ఇండోనేషియా ద్వితీయం సాధించింది. ఆప్టిగ్రీన్ ఫీల్ట్, లేజర్ 420 విభాగాలను మూడు స్థానాలు ఇండియా గెలుచుకుంది. ఆదివారం తుది పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించనున్నట్లు ఓడరేవు ప్రతినిధులు తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి


మనుబోలు, న్యూస్‌టుడే : ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని ఈవోపీఆర్డీ శేఖర్ సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న సాధికార మిత్ర శిక్షణ తరగతులకు శనివారం ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రను నియమించారన్నారు. వారు ఆ కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబాలకు ప్రభుత్వ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమ పథకాల సమాచారన్ని అందిస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం రత్నయ్య, సీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం!

ఇస్కపాళెం(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని స్వచ్ఛ ఇస్కపాళెం బృందం సభ్యులు అన్నారు. తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాళెం గ్రామంలో స్వచ్ఛ ఇస్కపాళెం యువత బృందం ఆధ్వర్యంలో శనివారం ఆత్మగౌరవదీక్ష కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సీనియర్ సిటిజన్లు, ఉద్యోగులు, స్థానికులు బృందాలుగా ఏర్పడి ఆరుబయట మలవిసర్జన ప్రాంతాలకు వచ్చే వారికి అవగాహన కల్పించారు. బహిరంగ మలవిసర్జన వల్ల జరిగే అనర్థాలను వివరించారు. గ్రామంలో దోమల నివారణకు వైద్యసిబ్బంది సహకారంతో మురుగు కాలువల్లో నివారణ మందులు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంగిలాల బాలకృష్ణ శివ, శ్యాం, అంగన్‌వాడీ కార్యకర్తలు పోలమ్మ, బాగ్యమ్మ, రాధ, ఆశవాలీంటర్లు మల్లీశ్వరి, రాజేశ్వరి, సీనియర్ సిటిజన్లు నరసింహం, శేషమ్మ, వెంకటమ్మ , సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

కాకుటూరు(వెంకటాచలం), న్యూస్‌టుడే: విద్యార్థులు స్వామి వివేకానుందుడిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ అందె ప్రసాద్ సూచించారు. వెంకటాచలం మండలంలోని కాకుటూరులో శనివారం స్వామి వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివేకానందుని జీవిత విశేషాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జయ ప్రకాశ్, మధుసూదన్, విమల, సాయి స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎస్-2 : స్క్రీన్-I హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I** - టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3** - టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్-4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

పొదలకూరు

జమున : ఎంసీఏ

ముత్తుకూరు

నవరంగ్ : ఎంసీఏ

వెంకయ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మనుబోలు: సత్యనారాయణ వ్రతం చేస్తున్న భక్తులు, పొదలకూరు: శ్రీనివాసుడి గ్రామోత్సవం

మనుబోలు, న్యూస్‌టుడే : స్థానిక చెర్లోపల్లి రైల్వేగేటు సమీపంలో వెలసియున్న భగవాన్ వెంకయ్యస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా స్వామివారికి అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమర, మహేష, మల్యాద్రిలు ఉభయకర్తలుగా వ్యవహరించారు. భక్తులకు అన్నదానం చేశారు.

పొదలకూరు: శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వసంతోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. పొదలకూరు అయ్యప్పనగర్‌లో కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రాత్రి కల్యాణం నిర్వహించారు. తరువాత స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు.

జన్మభూమి-మాఊరు విజయవంతానికి వినతి

మనుబోలు, న్యూస్‌టుడే : జనవరి 2వ తేది నుంచి 11 వరకు నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి, తహశీల్దారు లీలారాణి అధికారులకు సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలను నిర్వహించేందుకు ఎంపీడీవో బృందం, తహశీల్దారు బృందాలుగా రెండు బృందాలు ఏర్పాటుచేశామన్నారు. గ్రామసభలను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తారని, ప్రతిఒక్కరూ గ్రామసభలకు హాజరై ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శేఖర్, ఇన్‌ఛార్జి ఎంఈవో కొండయ్య, వ్యవసాయాధికారి శేఖగిరి, వైద్యాధికారి ఏడుకొండలు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు: జనవరి రెండో తేదీ నుంచి 11 తేదీ వరకు తోటపల్లిగూడూరు మండలంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో హేమలత శనివారం తెలిపారు. 2న తోటపల్లి, ఇస్కపాళెం, 3న విలుకానిపల్లి, వరకవిపూడి, 4న మల్లికార్జునపురం, కోడూరు, 5న సౌత్‌ఆములూరు, వెంకన్నపాళెం, 6న మాచర్లవారిపాళెం, చిన్నచెరుకూరు, 7న చింతోపు, పొట్లపూడి, 8న పాపిరెడ్డిపాళెం, పేడూరు, 9న ముంగలదొరువు, వరిగొండ, 10న కొత్తపాళెం, మండపం, కోవెరపాళెం, 11న తోటపల్లిగూడూరు, ఈదూరు, నరుకూరు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటం

పొట్లపూడి(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే: కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానలకు నిరసనగా నిరంతర పోరాటం చేస్తామని సర్వేపల్లి నియోజకవర్గ సి.పి.ఐ కార్యదర్శి రామరాజు అన్నారు. తోటపల్లిగూడూరు మండలం పొట్లపూడి గ్రామంలో శనివారం ఆయన మాట్లాడుతూ పార్టీ మహాసభ ఈనెల 31న ముత్తుకూరులో నిర్వహించనున్నట్లు చెప్పారు. కష్ణపట్నం పోర్టు, విద్యుత్తు పరిశ్రమలు, ఎడిబుల్ ఆయిల్ పరిశ్రమల్లో పనిచేసేవారికి ఉద్యోగ భద్రత కరవైందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాసులు, షానవాజ్, నాశిన రామయ్య, గిరిష్, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి

రేపు ప్రభుత్వ పెన్షనర్ల సమావేశం

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు మండల ప్రభుత్వ పెన్షనర్ల సమావేశం సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక సాయిబాబా మందిర ప్రాంగణంలో జరుగుతుందని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వాకాటి వెంకురెడ్డి, అబ్దుల్‌మస్తాన్ తెలిపారు. పెన్షనర్సడే సందర్భంగా 75 నుంచి 80 ఏళ్లు పైబడిన వారిని ఈ సందర్భంగా సన్మానిస్తామన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపు

ముగిసిన గ్రిగ్స్ పోటీలు



వెంకటాచలం: బహుమతి అందుకుంటున్న వాలీబాల్ విజేత జట్టు

కనుపూరు(వెంకటాచలం), న్యూస్‌టుడే: క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలూ అవసరమని సర్వేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానరత్నం సూచించారు. వెంకటాచలం మండలంలోని కనుపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నుంచి జరుగుతున్న సర్వేపల్లి నియోజకవర్గ పాఠశాల స్థాయి 96వ గ్రిగ్ మెమోరియల్ శనివారంతో ముగిశాయి. కనుపూరు వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు జరిగిన ఈపోటీలు హోరాహోరిగా జరిగాయి. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో జ్ఞానరత్నం మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుపైనే శ్రద్ధ పెడితే తీవ్ర ఒత్తిళ్లకు గురవుతారని, క్రీడల్లో తప్పక పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో కనుపూరు పంచాయతీ ఉప సర్పంచ్ కొమ్మి శ్రీనివాసులు నాయుడు, కనుపూరు ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలు వీరే...

శనివారం వాలీబాల్, కబడీ, బాల్‌బాట్మింటన్ పోటీలు నిర్వహించారు. సీనియర్స్ బాలుర కబడ్డీ పోటీల్లో పొదలకూరు, నిడిగుంటపాళెం పాఠశాలల విద్యార్థులు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. సీనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో ముత్తుకూరు సీవీఆర్ పాఠశాల విద్యార్థినిలు విజేతలుగా నిలవగా, నిడిగుంటపాళెం ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రెండవ స్థానంలో నిలిచారు. వాలీబాల్ సీనియర్స్ బాలుర విభాగంలో తాటిపర్తి, సర్వేపల్లి పాఠశాలల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. విజేతలైన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

వాలీబాల్ విజేత తాటిపర్తి విద్యార్థులు

తాటిపర్తి(పొదలకూరు) : సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం కనుపూరు హైస్కూల్లో జరుగుతున్న 95వ గ్రిగ్ మోమోరియల్ పోటీల్లో శనివారం జరిగిన వాలీబాల్ పోటీల్లో పొదలకూరు మండలం వైకెకె తాటిపర్తి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలను, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిప్రసాద్ అభినందించారు.

మనుబోలు: నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన గ్రిగ్ పోటీల్లో మనుబోలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 29 పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు రమేష్‌కుమార్ శనివారం తెలిపారు. మనుబోలు బాలుర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీపతి శ్రీనివాసులు, పరుచూరు ప్రియాంకలు వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లు గెలుపొందారు. 12 బంగారు పతకాలు, 8 వెండి, 9 కంచు పతకాలను సాధించారు. బాలుర సీనియర్ విభాగంలో శ్రీపతి శ్రీనివాసులు 400మీ., 800మీ., 1500మీ పరుగుపందెంలో, ట్రిపుల్‌జంప్‌లో బంగారు పతకాలు సాధించాడు. వెంకటరమణయ్య 200మీ. పరుగుపందెంలో బంగారు పతకం గెలిచాడు. రిలే పరుగుపందెంలో వెంకటరమణయ్య, శ్రీనివాసులు, హర్షవర్ధన్, వెంకటేష్‌లు బంగారు పతకాలు సాధించారు. వెంకటేష్ 400మీ., 800మీ., పరుగుపందెంలో వెండి, 1500 మీటర్లో కాంస్య పతకం సాధించాడు.



తాటిపర్తి : వాలీబాల్ విజేతలతో వ్యాయామ ఉపాధ్యాయులు





వెంకటాచలం: కబడ్డీ బాలికల విజేత జట్టు.. మనుబోలు: వ్యక్తిగత ఛాంపియన్ షిప్ అందుకొంటున్న శ్రీపతి శ్రీనివాసులు

ప్రతిష్ఠాత్మకంగా జన్మభూమి మాఊరు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: వచ్చేనెల 2 నుంచి 11 వరకు జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన జన్మభూమిలో ఎంతమందికి పింఛన్లు, రేషనుకార్డులు ప్రభుత్వ పథకాలు అందాయో వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామసభలకు వచ్చే వారి సమస్యలను వీలయినంతవరకు అక్కడిక్కడే పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. మండలస్థాయిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. పంచాయతీ పరిధిలోని అధికారులు మూడేళ్లపాటు జరిగిన అభివృద్ధి సమాచారాన్ని ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ తేట్ల వెంకటసుబ్బమ్మ, పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ సోమయ్య, పీహెచ్‌సీ వైద్యురాలు శశికళ, ఈవోపీఆర్డీ చెంచుకృష్ణయ్య, ఎంఈవో మధుసూదన, కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు

వైఎస్‌ఆర్ పాలన రావాలి: ఎమ్మెల్యే

సూరాయపాళెం(పొదలకూరు), న్యూస్‌టుడే: దివంగత ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి పాలన రాష్ట్రంలో తిరిగి రావాలని, తెదేపా నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని సర్వేపల్లి శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి పొదలకూరు మండలం సూరాయపాళెం గ్రామంలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు జీవితమంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. గ్రామంలో పునర్నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సూరాయపాళెం, పొదలకూరు, సర్పంచులు నిర్మల, అచ్చమ్మ, వైకాపా నాయకులు దుద్దుగుంట రమణారెడ్డి, విరువూరు, తాటిపర్తి, మహ్మదాపురం గ్రామాల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాకాణి

ముమ్మరంగా పంచాయతీ భవన పనులు

పంటపాలెం(ముత్తుకూరు), న్యూస్‌టుడే: పంటపాలెం పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రెండేళ్ల క్రితం శిథిల కార్యాలయాన్ని కూల్చేశారు. అప్పటినుంచి ఎటువంటి ప్రగతికి నోచుకోలేదు. ఇటీవల మొదలు పెట్టిన భవన పనులు శనివారం నాటికి పునాదులు వేశారు. మొత్తం రూ. 30 లక్షల అంచనా వ్యయంతో కింద, పైన గదులను నిర్మించనున్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని గుత్తేదారుల లక్ష్యం. భవనం లేకపోవడంతో అధికారులు ఇప్పటివరకు తమ విధులను లబ్ధిదారుల ఇళ్ల వద్దే నిర్వహిస్తున్నారు. కొత్త భవనం అందుబాటులోకి వస్తే పంచాయతీ కార్యకలాపాలు సజావుగా జరుపుకొనే వీలుంది. పామాయిల్ కర్మాగారాల సహకారంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్సార్) కింద దీన్ని నిర్మిస్తున్నామని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుడు పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా చూస్తున్నట్లు చెప్పారు.

జన్మభూమి షెడ్యూల్ ఖరారు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం మండలంలో జనవరి 2వ తేది నుంచి 11వ తేది వరకు జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకటాచలం ఎంపీడీవో మధుసూదన్‌రావు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ వెంకటాచలం మండలంలో మొత్తం 25 పంచాయతీలుండగా ఎంపీడీవో, తహసిల్దార్, పంచాయతీ విస్తరణాధికారులతో మూడు బృందాలు ఏర్పాటు చేసి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈకార్యక్రమాలకు హాజరవుతారని ప్రజలు తప్పక హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కనులవిందుగా తెప్పోత్సవం



తెప్పలో ఆశీనులైన సీతారాములు

నిడిగుంటపాళెం(వెంకటాచలం), న్యూస్‌టుడే: వెంకటాచలం మండలంలోని నిడిగుంటపాళెంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం భజన, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, శనివారం స్వామివారి ఉత్సవ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. శనివారం రాత్రి స్వామివారి తెప్పోత్సవం కనుల విందుగా నిర్వహించారు. సీతా, రాముల దంపతులను తెప్పలో ఉంచి ఆలయం ముందు ఉన్న కోనేటిలో విహరింపజేశారు. తెప్పోత్సవాన్ని తిలకించేందుకు గ్రామస్థులతోపాటు సమీప గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చారు.

క్రీడలతో శారీరక ఉల్లాసం

నేలటూరు(ముత్తుకూరు), న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక ఉల్లాసం కలుగుతుందని జెన్‌కో సీఈ చంద్రశేఖర్‌రాజు పేర్కొన్నారు. శనివారం నేలటూరులోని దయానంద్ ఆంగ్లో వేదిక్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడాపోటీలను ప్రారంభించారు. విద్యార్థి దశలో క్రీడాస్ఫూర్తి పెంచుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. గెలుపోటములు ప్రధానంగా చూడకుండా పోటీలలో రాణించేందుకు ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఈలు దేవప్రసాద్, సుబ్బారావు, హెచ్‌ఆర్ జీఎం భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సేవాభావం అవసరం



ట్రస్టు సభ్యులకు వస్తువులు అంజేస్తున్న విద్యార్థులు

వెంకటాచలం, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నప్పటి నుంచే సేవా దృక్పధాన్ని అలవరుచుకోవాలని రవీంద్రభారతి పాఠశాల జోనల్ మేనేజర్ శీహరి సూచించారు. వెంకటాచలం మండలం సరస్వతి నగర్‌లోని రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరం సందర్భంగా నెల్లూరు గ్రామీణ మండలం హౌసింగ్ బోర్డు కాలనీలోని శాంతి చారిట్రబుల్ ట్రస్టును సందర్శించారు. విద్యార్థులతో గడిపి ట్రస్టుకు వాటర్ కూలర్, వాషింగ్ మిషన్, మంచినీటి శుద్ధి యంత్రం, పంఖాలు అందజేశారు. పాఠశాల డీన్ రాధికా చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటరాజా, కో-ఇన్‌చార్జి శ్రీనివాసులు, ట్రస్టు మేనేజర్ శివకుమార్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చోరీకి యత్నం

కురిచెర్లపాడు(వెంకటాచలం), న్యూస్‌టుడే: వెంకటాచలం మండలం కురిచెర్లపాడులో గ్రామానికి చెందిన సంది వీర రాఘవయ్య ఇంట్లో శనివారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి ప్రయత్నించారు. వీరరాఘవయ్య ఇంట్లో ఎవరూలేని విషయం గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి వస్తువులు చిందరవందర చేశారు. వీరరాఘవయ్య కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా గతంలోనూ వీరరాఘవయ్య ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి బంగారు ఆభరణాలు, నగదు అపహరించుకు వెళ్లారు. వరుస ఘటనలతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

సూళ్లూరుపేట

రేపు మండల సమావేశం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట మండల అత్యవసర సమావేశం సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ తెలిపారు. సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో జన్మభూమి కార్యక్రమంపై చర్చించనున్నట్లు తెలిపారు.



కొత్త ఏడాది క్యాలెండర్ విడుదల చేస్తున్న సంఘం నాయకులు

ఆక్రమణలు తొలగించినా అభివృద్ధి లేదు

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే

నాయుడుపేట నగర పంచాయతీలోని ప్రధాన వీధుల్లో ఆక్రమణలు తొలగించి రెండున్నరేళ్లు అవుతున్నా ఇంతవరకూ అభివృద్ధి పనులు చేయలేదని వైకాపా ఫ్లోర్ లీడరు షేక్ రఫీ అన్నారు. ప్రధాన రోడ్లు, పార్కు, కాలనీల వెంబడి ఉన్న పేదల ఇళ్లను తోసేసి వారికి స్థలాలు ఇవ్వలేదని, పక్కా ఇళ్లు నిర్మించలేదని దీనిపై నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. నగర పంచాయతీలోని 18 కాలనీల్లో ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులతో అభివృద్ధి పనులు కొన్ని కోట్ల రూపాయలలతో జరిగాయని, ఇప్పుడు జరిగినట్లుగా ఎప్పుడు జరగలేదని అందుకు ఎస్సీ నాయకుడుగా తాను ఎంతో గర్వపడుతున్నానని కౌన్సిలరు మైలారి నాగభూషణం అన్నారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సీఎం చంద్రబాబునాయుడు నిధులు విడుదల చేయడంతోనే ఈ పనులు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. నాయుడుపేట నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం పాలక సభ్యుల అత్యవసర సమావేశం జరిగింది. ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి మాట్లాడుతూ నగర పంచాయతీలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. వైస్‌ఛైర్మన్ అత్తికాయల సుబ్రమణ్యం మాట్లాడుతూ స్వర్ణముఖినదిలో నీటి నిల్వకు లోతట్టు ప్రాంతంలో ఇసుక బస్తాలు వేస్తే నీరు భూమిలోకి ఇంకే అవకాశముందన్నారు. నదికి తెలుగుగంగ జలాలు విడుదల చేసే అవకాశముందని నీటినిల్వలకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిర కాంప్లెక్సులోని మూడు దుకాణాలను నడుపుతున్న వ్యక్తి ముందుకు ఆక్రమంచి రేకులు వేశారని అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. ఖాళీస్థలంలోనూ తోపుడు బండ్లను పెట్టుకోనివ్వకుండా కోర్టుకు వెళ్లి ఇబ్బందులు పెడుతుంటే మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. దుకాణాలను ముందుకు పెంచి ఆక్రమించడంపై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో తాగునీటి బోరు వేయాలన్నారు. కౌన్సిలరు లీలావతి మాట్లాడుతూ నగర పంచాయతీలోని కొత్త నిర్మాణాలకు ఎక్కువ మొత్తంలో నగదు వేసి తర్వాత తగ్గించి ఆన్‌లైన్ ద్వారా కట్టించుకుంటున్నారన్నారు. కౌన్సిలరు అంజలి మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ కాలనీ అవతలి కాలనీలో రోడ్లు, సైడుకాల్వలు నిర్మించలేదన్నారు. అవసరంలేని చోట రోడ్లు వేస్తున్నారన్నారు. వైకాపా ఫ్లోర్‌లీడరు, కౌన్సిలరు సువర్ణ మాట్లాడుతూ సంచార జాతులకు తొలగించిన చోట భవన నిర్మాణాలకు అనుమతులు లేకుండా పనులు చేస్తున్నారని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిలర్లు శివకుమార్‌రెడ్డి, మునిగోపి, లోకనాథం, రాజేశ్వరమ్మ, కళాచంద్ పలు సమస్యలపై మాట్లాడారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా పుష్‌కార్డుల కొనుగోలుకు రూ.1.80లక్షల ఖర్చుకు ఆమోదించారు. కుక్కలకు కు.ని.నియంత్రణ ఇంజక్షన్లు వేయించేందుకు ఒక్కో దానికి రూ.900 చొప్పున ఖర్చుకు తీర్మానం చేశారు. 18 పనులను కాలనీల్లో నామినేషన్ పద్ధతిన చేసేందుకు గుత్తేదారులకు ఇచ్చేందుకు అమోదించారు. బేరిపేట, ఎన్ఎస్ఆర్‌కాలనీ, స్వర్ణముఖినది వద్ద శ్మశానవాటిక వద్ద చదును చేసేందుకు రూ.10 లక్షలు కేటాయించారు. స్వర్ణముఖి నదిలో సంక్రాంతి సంబరాలకు రూ.2.50 లక్షల ఖర్చుకు ఆమోదించారు. దుకాణాల బకాయిల వివరాలను తెలిపారు. సమావేశంలో ఇన్‌ఛార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్లు సీహెచ్ రేవతి, రమణమ్మ, వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి, ఏఈ, టీపీఎస్, సిబ్బంది పాల్గొన్నారు.





మాట్లాడుతున్న వైకాపా ఫ్లోర్‌లీడరు రఫీ, మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, చిత్రంలో ఛైర్‌పర్సన్ శోభారాణి

చిన్నారుల చదువుకు శ్రీకారం

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల పిల్లల చదువుకు కృషి చేస్తామని, ప్రజల్లో చైతన్యం తెచ్చేలా పని చేస్తామని యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాలచ్చూరు రవి అన్నారు. నాయుడుపేట వేమ పాఠశాల్లో శుక్రవారం రాత్రి యాదవ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులు, ఉద్యోగులు సమావేశమయ్యారు. రవి మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇప్పిస్తూ ప్రతిభావంత విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామన్నారు. పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలను దత్తత తీసుకుని ఏడాది మొత్తం అయ్యే ఖర్చును భరిస్తామన్నారు. గౌరవాధ్యక్షుడు బి.ధర్మయ్య, నాయకులు సుబ్రమణ్యం, హరగోపాల్ మాట్లాడారు. కొత్త ఏడాది క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరంధామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత, పునరుద్ధరణ

వేనాడు(తడ), న్యూస్‌టుడే: పాత బకాయిలు చెల్లించలేదన్న కారణంగా మండలంలోని వేనాడులో శనివారం విద్యుత్తు సిబ్బంది త్రీఫేజ్ సరఫరాను పూర్తిగా నిలిపేశారు. దాంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. అసలే పంటలు వెన్నుదశలో ఉండగా విద్యుత్తు సరఫరా నిలిపేస్తే తీవ్రంగా నష్టపోతామని స్థానిక తెదేపా నాయకుడు సుదర్శన్‌మొదలియార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే మాజీ మంత్రి పరసారత్నంకు విన్నవించడంతో సరఫరాను పునరుద్ధరించారు.

ఎమ్మార్పీఎస్ గోడపత్రికల విడుదల

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట ర.భ.అతిథి గృహంలో శనివారం ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు గోడపత్రికలు విడుదల చేశారు. జనవరి 6, 7న నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరిగే రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని, ఎస్సీ వర్గీకరణ కోసం అందరూ తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువసేన అధ్యక్షుడు గూటూరు హజరత్, నాయకులు రాజశేఖర్, వెంకటేష్,వెంకటకృష్ణయ్య, గపాలకృష్ణ, శేఖర్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ ఛైర్మన్‌కు సన్మానం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డిని శనివారం కారిజాతకు చెందిన నీటి సంఘం అధ్యక్షుడు చిట్టేటి మునీంద్రయ్య, రైతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యుడు చెంగయ్య, నీటి సంఘం సభ్యులు వెట్టి మస్తానయ్య, పంచాయతీ వార్డు సభ్యుడు కారిజాత దయాకర్, తిరుపాలు, పరంధామయ్య, సుశీలమ్మ, చెంచయ్య పాల్గొన్నారు.

సన్మానాలు-సత్కారాలు

కారిజాత(తడ): సూళ్లూరుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఇటీవల నూతనంగా ఎంపికైన తిరుమూరు సుధాకర్‌రెడ్డిని స్వగ్రామమైన తడ మండలం కారిజాత గ్రామానికి చెందిన రైతులు శనివారం ఘనంగా సన్మానించారు. కారిజాత గ్రామ నీటి సంఘం అధ్యక్షుడు మునీంద్రయ్య ఆధ్వర్యంలో రైతులు సన్మానించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు చెంగయ్య, ఆయకట్టు సంఘ సభ్యులు మస్తానయ్య, వార్డు సభ్యులు దయాకర్, మునివేలు, తిరుపాలు, పరంధామయ్య, సుశీలమ్మ, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి జన్మభూమి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట మండలంలో జనవరి రెండో తేదీ నుంచి జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు నాలుగు టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఇందులో ఎంపీడీవో ఒక టీమ్, తహసీల్దార్ ఆధ్వర్యాన మరో టీమ్ ఉంటుందని ఆయన వివరించారు. తహసీల్దార్ టీమ్‌లో ఎన్‌వీకండ్రిగ, కేసీఎన్‌గుంట, కోటపోలూరు, గోపాల్‌రెడ్డిపాళెం, మన్నేముత్తేరి పంచాయతీలు, ఎంపీడీవో ఆధ్వర్యాన సామంతుమల్లాం, ఆబాక, దామానెల్లూరు, కొరిడి, మతకామూడి, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకుల ఆధ్వర్యాన మంగళంపాడు, మంగానెల్లూరు, ఇలుపూరు, వెలగలపన్నూరు, కుదిరి, డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యాన సుగ్గుపల్లి, కడపత్ర, దామరాయ, ఉగ్గుమూడి పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

ఒక్క ఎకరా ఎండనివ్వం

రావిపాడు(ఓజిలి), న్యూస్‌టుడే : రైతుల పంటలను రక్షించేందుకు అన్నివిధాలా కృషి చేస్తామని ఎక్కడా ఒక్క ఎకరా కూడా ఎండనివ్వమని మాజీమంత్రి, సూళ్లూరుపేట తెదేపా ఇన్‌చార్జి పరసారత్నం పేర్కొన్నారు. ఓజిలి మండలంలోని రావిపాడు, వజ్జావారిపాళెం పరిధిలోని తెలుగుగంగ కాలువను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా సాగులో తీవ్రంగా నష్టాలను చవిచూస్తున్న రైతులను ప్రభుత్వం రుణాల, రాయితీలతో ఆదుకుంటోందన్నారు. తెలుగుగంగ అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయిస్తామన్నారు. అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ జేఈ సురేష్‌బాబు, కుందాం సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, కోఆప్షన్ ఖలీల్, తెదేపా నాయకులు విజయ్‌కుమార్‌నాయుడు, సూర్యప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



తెలుగగంగ కాలువను పరిశీలిస్తున్న పరసారత్నం

ఆటోల కట్టడికి ధర్నా


నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట బ్రాహ్మణవీధిలోని జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు శనివారం పాఠశాల పక్కన రోడ్డుపై కూర్చుని ధర్నాకు దిగారు. పాఠశాలకు ఆనుకుని ఉన్న రోడ్డుపై రోజంతా ఆటోలు రాకపోలకు సాగిస్తూ తరగతుల నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నాయని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. పోలీసు, నగర పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థినులు అందరూ కలిసి రోడ్డుపైకి చేరుకుని ధర్నాకు దిగారు. ఆటోలను దారి మీదుగా పోనివ్వకుండా అడ్డంగా కూర్చున్నారు. పాఠశాల గోడకు ఆనుకుని ఆటోలను పెట్టి గేలి చేయడం, విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. ఇక్కడ మూత్రవిసర్జన చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ పోలీసుస్టేషన్‌కు చేరుకుని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించలేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. ధర్నాలో కేపీ ప్రేమలత, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



ధర్నాకు దిగన విద్యార్థినులు

పూరిగుడిసె దగ్ధం

వేనాడు(తడ), న్యూస్‌టుడే : మండలంలోని వేనాడులో శనివారం సాయంత్రం కాపేరి సరసమ్మకు చెందిన పూరి గుడిసె విద్యుదాఘాతానికి గురై పూర్తిగా కాలిపోయింది. అందరూ గ్రామంలో గ్రామోత్సవాన్ని తిలకిస్తున్న సమయంలో విద్యుత్తు తీగల్లో నిప్పురవ్వలు రేగాయి. గుడిసెపై టార్పాలిన్ కప్పి ఉండడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. గుర్తించిన వెంటనే గ్రామ ప్రజలు ఆర్పే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇంట్లోని వస్తుసామగ్రి అన్నీ కాలి బూడిదయ్యాయి. బాధితులు కట్టుబట్టలతో మిగిలారు.



సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి : ఎంసీఏ

ఎన్‌వీఆర్ : హలో

నాయుడుపేట

మురారి : ప్రాజెక్టు జడ్

శ్రీవెంకటేశ్వర : ఎంసీఏ

సీఎస్‌తేజా: హలో

లారీని ఢీకొన్న ప్రయివేటు బస్సు

ఒకరికి గాయాలు

రాచపాళెం(ఓజిలి), న్యూస్‌టుడే : ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి ప్రయివేటు బస్సు ఢీకొన్న ఘటనలో ఒకరు స్వల్పంగా గాయపడిన ఘటన ఓజిలి మండలం రాచపాళెం సమీపాన జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు చెన్నై నుంచి హైదరాబాదుకు వెళుతున్న ఓ ప్రయివేటు ట్రావెల్స్ బస్సు రాచపాళెం సమీపానికి చేరుకునే సరికి ఎదురుగా రహదారిపై వెళుతున్న లారీని వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సుడ్రైవరు హరికుమార్ స్వల్పంగా గాయపడ్డారు. బస్సు నెమ్మదిగా వెళుతుండడంతో ఎలాంటి ప్రాణపాయం చోటుచేసుకోలేదు. వెంటనే ఎస్సై విజయ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని బస్సులోని ప్రయాణికులను మరో బస్సులో గమ్యస్థానాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వైద్యాధికారిణిగా బాధ్యతల స్వీకరణ

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిగా శనివారం ఎం.పద్మావతి బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో సూళ్లూరుపేట, పేర్నాడు వైద్యశాలల్లో పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు స్థానిక వైద్యాధికి భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ వైద్యాధికారిణి పోస్టు ఖాళీగా ఉండడంతో ఆమెను నియమించినట్లు తెలిపారు.



పద్మావతి

సూళ్లూరుపేట

తెదేపా నాయకుడు మృతి

మానమాల(ఓజిలి), న్యూస్‌టుడే : ఓజిలి మండలం మానమాలకు చెందిన సీనియర్ తెదేపా నాయకుడు చింతా రామసుబ్బారెడ్డి (85) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మాజీ మంత్రి పరసారత్నం ఆయన మృతదేహాన్ని సందర్శించి ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. మండలంలోని పలువురు తెదేపా నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

డీఈపై చర్యలకు వార్డు సభ్యుల పట్టు

వాడివేడిగా పురపాలక కౌన్సిల్ సమావేశం




చైర్‌పర్సన్ నూలేటి, వైస్ చైర్‌పర్సన్ గరిక వాగ్వాదం.. మాట్లాడుతున్న వార్డు సభ్యుడు దశయ్య

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ పద్ధతిపై పనులు కేటాయించి, వేరొకరిపై బిల్లు చెల్లించిన డీఈపై చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు డిమాండు చేశారు. స్థానిక రోటరీ హాలులో సూళ్లూరుపేట పురపాలక కౌన్సిల్ సమావేశం ఛైరపర్సన్ నూలేటి విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం వాడివేడిగా కొనసాగింది. సమావేశం ప్రారంభమైన వెంటనే సభ్యులు పురపాలక సంఘంలో వీధి దీపాలకు మూడో లైన్ వేసేందుకు కౌన్సిల్ అనుమతి కావాలని కోరారు. దీనిపై సభ్యులు అభ్యంతరం చెప్పారు. పట్టణంలో 11.5 కిలోమీటర్ల మేర మూడో లైన్ వేయాలని ప్రతిపాదించారని, అయితే దానికి ఎంత ఖర్చు అవుతుందో చెప్పలేదని, దీనిపై వివరణ ఇవ్వాలని పట్టుపట్టారు. డీఈ చంద్రయ్య కలుగజేసుకుని సభ్యుల ఆమోదం పొందిన తర్వాత, డిస్కం వారు ఎంత సొమ్ము చెల్లించాలో తెలియజేస్తారని, దాంతో ఎంత ఖర్చు అవుతుందో చెప్పలేమని ఆయన సమాధానమిచ్చారు. పురపాలక సంఘంలో ఎల్ ఈడీ దీపాలు వెలగడం లేదని, మళ్లీ పలుచోట్ల ట్యూబ్‌లైట్లు, ఇతర వాటిని ఏర్పాటు చేస్తున్నారని ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందని ప్రశ్నించారు. మూడో లైన్ లేనందున వీధిదీపాలు నిరంతరాయంగా వెలుగుతుండటంతో పలుచోట్ల పాడయ్యాయని కమిషనర్ రాజగోపాల్‌రావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే సమస్య ఉందని ఆయన చెప్పారు. ఎల్‌ఈడీ దీపాలకు గుత్తేదారుకు కేవలం రూ.5.25 లక్షల చెక్ ఇచ్చామని, అది కూడా బౌన్సు అయిందని, దాంతో గుత్తేదారుడికి ఎలాంటి బిల్లు చెల్లించలేదని వివరించారు. ప్రస్తుతం గుత్తేదారుడు రాలేదని, దీనిపై ఉన్నతాధికారులకు కూడా తెలియజేశామని ఆయన తెలిపారు.

నిబంధనల ఉల్లంఘన

పురపాలక సంఘంలోని ఏడు అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, పెయింటింగ్, తదితర పనులు చేసేందుకు రూ.8 లక్షలు కేటాయించి, ఆ పనులను నామినేషన్ పద్ధతిపై ఎలా కేటాయింపులు చేస్తారని వైస్ ఛైర్‌పర్సన్ గరిక ఈశ్వరమ్మ ప్రశ్నించారు. దీనిపై పలువురు సభ్యులు అప్పటి డీఈ నాగేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో పలుచోట్ల డ్రెయిన్లు దెబ్బతిని తూములు ఏర్పాటు చేసేందుకు ఆన్‌లైన్ టెండర్ పెట్టాలని అప్పట్లో డీఈ చెప్పారని, అలాగే ఒకచోట డ్రెయిన్‌లో తూముల ఏర్పాటుకు రూ.27 వేలు పనులు నామినేషన్ పద్ధతిలో కేటాయింపులు చేయలేదని, అదే రూ.8 లక్షలు పనులకు ఎలా నామినేషన్ పద్ధతిలో కేటాయించారని ప్రశ్నించారు. దాంతోపాటు ఆ పనులు చేసే బాధ్యతను వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి వర్క్‌ఆర్డర్ ఇచ్చారని, అయితే బిల్లు చెల్లింపులకు సంబంధించి ఎం.శ్రీకాంత్ పేరుమీద చెక్ ఇచ్చారని, ఇలా ఎందుకు చేశారని, పనులు ఒకరికి కేటాయించి, మరొకరిపై ఎలా బిల్లుకు సంబంధించిన నగదు చెక్‌లు ఇస్తారని, సమాధానం చెప్పాలని సభ్యులు పట్టుబట్టారు. కమిషనర్ జోక్యం చేసుకుని తానో అప్పట్లో లేనని, ఈ విషయం తనకు తెలియదని చెప్పారు. అయితే సంబంధిత డీఈ నాగేశ్వరావుపై చర్యలు తీసుకుని, ఆయన జీతంలో నుంచి సొమ్మును రికవరీ చేయాలని కోరారు. దీనినే మినిట్స్ బుక్‌లో రాయాలని చెప్పారు. ఈ విషయమై ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి మాట్లాడుతూ తనతో చరవాణిలో ఆర్డీ మాట్లాడారని, దాంతో రూ.8 లక్షల అంగన్‌వాడీ పనులను నామినేషన్ పద్ధతిలో కేటాయించామని, ఇందులో కేవలం రూ.2.46 లక్షలకు మాత్రమే పనులు చేశామని, దీనికి సంబంధించిన లెక్కలు ఉన్నాయని సమాధానమిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ సభ్యులు ఎవరైనా డీఈపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే.. ఉన్నతాధికారులకు నివేదిక పంపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మీలా లంచాలు తీసుకునే వ్యక్తినా?

పురపాలక సంఘం పరిధిలోని మన్నారుపోలూరులో పెట్రోల్ బంకు ఏర్పాటుకు సంబంధించి సదరు యజమాని అనుమతి కోరారని అజెండాలోని అంశాన్ని చదివి వినిపించారు. దీనిపై వార్డు సభ్యుడు దశయ్య అభ్యంతరం చెప్పారు. పెట్రోల్ బంకు ఏర్పాటు వల్ల వర్షపు నీరు వెళ్లేందుకు వీలు ఉండదని, ఊరు మునిగిపోతుందన్నారు. దీనిపై అదే ప్రాంతానికి చెందిన ముచ్చకాయల అరుణమ్మ కలుగజేసుకుని నగదు ఇస్తే.. అనుమతులు ఇస్తారని అనడంతో సదరు వార్డు సభ్యుడు దశయ్య మీలా లంచాలు తీసుకునే వ్యక్తిని కాదని, తాను సమస్యలపై పోరాటం చేసేవాడినని వాదనకు దిగారు. దీనిపై కొద్దిసేపు సభ్యుల మధ్య వివాదం నడిచింది.

అప్పుడు కుక్కలు పేరుతో బిల్లులు

గతంలో ఎలాంటి లైసెన్సు లేని వ్యక్తికి కుక్కలు పట్టారని చెప్పి, రూ.87 వేలు బిల్లులు ఇచ్చారని, దీనిపై అప్పట్లో అభ్యంతరం చెప్పామని, మళ్లీ అదే వ్యక్తికి రూ.8 లక్షల పనులు కేటాయించి, నగదు చెల్లింపులు వచ్చే సరికి వేరొకరిపై బిల్లులు చెల్లించడమేమిటని సభ్యులు ప్రశ్నించారు. పురపాలక మంత్రి రూ.ఐదు లక్షల లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేయమని, అంతకుమించి టెండర్ పెట్టమని చెప్పారని, దీనిని పరిగణనలోకి తీసుకోకుండా బినామీ వ్యక్తులకు కంట్రాక్టు అప్పగించి, ప్రజా ధనాన్ని పక్కదారి పట్టిస్తున్నారని సభ్యులు ఆరోపించారు. బాపూజీ కాలనీలో చెత్తకుప్పలు, మురుగునీటితో దుర్వాసన వస్తోందని, స్థానికులు ఉండలేకపోతున్నారని వార్డు సభ్యురాలు సుశీలమ్మ, ఫ్లోర్ లీడర్ ముత్తుకూరు లక్ష్మమ్మ ప్రశ్నించారు. పారిశుద్ధ్య కార్మికులను పంపి, సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ చెప్పారు.

జన్మభూమి విజయవంతానికి పిలుపు



సర్పంచులు, ఎంపీటీసీలతో సమీక్షిస్తున్న ఎంపీడీవో నారాయణ

ఓజిలి, న్యూస్‌టుడే : వచ్చే నెల 2 నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమం విజయవంతానికి ప్రతిఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఎంపీడీవో నారాయణ అన్నారు. ఓజిలిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన శనివారం సర్పంచులు, ఎంపీటీసీలతో సమీక్షించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమ ఏర్పాట్లను గ్రామాల్లో పక్కగా నిర్వహించి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేలా పాలకులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ రమేష్, తహసీల్దారు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేటపట్టణం: నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జన్మభూమి మాఊరు కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశమయ్యారు. జనవరి రెండో తేదీ నుంచి జరిగే జన్మభూమి మాఊరు కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. మండలంలోని 18 పంచాయతీలను రెండుగా విభజించి ఎంపీడీవో, తహసీల్దారు బృందాలు పాల్గొనున్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కన్నెమ్మ, తహసీల్దారు మైత్రేయ, ఎంపీడీవో శివయ్య, ఎంఈవో శ్రీనివాసులు, గృహ నిర్మాణశాఖ ఏఈ రమణయ్య, వ్యవసాయ శాఖ ఏవో కవిత, సూపర్‌వైజర్ ఉమామహేశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భవాని, ఇతర శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.



పెళ్లకూరు: మాట్లాడుతున్న నాగప్రసాద్

పెళ్ళకూరు : జనవరి 2 నుంచి మండలంలో నిర్వహించే జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రజలతో కలిసి విజయవంతం చేయాలని ఎంపీడీవో నాగప్రసాద్ కోరారు. పెళ్లకూరు వెలుగు కార్యాలయంలో శనివారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 పంచాయతీల్లో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభల్లో స్థానికులు వారి సమస్యలు విన్నవించవచ్చన్నారు. సమావేశంలో తహసీల్దారు నాగరాజలక్ష్మి, వైద్యాధికారి రమణయ్య, ఏఈలు మనోజ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నేడూ ఆస్తిపన్ను చెల్లించవచ్చు..

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట పురపాలక సంఘంలో ఆస్తిపన్ను బకాయిలను ఆదివారం కూడ చెల్లించవచ్చునని రెవెన్యూ అధికారి పోతురాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఎలాంటి వడ్డీ లేకుండా డిసెంబరు 31వ తేదీ లోగా గృహ యజమానులు ఆస్తిపన్ను చెల్లించే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆస్తిపన్ను వసూలు చేస్తున్నామని, గురువారం ఒక్కరోజే పురపాలక సంఘానికి రూ.4.50 లక్షల మేర ఆస్తిపన్ను జమ అయినట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రజలందరూ పురపాలక సంఘం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

ప్రధానోపాధ్యాయులకు సన్మానం




వెంకటరమణను సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు.. ప్రకాశమ్మ దంపతులను సన్మానిస్తున్న విద్యాధికారి మస్తానయ్య

వేణుంబాక(దొరవారిసత్రం), న్యూస్‌టుడే: మండలంలోని వేణుంబాక ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతల వెంకటరమణ శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను యూటీఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి దారా మస్తానయ్య పాల్గొని వెంకటరమణ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి మస్తాన్‌బాబులు, యూటీఎఫ్ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తలంపాడు ప్రధానోపాధ్యాయినికి.. : మండలంలోని తల్లంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని దారా ప్రకాశమ్మ శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆమెను ఘనంగా సన్మానించారు. స్థానిక విద్యాధికారి దారా మస్తానయ, తడ మండల విద్యాధికారి పూర్ణచంద్రరావు, విశ్రాంత విద్యాధికారి గౌరమ్మ ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు సువర్ణావకాశం

ఒక్కో కుటుంబానికి రూ.30 వేల అప్పు ● కానరాని ప్రచారం



న్యూస్‌టుడే- నాయుడుపేటపట్టణం

అట్టడుగు వర్గాలకు ఆర్థిక స్వావలంబన కలిగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకున్నాయి. చదువుకు దూరంగా ఉంటూ ప్రభుత్వం నుంచి ఎటువంటి ఫలాలు పొందకుండా నిరుపేదరికంతో జీవనం సాగిస్తున్న సంచార జాతులవారికి కొంత చేయూత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాయి. ఇప్పటి వరకూ ఎటువంటి ప్రయోజనం పొందక బతుకుపోరాటం సాగిస్తున్న వారికి సాయం చేసేందుకు అడుగులు వేస్తున్నాయి. రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా అన్ని విధాలుగా అత్యంత వెనుకబడిన వర్గాలకు సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అధికారులు ఎంపిక చేసిన కులాల వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలుపుతోంది. దీనిపై సరైన ప్రచారం లేక సంబంధిత కులాలవారు దరఖాస్తులు చేసుకోవడంలో జాప్యం జరుగుతోంది.

జిల్లాలో వెనుకబడిన తరగతుల జాబితా పరిధిలోకి వచ్చే బీసీ-ఏ క్యాటగిరికి చెందిన దొమ్మర, దాసరి, గంగిరెద్దుల, జంగం, జోగి, కటిపాపల, మొండిబండ, బండ, పిచ్చిగుట్ట వశరాగ్, పాముల, వీరముష్టి, వీరభద్ర అనే పది కులాలవారిని ప్రభుత్వం అత్యంత వెనుకబడిన కులాలుగా గుర్తించింది. వీరికి రూ.30 వేల చొప్పున అప్పును వారి ఖాతాల్లో వేసేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. వీరికి బ్యాంకు సహాయం లేకుండా అత్యంత వెనుకబడిన కులాల కార్పొరేషన్ కింద రూ.27 వేలు, రూ.3 వేలు అప్పుకింద సంబంధిత కులాల యజమానుల ఖాతాల్లో జమచేస్తారు. సాయం పొందాలంటే పట్టణాల్లో రూ.75 వేలు, గ్రామాల్లో రూ.60 వేలుగా ఆదాయ ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుంది. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో అత్యంత వెనుకబడిన కులాల కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం పొందడానికి కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, నమోదు చేసుకోవాల్సి ఉంది.

కార్పొరేషన్ ద్వారా సాయం

సంచార జాతులకు చెందినవారు వృత్తిరీత్యా చదువుకు దూరంగా జీవనం సాగిస్తున్నారు. వీరికి ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం పూనుకుంటోంది. ఈ తరగతుల ప్రజలు స్వాతంత్ర్యం నుంచి అట్టడుగు వర్గంగా జీవనం సాగిస్తున్నారు. బ్రిటిష్ ప్రభుత్వ కాలం నుంచి వీరు అణచివేతకు గురవుతున్నారని ప్రభుత్వాలు గుర్తించాయి. వీరికి ప్రభుత్వ పథకాల గురించి పెద్దగా తెలియదని, సంచార జీవనానికి అలవాటు పడ్డారని పేర్కొంటూ ప్రభుత్వం బ్యాంకులతో సంబంధం లేకుండా కార్పొరేషన్ ద్వారా సాయం చేసేందుకు ముందడుగు వేస్తోంది.

సాంఘిక, రాజకీయ, ఆర్థిక వెనుకబాటుతనం

విముక్త జాతులకు చెందిన వీరు అత్యంత నిరాదరణ, అణచివేతకు గురైన వర్గాలుగా ప్రభుత్వాలు గుర్తించాయి. వీరికి అవసరమైన సదుపాయాల కల్పనకు చొరవ తీసుకుంటున్నాయి. వారిలో సాంఘిక, ఆర్థిక రాజకీయ విద్య స్థాయి పెంచేందుకు వనరులు, నైపుణ్యం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వీరిలో అధిక శాతం మంది నిరక్షరాస్యులుగా ఉండటంతో ప్రభుత్వ పథకాలపై అవగాహన లేక వాటిని పొందలేకపోతున్నారు. అభివృద్ధి పథకాలు పొందేందుకు బ్యాంకులు, ఇన్సూరెన్సు అవకాశాలు ఉండటం చాలా తక్కువ. చాలామంది జనన మరణ నమోదు, ఓటరు నమోదు చేసుకోవడం, రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ నమోదు చేసుకోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. పాఠశాలలు, కళాశాలల్లోనూ ప్రవేశం, ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరడం, అవసరమైన రికార్డులు పొందడంలో విఫలమవుతున్నారు. రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లకు దూరంగా ఉన్నారు. ఇతరులతో పోటీ పడలేకున్నారు. దీంతో వారికి ఆర్థిక సాయం అందించేలా దరఖాస్తులను ఈనెల 15వ తేదీ చివరి తేదీగా అత్యంత వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ పేర్కొంది. మండల అధికారులు ప్రచారం చేస్తున్నా స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో గడువు పెంచితే అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తులు చేసుకుని నగదు పొందే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

వీధుల్లో చెత్త వేస్తే జరిమానా



రాజగోపాల్‌రావు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట పట్టణ వీధుల్లో ఎక్కడైనా చెత్త వేస్తే జరిమానా విధిస్తామని కమిషనర్ రాజగోపాల్‌రావు హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా సూళ్లూరుపేట పురపాలక సంఘాన్ని శుభ్రత పట్టణంగా చేయాలన్న తలంపుతో ముందుకెళ్తున్నామని, ఇందుకు స్థానికులు సహకరించాలని ఆయన కోరారు. జనవరి ఒకటి నుంచి ఎవరైనా వీధుల్లో చెత్త వేస్తే.. రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు జరిమానా విధిస్తామన్నారు. వీధుల్లోని చెత్తను ఎప్పటికప్పుడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నామని తెలిపారు.

రంగపెరుమాళ్ గ్రామోత్సవం



భక్తిగీతాలు ఆలపిస్తున్న భక్తులు

వెంకటగిరి(తడ), న్యూస్‌టుడే: మండలంలోని వేనాడులో వైకుంఠ ఏకాదశి ముగింపు ఉత్సవాలు శనివారం వేడుకగా జరిగాయి. ఇక్కడి శృంగీశ్వర శ్రీరంగపెరుమాళ్ ఆలయంలో భజన బృందాలు చేపట్టిన అఖండ భజన మధ్యాహ్నం వరకు సాగింది. ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేతుడైన రంగపెరుమాళ్‌కు క్షీరాభిషేకం జరిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం భజన బృందాలు వెంటరాగా గ్రామ వీధుల్లో ఉత్సవమూర్తులను ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు సుదర్శన్ మొదలియార్, శ్రీరాములు మొదలియార్, సదానంద మొదలియార్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



విజేతలకు బహుమతులు అందిస్తున్న మాజీ ఎంపీ నెలవల

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడా నైపుణ్యంతో రాణించి నట్లే జీవితంలో కూడా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాజీ ఎంపీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెలవల సుబ్రమణ్యం అన్నారు. నాయుడుపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మూడు రోజులుగా జరిగిన 96వ గ్రిగ్స్ పోటీల్లో విజేతలకు శనివారం రాత్రి బహుమతులు అందించారు. జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే అవకాశాలు బాగుంటాయన్నారు. జడ్పీటీసీ సభ్యులు పి.శ్రీరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత దొరకుతుందన్నారు. హెచ్ఎం దొరస్వామి, వ్యాపారి నారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మునిశేఖర్, విద్యార్థులు, పీఈటీలు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో ఫైనల్స్ ఇంకా జరగాల్సి ఉంది.

ఎయిడ్స్‌పై అవగాహన

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడు పేటలోని నవజీవన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో శనివారం మహిళలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. న్యాయవాది, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఈశ్వరయ్య ఎయిడ్స్ గురించి వివరించారు. సంస్థ ప్రతినిధి బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందలహరి బోధనపై శిక్షణ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట నగర పంచాయతీ ఎన్ఎస్ఆర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల్లో శనివారం ఆనందలహరి కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు కొన్ని విషయాలపై అవగాహన కల్పించారు. రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న శిక్షణ శనివారంతో ముగిసింది. దుత్తలూరు నుంచి వచ్చిన ఎన్.నరసింహులు విద్యార్థులకు తెలుగు, లెక్కలు, సైన్సు, ఆంగ్లంలో బోధనపై వివరించారు. చిన్నారులు ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో నింపడంపై తెలిపారు. చిన్నారులు తెల్లతెర వెనుక బొమ్మలాటలతో మాట్లాడుతూ చేసిన నాటకం ఎంతగానో ఆకట్టుకుంది. ఆనందలహరి బోధన సరికొత్త రీతిలో విద్యార్థులను మనస్సును హత్తుకునేలా ఆడుతూ పాడుతూ ఉంటుందని మాస్టర్ కోచ్‌లు సురేష్‌బాబు, ఆత్మకూరు డివిజన్ మాస్టర్ కోచ్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు.

బాలల వైజ్ఞానిక ప్రదర్శన వెబ్‌సైట్ ప్రారంభం



వెబ్ సైట్‌ను ప్రారంభిస్తున్న జిల్లా పాలనాధికారి ముత్యాలరాజు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: నగరంలోని సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిషుమీడియం పాఠశాలలో జనవరి 3నుంచి జరుగనున్న రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన వెబ్‌సైట్‌ను శనివారం జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు తన చాంబర్‌లో ప్రారంభించారు. ఈ ప్రదర్శనకు సంబంధించిన నమూనాల వివరాలను సైన్సు ఉపాధ్యాయులు వెబ్ సైట్‌లో పొందుపరచాలని తెలిపారు. వివరాలకు 7995502776, 9440514620 నెంబర్లతో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, సైన్స్ అధికారిణి రాధారాణి పాల్గొన్నారు.

క్రమశిక్షణ తప్పిన ప్రధానోపాధ్యాయుడు : డీఈవోకు ఫిర్యాదు



ప్రధానోపాధ్యాయుడి వద్దకు చేరిన గ్రామస్థులు

బండకిందపల్లి(దుత్తలూరు), న్యూస్‌టుడే : తప్పతాగిన మత్తులో పాఠశాలకు వచ్చిన ఓ ప్రధానోపాధ్యాయుడి సంఘటన శనివారం దుత్తలూరు మండలం బండకిందపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగింది. ఆ ప్రధానోపాధ్యాయుడిని గ్రామస్థులు నిలదీశారు. ప్రధానోపాధ్యాయుడు వై.పెంచల నరసయ్య నిత్యం మద్యం తాగి పాఠశాలకు వస్తుండేవాడు. ఈ విషయం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చెప్పడంతో గ్రామస్థులు పలుసార్లు ప్రధానోపాధ్యాయుడిని నిలదీశారు. ఇలా మళ్లీ జరిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళతామని హెచ్చరించారు. స్థానిక ఎంఈవో కూడా సదరు ఉపాధ్యాయుడిని మద్యం తాగి పాఠశాలకు వస్తే తగిన చర్యలు తీసుకుంటామనడంతో కొన్ని రోజులు మామూలుగా ఉన్నా ఆ ఉపాధ్యాయుడు మళ్లీ యథాప్రకారం మద్యం తాగి పాఠశాల విధులకు హాజరవుతుండటంతో గ్రామస్థులు గమనించారు. ఉదయం 11.00 గంటలకు పాఠశాలకు వచ్చిన ఆ ఉపాధ్యాయుడిని గ్రామస్థులు నిలదీశారు. ఉపాధ్యాయులే ఈ విధంగా చేస్తే విద్యార్థుల పరిస్థితి ఏంటని నిలదీశారు. మద్యం మత్తులో తూగుతూనే మూమెంట్ రిజిస్టర్‌లో ఎంఈవో కార్యాలయానికి వెళుతున్నట్లు రాసి ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. వెంటనే గ్రామస్థులు డీఈవోకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి తీరు గురించి ఫిర్యాదు చేశారు. స్పందించిన డీఈవో శామ్యూల్ వెంటనే కావలి ఉప విద్యాశాఖాధికారికి వెంటనే విచారణ చేపట్టాలని ఆదేశించారు. కావలి ఉప విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు వింజమూరు మండలం ఊటుకూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకరావును పాఠశాలకు వెళ్లి విచారించాలని సూచించారు. దీంతో పాఠశాలకు వెళ్లి గ్రామస్థులు, ఉపాధ్యాయుల నుంచి రాతపూర్వకంగా ప్రధానోపాధ్యాయుడి ప్రవర్తన గురించి రాయించుకున్నారు. ఈ నివేదికలను ఉన్నతాధికారులు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ విషయమై విద్యాకమిటీ ఛైర్మన్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఇలా చేయడం మంచి పద్ధతి కాదని సంబంధిత ఉపాధ్యాయుడికి అనేకసార్లు చెప్పామన్నారు. ఎంఈవోకు కూడా ఫిర్యాదు చేశామన్నారు.

మైనారిటీలపై దాడులను అరికట్టాలి



మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

వెంకటగిరి ,న్యూస్‌టుడే : దేశం, రాష్ట్రంలో భాజపా, తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న విధానాల వల్ల మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. శనివారం ర.భ అతిథిగృహంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాజమండ్రిలోని ఓ మసీదులో వ్యక్తిని దారుణంగా చంపేసి ఖురాన్‌ను దగ్ధం చేశారన్నారు. భాజపా పాలనలో మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రతి సోమవారం పోలవరం అంటున్న సీఎంకు మన్నవరం, దుగరాజపట్నం కనపడడం లేదన్నారు. ఇంటింటికి ఉద్యోగం అంటూ ప్రచారం చేశారు. తీరా గ్రామానికి కూడా ఒక ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను దారుణంగా దెబ్బతీశారని విమర్శించారు. జీఎస్టీ వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన వారే పాలించారన్నారు. వీరి పాలనకు చరమగీతం పాడాలంటే మిగతా సామాజిక వర్గాలన్నీ ఏకం కావాలన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ సీఎం పదవి కోసం పరుగులు తీస్తున్నారన్నారు. అతను చేపట్టింది పాదయాత్ర కాదని దండయాత్ర అంటూ ఎద్దేవా చేశారు.

వెంకటగిరి

వేడుకగా కోనలో కల్యాణం

పెంచలకోన(రాపూరు).న్యూస్‌టుడే: రాపూరు మండలం పెంచలకోన పుణ్యక్షేత్రంలో శనివారం స్వామి,అమ్మవార్ల కల్యాణం వేడుకగా నిర్వహించారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. స్వామి అమ్మవార్లకు కానుకలు సమర్పించారు. అనంతరం సహస్ర దీపాలంకార సేవ నిర్వహించారు. ఈవేడుకల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి శనగవరం శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

144వ జీవోను రద్దుచేయాలి

కలువాయి, న్యూస్‌టుడే: 144వ జీవోను రద్దుచేయాలని, 84వ జీవోను కొనసాగించిలని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి సభ్యులు పేర్కొన్నారు. కలువాయిలో వెంకటరెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లిలో నివసిస్తున్న బేడ బుడగ జంగం వారు బస్టాండ్ కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్ లాజారస్‌కు వినతిపత్రాన్ని సమర్పించి తమకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని కోరారు.

సస్పెన్షన్లు.. రికవరీలు!

ఉపాధి పథకంలో అక్రమాలు

బాలాయపల్లిలో అమలు తీరిది

బాలాయపల్లి, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం నిధుల వినియోగంలో వరుసగా సస్పెన్ల పర్వం.. తాజాగా వారి నుంచి రూ. 22 లక్షలు రికవరీకి ఆదేశాలు. బాలాయపల్లి మండలంలో మే నెలలో నిర్వహించిన 9వ వార్షిక సామాజిక తనిఖీల నివేదికల పుణ్యమా అని ఇక్కడ 21 మందికి రికవరీతోపాటు సస్పెన్షన్ వేటు వేస్తూ జిల్లా డ్వామా కార్యాలయం నుంచి మండల పరిషత్ కార్యాలయానికి శుక్రవారం ఆదేశాలు చేరడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

2016- 17వ సంవత్సరంలో మండలంలోని 24 పంచాయతీల్లో కలిపి రూ. 13 కోట్లదాకా వెచ్చించి ఉపాధి పనులు చేసారనేది దస్త్రాలు చెబుతున్నాయి. పెరిమిడి పంచాయతీలో రూ. 2 కోట్లకు దాటిపోయిందీ ఖర్చు. ఈ పనుల నిర్వహణపై మే మూడో వారంలో సామాజిక తనిఖీ ప్రజాబహిరంగ వేదిక నిర్వహించారు. వందలాది పంటకుంటలు తవ్వారనేది పనుల నిర్వహణ దస్త్రాల ద్వారా వెల్లడయింది. ఈ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సామాజిక సిబ్బందికి అసలు



జయంపు చెరువులో పంటకుంట

అవసరమే లేని చోట్ల మట్టితవ్వారని తేలాయి. పైపెచ్చు రైతుల సొంత భూముల్లో పంటకుంటలు తవ్వి వర్షపు నీరు నిలబెట్టుకునేందుకు వీటిని నిర్మించాల్సి ఉంది. వీటన్నింటికీ సంబంధిత భూవివరాలతో యజమానుల పేర్లతో ఆన్‌లైన్లో పొందపరచాలి. మూడు దశల్లో ఫోటోలను లబ్ధిదారులతో కలిపి తీసి కంప్యూటరీకరణ చేయాల్సి ఉంది. ఇదేమీ పట్టదన్నట్లు మండలంలో తంతు సాగిందని సామాజిక తనిఖీలో తేటతెల్లమైంది. ఎక్కువగా చెరువులు, అటవీ భూములు తదితర ప్రదేశాల్లో ఇష్టారాజ్యంగా తవ్వకాలు సాగించినట్లు బహిరంగమయ్యాయి. పైగా యంత్రాలను వాడారనేది కూడా అవగతమైంది. నాడెప్ కంపోస్టుపిట్లు అనేకం అనవసరంగా నిర్మించినట్లు తేలాయి.



పెరిమిడి పంచాయతీ బొల్లవారిపాళెంలో నిర్మాణాలు

☛ 2015- 16లో బావుల్లో పూడికతీత పనుల్లో ఘరానా మోసమే వెలుగుచూసింది. అప్పటి సామాజిక తనిఖీ సభలో సుబ్రమణ్యం గ్రామంలోనే పలు బావుల్లో పూడిక తీయకనే ఓ సాంకేతిక సహాయకులు కనుసన్నల్లో అక్రమాలు యథేచ్ఛగా సాగాయని ఆరోపణలు వచ్చాయి. పల్లిపాడు, మన్నూరు తదితర చోట్ల కూడా ఈ తంతు సాగింది. ఉపాధి పథకం ప్రవేశం నుంచి నిధుల వినియోగం జిల్లాలోనే మొదటి, రెండో స్థానంలో ఉన్న ఈ మండలం.. నాణ్యతలో మాత్రం వెనుకబాటులో ఉందనే కథనాలు వరుసగా 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి.

వరుసగా మూడు సార్లు వేటు

2016 నవంబరు నుంచి ఇక్కడి ఉపాధి సిబ్బందిపై మూడు సార్లు సస్పెన్షన్ల వేటు పడింది. తొలుత ఇక్కడి కడగుంటలో పంటకుంటల నిర్మాణాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలపై విజిలెన్స్ తనిఖీలు సాగాయి. ఈ నివేదికల ఫలితంగా అప్పటి సాంకేతిక సహాయకులు రియాజ్, ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్, క్షేత్ర సహాయకులను సస్పెండ్‌చేశారు. అప్పటి నుంచి రియాజ్‌కు విధులు అప్పగించకపోగా తాజాగా మరోసారి సస్పెన్షన్ చేయడంతోపాటు రూ. 3.40 లక్షలు రికవరీకి పేర్కొన్నారు. జూన్‌లో ఓ సారి ఏపీవోతోపాటు ముగ్గురు టీఏలు, ఈసీ సస్పెన్షన్‌కు గురయ్యారు. తాజాగా మే నెల సామాజిక తనిఖీల తరువాత ఒక ఏపీఎం, నలుగురు సాంకేతిక సహాయకులు, ఇద్దరు ఈసీలు.. విధుల నుంచి తొలగించిన మరో సాంకేతిక సహాయకుడిపై వేటు పడింది. వీరిలో పనిచేస్తున్న పలువురు వేర్వేరు చోట్లకు బదిలీపై వెళ్లారు. సస్పెన్షన్‌కు గురైన నలుగురు క్షేత్ర సహాయకులు, 9 మంది సీనియర్ మేటీలకు చెక్‌పెట్టడంతోపాటు వారి నుంచి రూ. 6.68 లక్షలు రికవరీకు ఆదేశాలివ్వడం కలకలం రేపుతోంది. మరోవైపు ఉపాధి పనుల్లో మెటీరియల్ సరఫరా చేసే వారికి కూడా కొన్ని చోట్ల రికవరీలు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎంపీడీవో

రాపూరు,న్యూస్‌టుడే: జనవరి 2నుంచి 11దాకా జరిగే జన్మభూమి మాఊరు సభలను విజయవంత చేయాలంటూ శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అధికారులు ప్రజా ప్రతినిధులంతా హాజరుకావాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దీర్ఘకాలిక సమస్యల్ని పరిష్కరించుకోవాలని కోరారు. ఈనెల 4న మండల సర్వసభ్యసమావేశం జరుగుతుందని మండలాధ్యక్షురాలు మోపూరు పద్మ పేర్కొన్నారు. ఆమె అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో తహసీల్దార్ అనురాధ, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు పచ్చిగర్ల రత్నం తదితరులు పాల్గొన్నారు.

నిధుల సద్వినియోగంతో ఆసుపత్రి అభివృద్ధి

సైదాపురం, న్యూస్‌టుడే: ఆసుపత్రి నిర్వహణకోసం వచ్చే నిధుల్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందుతుందని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అద్యక్షులు కృష్ణయ్యనాయుడు అన్నారు. సైదాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధికోసం అందిన నిధులు, వాటి వినియోగంపై చర్చించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి పాల్‌జాన్సన్, కమిటీ సభ్యులు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

పంగిలిలో పల్లెనిద్ర

పంగిలి(రాపూరు),న్యూస్‌టుడే: రాపూరు మండలం పంగిలిలో శనివారం రాత్రి వైకాపా నేతలు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి నేతృత్వంలో ఊరంతా తిరిగి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలడిగి తెలుసుకున్నారు. ఈమేరకు పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. వైకాపా అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి, సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. ఆయన వెంట జడ్పీటీసీ సభ్యురాలు శకుంతల,మండల వైకాపా నాయకులు పాపకన్ను దయాకర్‌రెడ్డి, బండి కృష్ణారెడ్డి, బత్తిన పట్టాభిరామిరెడ్డి, స్థానిక నాయకులు మందపల్లి నరసింహులు, అబ్బిరెడ్డి, కూకాటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ ఛైర్మన్ పరామర్శ

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయికి చెందిన బులగాకుల జయరామిరెడ్డి కుటుంబాన్ని ఆయన కుమారుడు ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు శేఖర్‌రెడ్డిని జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి శనివారం పరామర్శించారు. జయరామిరెడ్డి శుక్రవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన అంత్యక్రియలకు జడ్పీ ఛైర్మన్‌తోపాటు జడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచులు హాజరయ్యారు.

ఐటీ సహా ఇతర రంగాల్లో ప్రావీణ్యం అవసరం

గంగవరం(కోవూరుగ్రామీణం), న్యూస్‌టుడే: ఐటీ రంగంతో పాటు ఐటీకి అనుబంధంగా ఉన్న ఇతర రంగాల్లో ప్రావీణ్యం సాధిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని బహవన్ సైబర్‌టెక్ సంస్థ చీఫ్ ఇన్ఫర్మేషన్ అధికారి శ్రీచంద్రన్ తెలిపారు. సీఎస్‌ఈ, ఐసీటీ అకాడమీ ఆధ్వర్యంలో ఏడబ్ల్యూఎస్, ఇండస్ట్రీ ఎక్స్‌పర్టేషన్ అనే అంశంపై బీటెక్ తృతీయ, చివరి సంవత్సర విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. తెలివితేటలు కలిగిన, నైపుణ్యం సంపాదించిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. చెన్నైకి చెందిన వర్చునా పొలారస్ సంస్థ సీనియర్ హెచ్ ఆర్ మేనేజర్ భరత్‌మోహన్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు కాన్ఫిడెన్స్, కమ్యునికేషన్, ఆటిట్యూడ్, ఆప్టిట్యూడ్ బేసిక్స్ అనే ఐదు అంశాల్లో పట్టు సంపాదించి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.



వెంకటగిరి
త్రిభువని : ఎంసీఏ
జ్యోతిమహల్ : 2 కంట్రీస్
రాపూరు
శ్రీనివాస : ఎంసీఏ
వెంకటేశ్వర : హలో

బహిరంగ మలవిసర్జన నిర్మూలనే ధ్యేయం : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

క్రాస్‌రోడ్డు (వెంకటగిరి) , న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా బహిరంగ మలవిసర్జన నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని క్రాస్‌రోడ్డు శనివారం ఆత్మగౌరవం బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తగా ప్రజారోగ్యం కాపాడేందుకు విస్తృతంగా కృషి చేస్తున్నాయన్నారు. ప్రతి ఇంటా మరుగుదొడ్డి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం మరుగుదొడ్డి నిర్మాణాలకు రూ. 15 వేలు వంతున లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. నూరుశాతం ఓడీఎఫ్ సాధించడమే లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యపరచి వారికి బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే నష్టాలపై ప్రచారం చేస్తున్నామన్నారు. జన్మభూమిలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందన్నారు.

డక్కిలి (బాలాయపల్లి), న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్రకు ప్రధానమైన ఆత్మగౌరవ దీక్షను నియోజకవర్గ ప్రజలు విజయవంతం చేయడంలో ముందంజలో నిలవాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆకాంక్షించారు. ఈ పథకంలో ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించడంలో జిల్లాకే డక్కిలి ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. డక్కిలిలో శనివారం ఆత్మగౌరవ దీక్షపై వినూత్నరీతిలో చైతన్య కార్యక్రమం నిర్వహించారు. గురుకుల విద్యాలయ మైదానం నుంచి డక్కిలి మీదుగా జాతీయ రహదారిపై వెంకటగిరి క్రాస్‌రోడ్ల కూడలి వరకు మొత్తం 19 కిమీ దూరం ఎమ్మెల్యే నేతృత్వాన ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత ప్రారంభ సభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ రాష్ట్రంలోనే ఆత్మగౌరవ పథకంలో నెల్లూరు జిల్లా ప్రథమంగా నిలిచి నూరు శాతం ఓడీఎఫ్ ప్రకటించడం అందరికీ గర్వకారణమన్నారు. ఇందులో డక్కిలి మండలం తొలివిడత ఓడీఎఫ్ ప్రకటించుకుందని వివరిస్తూ.. మండలంలో మొత్తం 7,864 నిర్మాణాలు పూర్తయినట్లు వివరించారు. అయితే జిల్లా అధికారయంత్రాంగం వీటన్నింటినీ వినియోగంలోకి తీసుకురావడానికి 41 రోజులపాటు ఓ మండలంగా నిర్ణయించి దీక్ష చేపట్టిందని వివరించారు. ఇందుకు పాఠశాలల విద్యార్థులు, కళాశాలల యువత తమ ఇళ్లల్లోని వారికి తగిన అవగాహన కల్పించి దీక్ష జయప్రదం కోసం తోడ్పాటునివ్వాలని పిలుపునిచ్చారు. మొత్తం 300 ద్విచక్రవాహనాల్లో ఈ ర్యాలీ సాగిందని జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో పుర ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు, ఆత్మగౌరవ పథకం జిల్లా సమన్వయకర్త సుస్మితారెడ్డి, ఆర్‌డబ్ల్యూస్ ఎస్‌ఈ కృష్ణారెడ్డి, మండలాధ్యక్షులు పోలంరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, మండల తెదేపా అధ్యక్షులు కోటిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ద్విచక్రవాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి

పంచాయతీకి అదనపు ఆదాయం

తలుపూరు(సైదాపురం), న్యూస్‌టుడే: మండలంలోని తలుపూరు చెరువులో చేపల పెంపకం కోసం నిర్వహించిన వేలం పాటల ద్వారా పంచాయతీకి ఆరు లక్షల రూపాయలు అదనపు ఆదాయం సమకూరినట్లు ఎంపీడీవో స్వరూపరాణి తెలిపారు. పంచాయతీ పరిధిలోని చెరువులోకి తెలుగుగంగ నీరు వచ్చి చేరడంతో పంచాయతీ ద్వారా చేపల పెంపకం కోసం శనివారం వేలంపాటలు నిర్వహించినట్లు ఆమె చెప్పారు.

కండలేరు నీటి మట్టం

కండలేరుడ్యాం(రాపూరు),న్యూస్‌టుడే: రాపూరు మండలం కండలేరు జలాశయంలో రోజురోజుకీ నీటిమట్టం తగ్గుముఖం పడుతోంది. శనివారానికి 70.080మీటర్ల నీటి మట్టానికి పడిపోయింది. దీంతో జలాశయంలో 17.665 టీఎంసీల నీటి సామర్థ్యం నిల్వ ఉన్నట్లు కండలేరు ఇంజినీర్లు తెలిపారు. ఎస్‌కెఎఫ్‌ఎఫ్ ద్వారా కండలేరు జలాశయానికి ప్రవహించే నీటి ప్రవాహాన్ని పూర్తిగా ఆపేశారు. ప్రస్తుతం కండలేరు జలాశయం నుంచి సాగనీటి అవసరాల నిమిత్తం కండలేరు ఎడమకాలువకు ఎత్తిపోతల పథకం ద్వారా 240 క్యూసెక్కులు, కండలేరు లోలెవెల్ స్లూయిస్ ద్వారా మరో 170క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. అలాగే కండలేరు పికప్ ఏరుద్వారా(పిన్నేరువాగు)150క్యూసెక్కుల లెక్కన విడుదల చేస్తున్నారు.

ఉత్కంఠగా గ్రిగ్స్ పోటీలు

సత్తా చాటిన క్రీడాకారులు

వెంకటగిరి , న్యూస్‌టుడే : వెంకటగిరి పట్టణం ఆదర్శ పాఠశాలలో నియోజకవర్గం స్థాయిలో జరుగుతున్న గ్రిగ్స్ పోటీలు ఉత్కంఠగా సాగాయి. మూడో రోజు శనివారం పలు పోటీలు నిర్వహించారు. సీనియర్ బాలురు విభాగం ఫుట్‌బాల్‌లో డక్కిలి జడ్పీ, హాకీలో డక్కిలి డి.వడ్డిపల్లి, వాలీబాల్‌లో జడ్పీ చాగణం, సాఫ్ట్‌బాల్‌లో రాపూరు ప్రభుత్వ పాఠశాల విజేతలుగా నిలిచాయి. కుస్తీ విభాగంలో డక్కిలి జడ్పీ, అమ్మపాళెం జడ్పీ, జూనియర్ బాలురు కుస్తీ విభాగంలో డి.వడ్డిపల్లి, డక్కిలి విజయం సాధించాయి. సీనియర్ బాలికలు బాస్కెట్‌బాల్ విభాగంలో డి.వడ్డిపల్లి జడ్పీ ,షటిల్ విభాగంలో ఎస్‌బీటీ జీహెచ్‌ఎస్ రాపూరు, కబడ్డీ విభాగంలో జడ్పీ అమ్మపాళెం విజేతలుగా నిలిచాయి. మూడో రోజున విద్యార్థులకు సకాలంలో భోజనాలు అందించారు. దీంతో విద్యార్థులు భోజనాలు చేసి పోటీల్లో పాల్గొన్నారు.





టెన్నికాయిట్ అడుతున్న విద్యార్థులు .. కబడ్డీ పోటీలో బాలికలు

క్రీడల్లో మరింత ప్రతిభ చాటాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే : క్రీడా పోటీల్లో విద్యార్థులు మరింత ప్రతిభ చాటాలని పుర అధ్యక్షురాలు దొంతు శారద పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాలలో గ్రిగ్స్ పోటీలు మూడు రోజున పలువురు విద్యార్థులకు శనివారం రాత్రి బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమి సహజమేనన్నారు. క్రీడాకారులు వెంకటగిరి ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటాలన్నారు. మంచి వ్యాయామ డైరెక్టర్లు ఉన్నారని వారి సహకారంతో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. లక్ష్మీ ప్రసన్న ఛారిటీబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గుణకల ధనుంజయ మాట్లాడుతూ విద్యార్థులు చదువు సహా క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలు శారీరక,మానసిక శక్తిని ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ బాలురు వ్యక్తిగత చాంఫియన్ షిప్ విభాగంలో సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలకు చెందిన విద్యార్థి రాజా ఎంపికయ్యాడు. జూనియర్ విభాగంలో రాపూరు వేపినాపికి చెందిన చిరంజీవి, సీనియర్ బాలికలు వ్యక్తిగత ఛాంఫియన్ షిప్‌ను వెంకటగిరికి చెందిన కస్తూర్బా గాంధీ విద్యార్థిని లీలావతి,జూనియర్ బాలికల వ్యక్తిగత చాంఫియన్ షిప్‌ను రాపూరుకు చెందిన సుమయా దక్కించుకున్నారు. వీరు పోటీల్లో ప్రతిభ చాటిన వారికి బహమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పీఈటీల సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యులు అపర్ణ, వ్యాయామ అధ్యాపకులు మహేశ్వరరావు, బీరం ప్రదీప్, మనోహరం, జగదీష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. కొన్ని ఆటలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



జూనియర్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్ అందుకున్న విద్యార్థి చిరంజీవి





వాలీబాల్ పోటీలో తలపడుతున్న విద్యార్థులు.. కబడ్డీ విజేతగా నిలిచిన అమ్మపాళెం జట్టు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

వెంకటగిరి , న్యూస్‌టుడే : వెంకటగిరి పట్టణం రెండో వార్డుకు చెందిన సజ్జా చినశంకరయ్య శనివారం మృతి చెందారు. ఇతని కుటుంబ సభ్యులను పుర అధ్యక్షురాలు దొంతు శారద పరామర్శించి అంత్యక్రియల కోసం రూ. మూడు వేలు నగదు అందజేశారు. 23వ వార్డుకు చెందిన చింతగింజల చిన్నమ్మ ఆనారోగ్యంతో మృతి చెందారు. ఈమె అంత్యక్రియల కోసం తన సొంత నగదు రూ. మూడు వేలు అందజేశారు. 3వ వార్డుకు చెందిన ఆదెమ్మ మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చంద్రన్న బీమా ద్వారా రూ. 5 వేలు అందజేశారు. కౌన్సిలర్ ప్రహ్లాద, దొంతుగోపీ, భవాని,సాంఋ,పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ వ్యక్తి మృతి

మసీదుపేట(రాపూరు),న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రాపూరు పంచాయతీ పరిధిలోని మసీదుపేటకు చెందిన గొర్రెల వ్యాపారి రేవూరు నాగరాజు(58)(అలియాస్ రాజయ్య)నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆయన భార్యతో కలిసి ఈనెల 28న రాత్రి వైద్యం కోసం రాపూరు ప్రభుత్వాసుపత్రికొచ్చి తిరిగి స్వగ్రామం వెళుతూ రోడ్డుదాటుతుండగా అటుగా వస్తున్న కారు ఢీకొంది. ఈప్రమాదంలో నాగరాజు తీవ్రంగా గాయపడడంతో నెల్లూరు తరలించారు. చికిత్సపొందుతూ నెల్లూరులో మృతి చెందినట్టు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలల పనితీరుపై పరిశీలన

మర్లపూడి(సైదాపురం), న్యూస్‌టుడే: మండలంలోని మర్లపూడి పాఠశాల సముదాయం పరిధిలోని పాఠశాలల పనితీరుపై సముదాయ ప్రధానోపాధ్యాయులు చలపతి శనివారం పరిశీలించారు. ఇక్కడి అరుందతీయవాడ పాఠశాలలో మద్యాహ్నభోజన పథకం అమలు, పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాల అమలు, మరుగుదొడ్ల వినియోగంపై ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాజరుశాతంపై దస్త్రాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

అన్నదాన సత్రానికి విరాళం

పెంచలకోన (రాపూరు), న్యూస్‌టుడే: రాపూరు మండలం పెంచలకోన పుణ్యక్షేత్రంలోని దేవస్థాన అన్నదాన సత్ర నిర్వహణకు పొదలకూరు మండలం ఆల్తుర్తికి చెందిన పెనుబల్లి మంజులమ్మ,వెంకటరామిరెడ్డి కలిసి శనివారం రూ.25వేలు విరాళాన్ని దేవస్థాన సిబ్బంది రాధయ్యకు అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన పెనుబల్లి నాగదీపమనోహర్‌రెడ్డి,రిషిక్ రూ.50 వేల విరాళాన్ని అందజేసినట్టు దేవస్థాన సిబ్బంది పేర్కొన్నారు. అనంతరం వారు పెనుశిల లక్ష్మీనరసింహస్వామి,ఆదిలక్ష్మీపాటు ఆంజనేయ, గొల్లబోయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



విరాళం అందజేస్తున్న దాత

ఉదయగిరి

మద్యం సీసాల స్వాధీనం

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి ఎక్సైజ్ పరిధిలోని మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లిలో శుక్రవారం రాత్రి తొమ్మిది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నరసింహారావు శనివారం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయాలు చేస్తున్నట్లు తెలిసిస్తే ప్రజలు తమకు సమాచారం అందించాలన్నారు.

ముగిసిన గ్రిగ్ పోటీలు



కబడ్డీ విన్నర్స్ జడ్పీహెచ్‌ఎస్ చామదల జట్టు

వింజమూరు, న్యూస్‌టుడే : మూడురోజులు హోరాహోరీగా జరుగుతున్న గ్రిగ్ పోటీలు శనివారం ముగిశాయి. 140 టీంలు పాల్గొన్న కబడ్డీలో విజేతగా జడ్పీహెచ్‌ఎస్ చామదల విన్నర్స్‌గా విజయం సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చామదల ఉన్నత పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడు లేకున్నా క్రీడా ప్రాంగణం కూడా లేదు. అయినా నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ జట్టు తన సత్తా చాటింది. శనివారం పూర్తయిన గేమ్స్ వరకు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మెమొంటోలను రవి ఉన్నత పాఠశాల, వెలుగోటి కోటిలింగం అరటి పండ్ల హోల్‌సేల్ మర్చంట్స్ వారు సమకూర్చారు. భారతీయ స్టేట్ బ్యాంకు వారు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పీవీ నారాయణరెడ్డి, డి. మహేష్, ఉదయగిరి జోనల్ సెక్రటరి ఎన్. ప్రభాకర్‌రెడ్డి, ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మద్దూరు గోపాల్‌రెడ్డి, కేవీ రత్నం, జి. శ్రీనివాసులు, జి. బ్రహ్మారెడ్డి, డి. మధు, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వింజమూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయగిరి నియోజకవర్గ స్థాయిలో శనివారం జరిగిన గ్రిగ్స్ గేమ్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన వారు వీరే.

జూనియర్ బాలుర విభాగం :

☛ టెన్నికాయిట్ విన్నర్స్‌గా ఏపీఎంఎస్ ఏపీఆర్ఎస్ గండిపాలెం, రన్నర్స్‌గా ఏపీఎంఎస్ జడ్పీహెచ్‌ఎస్ వి. కె. పాడు టీంలు నిలిచాయి.
☛ రెజిలింగ్ (40 కేజీలు) విన్నర్స్‌గా జడ్పీ బాలుర ఉన్నతపాఠశాల వింజమూరు, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ తెల్లపాడు టీంలు నిలిచాయి.

జూనియర్ బాలికల విభాగం :

☛ ఖోఖో విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ టి. యర్రబల్లి, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ గొట్టిగుండాల టీంలు నిలిచాయి.
☛ టెన్నికాయిట్ విన్నర్స్‌గా ఏపీఎంఎస్ దుత్తలూరు, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ బిజ్జంపల్లి టీంలు నిలిచాయి.



రన్నర్స్‌గా డీమౌంట్‌ఫోర్ట్ ఉన్నత పాఠశాల వింజమూరు జట్టు

సీనియర్ బాలుర విభాగం :

☛ ఫుట్ బాల్ విన్నర్స్‌గా ఏపీఆర్ఎస్ గండిపాలెం, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ ఉదయగిరి టీంలు నిలిచాయి.
☛ కబడ్డీ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ చామదల, రన్నర్స్‌గా డీమౌంట్‌ఫోర్ట్ ఉన్నత పాఠశాల, వింజమూరు టీంలు నిలిచాయి.
☛ ఖోఖో విన్నర్స్‌గా ఏపీఆర్ఎస్ గండిపాలెం, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ తూర్పుయర్రబల్లి టీంలు నిలిచాయి.
☛ వాలీబాల్ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ బసినేనిపల్లి, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ తూర్పుయర్రబల్లి టీంలు నిలిచాయి..
☛ త్రోబాల్ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ చామదల, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ సోమవరప్పాడు టీంలు నిలిచాయి.
☛ బాల్ బ్యాడ్మింటన్ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ కొమ్మి, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ గుండెమడకల టీంలు నిలిచాయి.
☛ వాలీబాల్ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ బసినేనిపల్లి, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ తూర్పుయర్రబల్లి టీంలు నిలిచాయి.
☛ షటిల్ బాల్‌బ్యాడ్మింటన్ విన్నర్స్‌గా ఏపీఆర్ఎస్ గండిపాలెం, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ చామదల టీంలు నిలిచాయి.
☛ సాఫ్ట్‌బాల్ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ సిద్ధనకొండూరు, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ నేకూనాంపేట టీంలు నిలిచాయి.
☛ రెజిలింగ్ విన్నర్స్‌గా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వింజమూరు, రన్నర్స్‌గా ఏపీఎంఎస్ గండిపాలెం, టీంలు నిలిచాయి.

సీనియర్ బాలికల విభాగం :

☛ ఖోఖో విన్నర్స్‌గా ఏపీఎంఎస్ కొండాపురం, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ టి. రొంపిదొడ్ల టీంలు నిలిచాయి.
☛ వాలీబాల్ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ నేకూనాంపేట, రన్నర్స్‌గా జడ్పీ బాలుర ఉన్నతపాఠశాల వింజమూరు టీంలు నిలిచాయి.
☛ బాల్ బ్యాడ్మింటన్ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ గుండెమడకల, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వింజమూరు టీంలు నిలిచాయి. రన్నర్స్‌గా టీంలు నిలిచాయి.
☛ షటిల్ బాల్‌బ్యాడ్మింటన్ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ గుండెమడకల, రన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ కాటేపల్లి టీంలు నిలిచాయి.
☛ సాఫ్ట్‌బాల్ విన్నర్స్‌గా జడ్పీహెచ్‌ఎస్ తెల్లపాడు, రన్నర్స్‌గా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వింజమూరు టీంలు నిలిచాయి.
☛ త్రోబాల్ విన్నర్స్‌గా ఏపీఎంఎస్ కొండాపురం, రన్నర్స్‌గా ఏపీఎంఎస్ దుత్తలూరు టీంలు నిలిచాయి.
☛ టెన్నికాయిట్ విన్నర్స్‌గా ఏపీఎంఎస్ దుత్తలూరు, రన్నర్స్‌గా ఏపీఎంఎస్ జడ్పీహెచ్‌ఎస్ గుండెమడకల టీంలు నిలిచాయి.

6 నుంచి రాజకీయ శిక్షణ తరగతులు

వింజమూరు, న్యూస్‌టుడే : ఎమ్మార్పీఎస్ (రెండు తెలుగు రాష్ట్రాల) రాజకీయ శిక్షణ తరగతులు జనవరి 6 నుంచి నల్లగొండ్ల జిల్లా నాగార్జునసాగర్‌లో జరుగుతాయని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బి. ప్రేమదాస మాదిగ తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో శనివారం ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు - చెప్పు వృత్తిదారులకు రూ. 2 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. మాదిగల సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు కనుగొనేందుకు జనవరి 6, 7వ తేదీల్లో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగపట్ల రమణయ్య, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ మండలాధ్యక్షుడు శ్యామ్యూల్, లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు



మిత్రలకు సూచనలిస్తున్న ఏపీఎం కాంతారావు

ఉదయగిరి, న్యూస్‌టుడే : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పొదుపు సంఘాల నుంచి ఎంపికచేసిన సాధికార మిత్రలు పనిచేయాలని వెలుగు ఏపీఎం కాంతారావు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం మండలంలోని పలు పంచాయతీల నుంచి ఎంపిక చేసిన సాధికార మిత్రలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధికార మిత్రలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే అన్నీ రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు తీసుకెళ్లడంతో పాటు గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌కు సన్మానం



ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తూ ఆదివారం ఉద్యోగ విరమణ చేయనున్న ప్రిన్సిపల్ నల్లప్పను శనివారం కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకుడు నరసింహులు మాట్లాడారు. అనంతరం ప్రిన్సిపల్ నల్లప్ప మాట్లాడుతూ ఇక్కడ అధ్యాపకుల బోధన, విద్యార్థుల క్రమశిక్షణ చక్కగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వేడుకలు

వెలిగండ్ల(కొండాపురం), న్యూస్‌టుడే : మండలంలోని వెలిగండ్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. విద్యార్థులతో వివిధ ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. రవిచంద్ర, మధు తదితరులు పాల్గొన్నారు.

అపస్ క్యాలండర్ ఆవిష్కరణ

వింజమూరు, న్యూస్‌టుడే : స్థానిక ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా సంఘం (అపస్) ప్రాంతీయ కార్యాలయంలో కొత్త సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పలుకూరి వెంగళరెడ్డి మాట్లాడుతూ 2018 నూతన సంవత్సర క్యాలండర్‌ను జాతీయ సమైక్యత, దేశభక్తి పెంపొందించేలా రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో అపస్ నాయకులు వీవీ చలమయ్య, ఎం. శ్రీనివాసులురెడ్డి, డి. ఓబులురెడ్డి, ఎల్. రవి పాల్గొన్నారు.




కాలమానిని ఆవిష్కరిస్తున్న అపస్ నేతలు

మద్యం దుకాణం ఏర్పాటు ఆపాలని వినతి

జలదంకి, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ర.భ శాఖ రహదారిపై ఇండ్ల మధ్యలో మద్యం నిర్వాహకులు కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటుకు సన్నహాలు చేస్తున్నారని దానిని ఆపాలంటూ జలదంకి గ్రామానికి చెందిన పలువురు గ్రామస్థులు శనివారం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల తహసీల్దారు కార్యాలయం, వ్యవసాయ కార్యాలయంతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో నూతనంగా మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేసేందుకు కొందరు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. దీనికి అనుమతులు మంజూరు చేయవద్దంటు సీఐకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పీవీ కృష్ణయ్య, సుల్తాన్‌బీ, మల్లికార్జున్, ఇమాంసా పాల్గొన్నారు.



శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు



ఉదయగిరి
సికిందర్ : హలో
వింజమూరు
లక్ష్మీప్రియ - హలో
సూర్య : ఒక్క క్షణం
దేవతమహల్ : ఎంసీఏ

ఉప్పుతో శుభాకాంక్షల చిత్రం

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం మండలం సంగసానిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపాలనుకున్నారు. దీంతో పాఠశాలలో రెండుగంటలకుపైగా శ్రమించి ఉప్పుతో నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018 రూపొందించారు. ఉప్పుతో రూపొందించిన నమూనా స్థానికులను సైతం ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అజుబా పవిత్రకుమారి ప్రోత్సాహంతో విద్యార్థులు వంశీ, దినేష్, వెంకటేష్, చరణ్, మేఘనలు శుభాకాంక్షలను రూపొందించారు.



ఉప్పుతో రూపొందించిన కొత్త సంవత్సర శుభాకాంక్షలు

విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

హనుమకొండపాలెం(జలదంకి), న్యూస్‌టుడే : అగ్నిప్రమాదంలో పూరిళ్లు దగ్ధమై సుమారు 2 లక్షలమేర ఆస్తి నష్టమైన సంఘటన మండల పరిధిలోని హనుమకొండపాలెం గ్రామంలో శనివారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పైడాల వెంకటేశ్వర్లురెడ్డి కుటుంబం పొలం పనుల నిమిత్తం వెళ్లారు. ఇంట్లో ఎవ్వరూలేని సమయంలో విద్యుత్తు షార్టుసర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదం సంభవించిందన్నారు. ఈ ప్రమాదంలో ఇంటిలో ఉన్న వస్తువులతో సహ ఇంటిపక్కఉన్న గేదె కాలిపోయి రెండు లక్షల ఆస్తి నష్టం జరిగిందన్నారు. సమాచారం అందుకున్న కావలి అగ్నిమాపక అధికారి శ్రీనివాసులు రెడ్డి సిబ్బందితో సంఘట స్థలానికి చేరుకొని మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా అదుపులోకి తెచ్చారు.

ఉదయగిరి

ద్విచక్ర వాహనం బోల్తా : యువకుడికి గాయాలు

సీతారామపురం, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో యువకుడు గాయాలపాలైన సంఘటన సీతారామపురం పెట్రోల్ బంకు సమీపంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. మండలంలోని గుండుపల్లి ఎస్సీకాలనీకి చెందిన మామిడి కిషోర్ ద్విచక్ర వాహనంపై సీతారామపురం వస్తున్నారు. పెట్రోల్‌బంకు సమీపంలోకి వచ్చేటపుడు అదుపుతప్పి కిందపడిపోయారు.

అడుగిడితే అన్నింటా ముందే..!

చదువు, చిత్రలేఖనం, పచ్చదనంలో దిట్ట స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న బాలికలు

న్యూస్‌టుడే, వరికుంటపాడు

అడుగు పెడితే అన్నింటా ముందంజే ఆ బాలికలు. చదువుల్లో.. చిత్రలేఖనంలోను.. క్రీడలో.. పచ్చదనం.. పరిశుభ్రత ఇలా ఒకటి కాదు రెండు కాదు చెప్పుకొంటూపోతే ఇతర పాఠశాలల కంటే అన్నింటా ముందంజలో ఉన్నారు. వరికుంటపాడు మండలం తిమ్మారెడ్డిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు వరికుంటపాడు మండలంలో 8 ఉన్నత పాఠశాలలు ఉండగా తిమ్మారెడ్డిపల్లె ఉన్నత పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులతో నడుస్తోంది. పాఠశాలలోని విద్యార్థినులు చదువులో ప్రథమస్థానంలో నిలిచి శెభాష్ అనిపించుకొంటున్నారు. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో 10 గ్రేడు పాయింట్లకు 10 గ్రేడు పాయింట్లు సాధించి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారు. జిల్లాలో 14 పాఠశాలల్లో 10కి 10 గ్రేడు పాయింట్లు సాధించినవారిలో తిమ్మారెడ్డిపల్లె ఉన్నత పాఠశాల ఒకటి. అలాగే పెన్ను పెడితే ఎటువంటి బొమ్మనైనా ఒక్కసారి చూస్తే చాటు ఇట్టే బొమ్మను వేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య. జాతీయ నాయకుల ఫొటోల నుంచి ఇష్ట దైవాల వరకు నిమిషాల్లో వేసేస్తారు. అంతెందుకు భరతమాత, ఇండియా మ్యాప్, జాతీయజెండా వంటివి వేసి పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుంటారు. మండల, డివిజన్ స్థాయిల్లో జరిగిన చిత్రలేఖనం పోటీల్లో కూడా ప్రతిభ చూపిన విషయం విధితమే.



లెమన్ స్పూన్ క్రీడల్లో ప్రాక్టీసు చేస్తున్న బాలికలు

పచ్చదనం- పారిశుద్ధ్య కమిటీ

పాఠశాలలో పీఎస్ ఉపాధ్యాయులు ఉమామహేశ్వరశర్మ సలహాతో పాఠశాలలో పచ్చదనం - పారిశుద్ధ్యంపై విద్యార్థినులు ఆరుగురితో కలసి కమిటీగా ఏర్పడ్డారు. పాఠశాల ఆవరణం అంతా వివిధ రకాల పండ్లు, పూలు, ఆయుర్వేద మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 15 రకాల మొక్కలను నాటి నిత్యం వాటికి పోషణ చేస్తూ పాఠశాల ఆవరణాన్ని పచ్చదనంతో నింపారు. అంతేకాదు వాటి పెంపకంలో నిత్యం ఒక గంట సమయాన్ని కేటాయించుకొన్నారు. మొక్కలు పెరిగి పెద్దవైతే ఆటస్థలం అంతా కూడ పచ్చదనంతో చెట్లనీడనే గడిపేలా మొక్కలను పెంచుతున్నారు. గతంలో ఉన్న మొక్కలు పెద్దవి అవడంతో చదువులు సైతం చెట్లనీడనే ఆహ్లాదంగా కొనసాగిస్తున్నారు. ఉపాధ్యాయులు కూడా ఖాళీ సమయంలో చెట్లనీడనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. నిత్యం పాఠశాలలో వివిధ రకాల ఆటలలో కూడ విద్యార్థినులు ప్రావీణ్యం చూపుతున్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు



బొమ్మలు గీస్తున్న విద్యార్థినులు





భరతమాత బొమ్మ, జాతీయపతాకం బొమ్మ



కబడ్డీ ఆడుతున్న బాలికలు

చిన్నతనం నుంచి బొమ్మలంటే ఇష్టం

ఎస్‌కే.షర్మిల, డి.మహేశ్వరి



ప్రాథమిక స్థాయి నుంచి బొమ్మలంటే అమితమైన ఇష్టం. ప్రాథమిక పాఠశాల నుంచి ప్రతిదఫా జరిగిన పోటీలలో ప్రతిభ కనపరిచి గుర్తింపులోకి వచ్చాం. మేము చిత్రలేఖనం వేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొంది పలువురికి తర్ఫీదు ఇవ్వాలనే లక్ష్యాన్ని నెరవేర్చుతాం. గ్రామీణ ప్రాంతాల్లో కనుమరుగవుతున్న చిత్రలేఖనంను వెలికితీసి దాని ప్రాశస్త్యతను తెలిసేలా చేసి డ్రాయింగ్ మాస్టర్‌లుగా తీర్చిదిద్దుతాం.

మొక్కలంటే మక్కువ

ఎస్‌కే. జాషియ, ఎస్‌కే.నస్రిన్, తొమ్మిదో తరగతి



మాకు బాల్యం నుంచి మొక్కలంటే అమితమైన ప్రేమ, ఇంటి పరిసరాల్లో కూడా మొక్కలను పెంచుతున్నాం. అంతేకాకుండా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి వాటికి పోషణ చేయందే నిలువలేం. నిత్యం మొక్కలకు నీళ్లు పోసి కలుపు తీస్తూ పోషణ చేస్తున్నాం. మాకు పాఠశాల చదువు అయిపోయినా మేము పెంచిన మొక్కలు అలాగే పాఠశాలలో నిలిచిపోతాయి. వాటిని స్ఫూర్తిగా వచ్చే విద్యార్థులు కూడ అదే బాటలో నడిచి మొక్కలను పెంచాలి.

పాఠశాలలు పచ్చదనంతో నిండాలి

ఎన్.నాగవేణి, ఎస్ దీపిక



సరస్వతి నిలయాలన్నీ పచ్చదనంతో నిండాలి. పాఠశాల ల్లోకి అడుగిడితే పచ్చదనం పలకరించాలి. ఆహ్లాదం వల్ల ఆరోగ్యం కూడా సమకూరుతుంది. ఉపాధ్యాయులు ఇచ్చే సలహాలతో చదువుతోపాటు క్రీడలు, పచ్చదనం, పరిశుభ్రతపై దృష్టి సారిస్తాం. ఇంటి పరిసరాల వారికి సైతం చెట్ల పెంపకం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నాం.

భారతీయ సంస్కృతి గొప్పది

కలిగిరి, న్యూస్‌టుడే : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వేషధారణలు చాలా గొప్పవని విశ్రాంత ఉపాధ్యాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నందనవనం ప్రభాకరరావు తెలిపారు. కలిగిరిలోని చైతన్య పాఠశాలలో హెచ్‌ఎం జెర్సీ థామస్ రెడ్డి ఆధ్వర్యాన శనివారం విద్యార్థినులకు, వారి తల్లులకు ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా నందనవనం ప్రభాకరరావు హాజరయ్యారు. విద్యార్థినిలు వేసిన ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి ముగ్గుల పోటీలు కూడా ఉపయోగపడతాయన్నారు. పోటీల్లో స్వాతి, గాయత్రి, అలేఖ్యలను విజేతలుగా ఎంపిక చేశారు.

అభిమానుల నివాళి

రామాపురం (వరికుంటపాడు), న్యూస్‌టుడే: ఉదయగిరి దివంగత మాజీ శాసన సభ్యులు ధనెంకుల నరసింహం వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వరికుంటపాడు మండలం రామాపురం పంచాయతీ కాకొల్లువారిపల్లె ఉన్నత పాఠశాల సమీపంలోని ఆయన కాంస్య విగ్రహానికి అభిమానులు, గ్రామస్థులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న అభిమానులు

2 నుంచి గ్రామ సభలు

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం మండలంలోని 14 పంచాయతీల్లో జనవరి 2వ తేదీ నుంచి 11 వరకు జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కిరణ్‌కుమార్ తెలిపారు. ఎంపీడీవో , తహసీల్దారుల ఆధ్వర్యంలో రెండు గ్రూపులుగా ఈగ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 2న నెమళ్లదిన్నె , 3న చిన్నాగంపల్లి, 4న పబ్బులేటిపల్లి, దేవిశెట్టిపల్లిలో, 5న గుండుపల్లి, బసినేనిపల్లి, 6న దేవమ్మచెరువు, అయ్యవారిపల్లి, 7న బాలాయపల్లి, 8న పోలంగారిపల్లి, మారంరెడ్డిపల్లి, 9న జయపురం, 10న సింగారెడ్డిపల్లి, 11న సీతారామపురంలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జలదంకి : ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు 17 గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డి.రవీంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కుటుంబ వికాసం, సమాజ వికాసం, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, గ్రామ అవసరాలపై ప్రణాళికలు తయారు చేస్తామన్నారు.

వింజమూరు : మండలంలోని అన్ని పంచాయతీల్లో జనవరి 2 నుంచి 11 వరకు 5వ విడత జన్మభూమి-మావూరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్. పద్మ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడుతూ జనవరి 2న చాకలకొండ, 3న జనార్దనపురం, 4న నందిగుంట, రావిపాడు, 5న బుక్కాపురం, 6న ఎ.కిస్తీపురం, 7న నల్లగొండ్ల, 8న గుండెమడకల, 9న శంకవరం, 10న ఊటుకూరు, 11న వింజమూరులలో గ్రామ సభలు జరుగుతాయన్నారు. గ్రామ సభలో ఎంపీడీవో, తహసీల్దారు, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి సభ్యులు, రేషన్ డీలర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరుకావాలన్నారు.

గొలుసు దుకాణంపై దాడులు

కొండాపురం, న్యూస్‌టుడే : మండలంలోని సాయిపేట గ్రామంలో మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న ఎక్సైజ్ అధికారులు శనివారం గ్రామంలో దాడులు నిర్వహించారు. గ్రామంలో మద్యం గొలుసు దుకాణం యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని సమాచారం అందుకుని పలుచోట్ల పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎలాంటి సమాచారం ఉన్నా మండల ప్రజలు తమకు సమాచారం అందిస్తే గొలుసు దుకాణాలు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇది ఇలా ఉండగా గ్రామస్థుడొకరు మద్యంతో పట్టుబడగా అతనిని వదిలి వేశారనే ఆరోపణలు వస్తున్నాయి.

చట్టాలపై అవగాహన అవసరం

ఉదయగిరి, న్యూస్‌టుడే : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీధర్ అన్నారు. మండలంలోని వడ్లమూడిపల్లిలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయసేవలపై ప్రజలు అవగాహన కలిగి ఉండి కోర్టుల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో రాజీపడే కేసులను రాజీ చేసుకుని సమయం, ఖర్చు తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీధర్